

ఆంధ్రపత్రిక
సచిత్ర వార పత్రిక
4 అణాలు
29-8-'56



విశ్రాంతి

—ఫొటో బి గోపాలకృష్ణన్



“ సా లం పో గు”

చిత్రకారుడు : [illegible]

సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతిక 4 అ.

ఆంధ్రపత్రిక
సచిత్ర వారపత్రిక
Founder · K. NAGESWARA RAO

సంపుటము 50
సంచిక 52
29-8-56

దుర్ముఖి శ్రావణ బహుళ అష్టమి బుధవారం

విషయానుక్రమణిక

★

ముఖచిత్రం "కంటకబాధిత"—చిత్రకారుడు· కల్యాణప్రసాదశర్మ

గీర్వాణ భాషాభ్యాసం—పి. గణపతిశాస్త్రి 6
న్యూఢిల్లీ లేఖ—'శ్రీ కృష్ణ' 10
ఆమె పేరు అమ్మ—మునిపల్లె రాజు 13
మనుషులూ' పెద్దమనుషులూ—చక్రవర్తి రంగస్వామి 17
ప్రతిధ్వనించిన రాగం—"ఫణిశ్రీ" 24
సినిమా— 30
అరుణ వలయం—ఎడ్గార్ వాలెస్ 36
'పూర్ణచంద్రబింబంవంటి ఇడ్లీ' ఇడ్లీదోసెల ఇతిహాసం—
జి. ఆర్. శర్మ 40
వనితాలోకం—ఇల్లిందల సరస్వతీదేవి 43
చిన్నారి ఊహలు—చింతా బాలంభట్లు 45
సాగరగర్భంలో సాహసయాత్ర (సీరియల్)—జూల్స్ వెర్న్ 46
సుబుద్ధి—వి. శ్రీరామశర్మ 50
పిచ్చిదానిగోడు—'సింహశ్రీ' 52
వేపపూసింది—'రవి' 54

లండన్‌లోని భారత హైకమిషనర్ ★

★ కార్యాలయంలో దుబారా



గులాబీపూల గుబాళింపులు

[ఆంధ్రపత్రిక న్యూఢిల్లీ ప్రతినిధి శ్రీకృష్ణ యూరప్‌యాత్ర ముగించుకుని ఇటీవలే స్వదేశం వచ్చారు వీరు తమ అనుభవాలను పురస్కరించుకుని వ్రాసిన తొలివ్యాసం ఇది]

మనదేశం సాధించిన అభివృద్ధి విలువ ఎంత? మనం ఏమాత్రం పురోగమించాం? ఇతరదేశాలకు ఒకసారి వెళ్ళి అన్నీ చూసివస్తేగాని ఈ ప్రశ్నలకు సరైన సమాధానాలు లభించవు

నేను మనదేశంనుంచి డబ్బు తీసుకుపోయి తలాపాగా విదేశాలు చూసిరాలేదు విదేశాలవాళ్ల డబ్బుతోనే విదేశాలు చూసివచ్చాను ఇరవైమూడేళ్ళ తరవాత మళ్ళీ ఈ వేసవిలో బ్రిటన్ జర్మనీ స్విట్జర్లాండ్ ఫ్రాన్సు దేశాలు చూసివచ్చాను న్యూఢిల్లీనుండి బయలుదేరుతుండగా నాకు చప్పున స్ఫురించింది డాక్టర్ల నిరంకుశత్వం నుండి మనం విముక్తులమయ్యామనే సంగతి ఇరవైమూడేళ్ళ కిందటైతే నేను డాక్టరుగారిదగ్గర 'క్యూ'లో నిలబడి ఆయనచేత నాడి నాలుక పరీక్ష చేయించుకుని బయటపడాల్సి వచ్చింది ఈసారి మేలో నా ప్రయాణ సందర్భంలో ఈ బాపతు తంగాణా ఏమీ జరగలేదు

పిల్లింగ్‌కు ఒక రోజా!

లండనులోని భారతీయ హైకమిషన్ కార్యాలయంలో అతిథి సత్కారానికి కేటాయించబడిన గదులనిండా అందమైన గులాబీపూలు గుబాళిస్తున్నాయి నాకెంతో సంతోషం కలిగింది ఈ గులాబీలు మామూలుగా పిల్లింగుకి ఒకటి చొప్పున కొంటూ ఉంటామని ఒక బంట్రోతు చెప్పాడు అంతను, ఖర్చుచేయడానికే గదా డబ్బు? రోజురోజుకీ పెరిగిపోయే భారతదేశప్రతిష్ఠను ఇంకా వృద్ధిచేయడానికి కొన్ని పౌన్లు వెచ్చించి రోజాపూలు కొంటేనేం? అంతేకాదు నిగనిగలాడే సరికొత్త రోల్స్‌రాయిస్ కార్లో మన హైకమిషనరు కూర్చుండగా, బ్రిటిష్ డ్రయివరొకడు డ్రైవ్ చేస్తుండగా చూసి తరతరాలుగా రక్తంలో జీర్ణించిన పారతంత్ర్యావమానం నశించిపోయి ఎంత గర్వించానని!! విదేశాల్లోని మన రాయబారవర్గాల ఉద్యోగులు అమెరికన్ చిత్రం "నినోచ్కా" చూసి ఏమీ నేర్చుకున్నట్లు లేదు

పొగతో ఊదర

రెండు నెలల దరిమిలా నేను మళ్ళీ తిరిగి వచ్చేటప్పుడు విమానంలో ఎవరిసీటుకు వారు గట్టిగా అంటిపెట్టుకు కూర్చోండని 'ఎయిర్ హోస్టెస్' హెచ్చరించింది బొంబాయి విమానాశ్రయంలో విమానం దిగీ దిగగానే నాంచి రివిగా ఒక అధికారవర్గ్యుడు వచ్చి క్రిమిసంహారం మమ్మల్నందర్నీ పొగతో ఊదర పెట్టాడు స్విట్జర్లాండ్ లాంటి మరీ అతిగా శుభ్రంగా శుచిగా ఉండే దేశంనుంచి వచ్చిన మా శరీరాలమీదకూడా అంటువ్యాధుల క్రిములుంటే ఉండవచ్చు వి

ఒక యోధుని కానుక

క్రీస్తుకంటెను ముందు శతాబ్దమున, ప్రాశస్త్యమునకు చెందిన గొప్ప యోధు లిద్దరు ఘోర సంగ్రామము సల్పి మిత్రులైరి వారు అలెగ్జాండరూ, పోరస్, లేక, పురుషోత్తముడు అనువారు అట్టి ప్రఖ్యాత సమయమున, భారత దేశపు అఖండ సంపద యందంతటిలోను, పోరస్ అలెగ్జాండరున కిచ్చుటకు 30 పౌనుల ఉక్కు మాత్రము సరియగు కానుకగా పరిగణింపబడినది.



అది 2,300 ఏండ్లక్రిందటిమాట అప్పటి కప్పుడే భారతదేశము నాణ్యమైన ఉక్కుకు పుట్టి నిల్లని పేరు గాంచినది మరల నేడు జాతీయ చింతన యందు ఉక్కు ప్రప్రధమమునకు వచ్చుచున్నది దేశీయ పారిశ్రామిక పురోభి వృద్ధికి బలిష్టమగు పునాది సమకూర్చుటకుగాను, భారతదేశ మందలి ఉక్కును చేయు శక్తి త్వరితముగా హెచ్చింప బడుచున్నది,

టాటా స్టీల్ జాతిని సేవించు చున్నది

TN 1001

వాటిని పరిశుభ్ర భారతదేశంలోకి రానివ్వడం ప్రమాద భూయిష్ఠమని అధికారుల భయం కాబోలనిపించింది కాదు మరీ - మనం అనాటి కాసాటికి పురోగమించే స్తున్నాం బ్రిటన్ చూడండి - ఎంత వెనకబడి ఉందో! నేను లండన్‌లో దిగినప్పుడు మశూచికం టీకాలు వేయించుకున్నావా లేదా అని దాఖలా మాత్రమే వాళ్లడిగారు. మరేమీ వారి కవసరం లేకపోయింది! దీన్ని బట్టి భారతదేశపు ఆరోగ్య మహాభాగ్యపు కీర్తి ప్రతిష్ఠలు ఖండ ఖండాంతరాలకు ఎంత విస్తృతంగా వ్యాపించి విదేశీయులలో భయభక్తులు కలిగించిందీ కూడా తేటతెల్లమవుతుంది ఆరోగ్య శాఖామంత్రిణి రాజకుమారి అమృత్ కౌర్ చీటికీ మాటికీ విదేశాలకు పోయిరావడంవల్లనే మన "పరిశుభ్రతా" కీర్తి కాంతులు వల్లిశలా అలముకున్నాయన్న మాట యూరప్, ఆఫ్రికాల నుంచి మన దేశపు కోట్లాది పౌరులకు అంటు వ్యాధులు సోకకుండా చేసే నిమిత్తం, ప్రతి ప్రాణినీ దేశంలోకి రానిచ్చేముందు పొగతో కాల్చే ఊదరపద్ధతి ఏర్పాటు చేశారు భారత ప్రభుత్వమూ, సెబాస్! కాక యిదంతా కేవలం పేరుకు మాత్రమేనా? ఎందుకంటే అధికారుల అంచనాల్ని బట్టిచూసినా, భారత రాజధానిలోని దివ్యమైన మంచినీటి సరఫరా ఏర్పాట్ల మూలంగా మురుగు నీరు మాత్రమే ప్రజలకు లభించి 83 గురు చనిపోయారని మీకూ నాకూ అందరికీ తెలిసిన విషయమే!

28 ఏళ్ళ క్రితం నేను స్వదేశంలో అడుగు పెట్టగానే బొంబాయిలోని కస్టమ్స్ అధికారి "ఏమన్నా ఉన్నాయా?" అని అడగడం, నేను లేదనడం, నిరభ్యంతరంగా మరే పరీక్షా లేకుండా నన్ను పోనివ్వడం జరిగింది స్వాతంత్ర్యం వచ్చేసిందిగదూ! దాంతో పాటు స్వదేశీయుల్ని సోదాచేసి హోదా ప్రదర్శించి పొమ్మనే హక్కు కూడా వచ్చేసింది

'కస్టమ్స్' కష్టాలు

ఇంతకీ నాదగ్గిరున్నదల్లా టైపు రైటరొక్కటే నువ్వు దేశంనుంచి వెళ్లే ముందు ఆ టైపురైటర్ని తీసుకువెళ్లినట్టు దాఖలా చూపగలవా అని నిలేసి అడిగాడు కస్టమ్స్ మనిషి నేను ఏమని చెప్పను? పాస్‌పోర్టు చూపించాను నేను వెళ్లేటప్పుడు ఒక్కణ్ణే వెళ్లావనీ, మూడు వందల పౌన్లడబ్బు తీసుకుపోయి, వందపౌన్లు తీసుకొచ్చుకొన్నాననీ మనవిచేశాను "నా వయస్సు 62 వల్లటివాణ్ణి, పొట్టివాణ్ణి అనాకారిని" అనడానికి వీల్లేదు" ఎంత చెప్పినా అధికార వరేణ్యులకు పూర్తి నమ్మకం చిక్కక, నా కాగితాలమీద టైపురైటరొకటి తెచ్చుకున్నానని రాసేశాడు అంటే ఢిల్లీ అధికారులకు మళ్ళీ సోదాచేసి హోదా చూపించమని హెచ్చరిక అన్నమాట. కస్టమ్స్ కష్టాలు ఇన్నీ అన్నీ కాదు

వేలకొలది రూపాయలపన్ను విధించదగిన వస్తువుల్ని స్వేచ్ఛగా దేశంలోకి వెంట తెచ్చుకునే ఆసాములను నేను స్వయంగా ఎరుగుదును అందుచేత స్వదేశంలో మాత్రం నిజాయితీగా ఉండేవాడికి పరపతి లేదని తెలిసివచ్చింది

ఇంకో గోడ ఎదురయింది ఈ గోడ పేరు ఆహార, వ్యవసాయశాఖ దేశంలోని నిరుద్యోగం సాధ్యమైనంత తగ్గిద్దామని కాబోలు ఈశాఖవారొక ఉపశాఖను మొలిపించారు బయట దేశాలనుండి వచ్చే మొక్కలన్నిటినీ రేవుపట్టణాల్లోనే ఆపివేసి పొగపెట్టడం ఈ ఉపశాఖవారి పని

నేను చేసిన తెలివి తక్కువపని యేమిటంటే, లండన్ నుంచి కొన్ని అరుదైన, విలువైన నాగజెముడు జాతి మొక్కలేవో తెచ్చాను అవి ప్రమాద రహితాలని బ్రిటిష్ ఆరోగ్యశాఖ సర్టిఫికెట్ ఇచ్చింది పధ్నాలుగు పౌనులు పెట్టి వాటిని కొన్నాను పైన చెప్పిన ఉపశాఖవారు వీటిని కూడా పొగపెట్టందే వదలమన్నారు సరేనన్నాను ముందు దేశక్షేమం, తరవాతనే స్వక్షేమం ఆపళంగా ఆ మొక్కల్ని రానిచ్చేస్తే నేపాల్ తరాయ్‌లోని ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రంలోని గోధుమపంట అంతా అంటురోగం సోకి నాశనమై ఉండేదేమో, మరి!

తేలిక ప్రయాణం

దేశంలోంచి పోవడమెంత కష్టమో, రావడమూ అంత కష్టమే పాస్‌పోర్టు కావాలి ఆరోగ్యపత్రం కావాలి పన్నుల బకాయీ లేదని సర్టిఫికెట్ ఉండాలి కస్టమ్స్ అధికారుల బాధ లేకుండా ఒక ఎగుమతి పర్మిట్ తెచ్చుకోవాలి మనం వెళ్లదలుచుకున్న దేశాల ప్రభుత్వాల నుండి 'వీసా'లు సంపాదించాలి (కామన్వెల్తు దేశాలకు 'వీసా' అక్కరలేదు పశ్చిమ జర్మనీకి కూడా, ఆరునెలలకి మించకుండా ఉండేట్లయితే 'వీసా' అక్కరలేదు

అందుచేత "సాధ్యమైనంత తేలికగా ప్రయాణం చెయ్యి" అనేది దివ్యమైన సలహా. ప్రతివాడికీ ఉద్యోగం ఉంటుంది కనక, సముద్రప్రయాణమైనా, ఆకాశ ప్రయాణమైనా, మన సామాను మనమే మోసుకుపోవాల్సి ఉంటుంది

ఎడింబరోలో ఒకషాపులో ఏవో కొంటున్నాను కౌంటర్ దగ్గిర ఓఅమ్మాయి ఉంది. భారతదేశంపై తనకు గల మక్కువ అంతా ఆమె వెళ్లబుచ్చుతూ ప్రతిరాత్రి భారతదేశాన్ని గూర్చి ఒక పుస్తకం చదివానని చెప్పింది. ఏమిటా పుస్తకమని అడిగాను. బెవర్లీ నికొల్స్ రాసిన "వర్డిక్ట్ ఆన్ ఇండియా" (భారతదేశం పైతీర్పు) చదివానని చెప్పిందామె.

ఇది పక్కా భారతీయ వ్యతిరేక గ్రంథం 1944 లో ప్రచురితమైంది

కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి ముందు వారంలో బ్రిటిష్ పత్రికల నిండా భారతదేశంపైనా, భారతప్రధానిపైనా ఎడతెగని నిందా ప్రభంజనం హోరెత్తింది బ్రిటన్‌లోని పెద్ద పెద్ద దినపత్రికలలో భారతదేశంపై స్నేహభావం కలిగిన పత్రిక ఒక్కటి లేకపోవడం నిజంగా ఉసూరుమనిపించింది ఇంతెందుకు, కామన్వెల్తు ప్రధానుల సమావేశాన్ని గూర్చి వార్తలు ప్రకటించడానికి కూడా ఈ బ్రిటిష్ పత్రికలకి మనసొప్పలేదు మనదేశంలో మాత్రం దస్తాలకి దస్తాలుగా పత్రికలనిండా కామన్వెల్తుసమావేశవిశేషాలే ప్రచురించబడ్డాయని నాకు తెలిసింది మరి ఇదంతా మన విలేఖరుల ఊహాగాన ప్రావీణ్యమో, లేక వార్తలు సంపాదించడంలో గల నైపుణ్యమో తెలియదు

1250 మంది సిబ్బంది

దీన్ని బట్టి లండన్‌లోని భారతీయ హైకమీషన్ కార్యాలయం ఎంత సమర్థంగా, సక్రమంగా పని చేస్తోందో తెలుసుకోవచ్చు

ఆ కార్యాలయంలో 1250 మంది సిబ్బంది ఉంది కార్యాలయానికయ్యే ఖర్చుల పద్దు మనలాంటి పామరులకు అర్థంకాని అభేద్య విషయాలు. ఇతర దేశాల్లో ఉన్న మన రాయబార కార్యాలయాలకు మల్లేకాక ఈ హైకమీషన్ తాలూకు పద్దులు కొంచెం గుప్తంగా ఉంచబడే బాపతువి వీటిని 'ఇంగ్లండులో ఖర్చులు' అంటారు అధికారులు 1956-57 సం॥లో ఈ ఖర్చుల బడ్జెట్ అంచనాలు ఇలా ఉన్నాయి

మొత్తం అంచనా రూ 54,33,000. ఇందులో జనరల్ పబ్లిక్ అకౌంట్లకీ, విద్యాశాఖ పనులకీ రూ 48,63 000

ప్రచారానికి రూ 3,62 000 డబ్లిన్‌లో భారత రాయబారవర్గానికి రూ 42 000 విదేశాంగశాఖ ప్రొబేషనర్లకి రూ 1,00,000

ఇంత ఖర్చవుతున్నా ఈ హైకమీషను గాని, భారత సంస్కృతి తాలూకు గార్డియన్ విద్యాశాఖగాని భారతదేశాన్ని గూర్చి

(9-వ పేజీ చూడండి)

గీర్వాణ భాషాభ్యాసం

(గతసంచిక తరవాయి)

౧౬

పట్టరాని క్రోధావేశంతో బృహత్కథలో చాలా భాగం దహించివెయ్యగానే గుణాఢ్యుని కొకటి రెండు రోజుల వరకు ఒక పెద్దబరువు దించివేసినట్లయింది పిమ్మట లోలోపల భరింపరాని వేదన బయలుదేరింది ఆ వేదనాతీవ్రతలో అతని హృదయం వింధ్యవాసినీ పాదపద్మధ్యానంలో లీనమైపోయింది

కాని ఇంకా నాలుగైదు రోజులు గడిచిపోయేసరికి దుర్భరమైన పశ్చాత్తాపం పీడించడం మొదలుపెట్టింది

గుణాఢ్యుడెన్నోనాళ్ళుగా సంకల్పించిన మహాకవిత అక్షరరూపంలో సాక్షాత్కరించి అతని కళ్ళెదుర్గా మూర్తీభవించింది ఆ మహాకావ్యం తిరిగి పఠించుకొన్నప్పుడతని కది స్వీయకల్పనలా కనిపించలేదు వింధ్యవాసినీ కృపావిర్భూతమైన అమర కవితావాహినిగా స్ఫురించింది ఆ కవితావాహిని అంతా ఒక్కమారుగా నామరూపాలైనా లేకుండా నశించిపోయింది నందివర్ధన అడ్డుపడకపోతే ఆ మిగిలిన లక్ష గ్రంథముకూడా అగ్నిజ్వాలలలో భస్మీపటలమైపోవలసిందే

ఏమైనా ఆ నశించిపోయిన కావ్యం అతడు తిరిగి రచించలేడు అదంతా మహా విస్మృతిగర్భంలో పడి నశించిపోయింది అంతే!

గుణాఢ్యుని జీవచైతన్యం లోని ప్రతి స్పందనము, ప్రతి రక్తాణువు ఆ మహాకావ్య సృష్టిలో అంతర్లీనమై ఆహుతి అయింది కాని చిట్టచివరికావిధంగా భస్మీపటలమైపోయింది ఆ దుర్భర వేదనాస్మృతి అతని జీవనాడులన్నీ దహించివెయ్యడం మొదలుపెట్టింది

ఆ వేదన దుర్భరమైనకొద్దీ అతనిహృదయం వింధ్యవాసినీ పాదపద్మ స్వచ్ఛ శీతలచ్ఛాయలో లీనమైపోయేది ఆ ధ్యాన తన్మయతలో అతని హృదయంలోని నిరంతర దురంత వేదన అంతా అంతరించి హృదయం ఒక ప్రశాంత నిర్లిప్తస్థితిలో నిలిచేది ఆ ప్రశాంతభావంలో అతనికి చక్రవర్తి, శర్వవర్మ మొదలైనవారి చర్యలన్నీ బాలక్రీడల లీలలో భాసించేవి వారిపై అతని హృదయంలో ఆవిర్భవించిన అసూయాద్వేషాదులన్నీ కరిగి నురిగిపోయేవి గుణాఢ్యుడవన్నీ తలచుకొని తన ఈర్ష్యాసూయలకు తనలో తానే పశ్చాత్తాపపడి చిరునవ్వులు నవ్వుకొనేవాడు వింధ్యవాసినీ పాదపద్మధ్యానంలో నిర్లిప్తమైన అతని హృదయంలో జీవనలీల అంతా ఒక నిత్యనూతనమైన దివ్యలీలగా గోచరించింది

అతడావిధమైన పరిణతస్థితిలో ఉన్నప్పుడు హాల చక్రవర్తి విదూషకునితో కలిసి వింధ్యాటవికి వెళ్ళడం జరిగింది వింధ్యాటవికి వెళ్ళేముందు దర్శనార్థమై వింధ్యాటవికి

ప్రాచీన గాథాలహరి

వస్తున్నానని గుణాఢ్యునికి సందేశం పంపించాడు

కాని ప్రతిష్ఠాననగరంలోని వారందరికీ చక్రవర్తి మృగయావినోదార్థమై వింధ్యాటవికి వేంచేస్తున్నారని మాత్రమే తెలిసింది చక్రవర్తి తమ సంకల్పం వెల్లడించడానికి సంకోచిస్తున్నారని గ్రహించి విదూషకుడే ఆ విధంగా వెల్లడించవలసిందని సలహా ఇచ్చాడు ఎంతటి ప్రయోజనాపేక్ష కలిగినా ప్రభువులకు స్వీయప్రయోజనం వెల్లడించడం అంటే తలకొట్టివేసినట్లనిపిస్తుంది

చక్రవర్తికి, విదూషకునికి గుణాఢ్యుడు ఆశ్రమవాసులు, అనేక విధాలుగా రాజోచిత మర్యాదలు జరిపారు

అవన్నీ చాలా శుభసూచకంగా ఉన్నాయని విదూషకుడు పసిగట్టివేశాడు అందువలన చక్రవర్తి ప్రసంగప్రారంభానికి ముందు గుణాఢ్యునితో కొంచెం కుశలప్రసంగం నడిపించి తమ ఆగమనానికి పూర్వరంగం తెలియజేశాడు గుణాఢ్యుడంతా విని తటస్థంగా మాట్లాడకూరుకున్నాడు. అంతేగాని అవునని గాని కాదని గాని చెప్పలేదు

అప్పటికి మధ్యాహ్నం దాటి బాగా చల్లబడిపోయింది. ఆసమయంలోనే చక్రవర్తి స్వయంగా గుణాఢ్యుని సందర్శనానికి విచ్చేశాడు కొంచెం కుశలప్రశ్నాదికం జరిగిన తరవాత బృహత్కథా ప్రశంసలోనికి దిగి దైవికమైన ఆపత్తువల్ల అదంతా చాలా భాగం అగ్నికాహుతి అయిపోయినదని విన్నాననీ అవశిష్ట గ్రంథమైనా తన కర్పించవలిసినదనీ అది ఒక మహాభాగ్యంగా పరిగణించగలననీ అన్నాడు తిరిగీ ఆ మహాకావ్యం అనేక విధాలుగా ప్రశంసించడం ప్రారంభించాడు

గుణాఢ్యుడు చక్రవర్తిచేసిన కావ్యప్రశస్తి అంతా విని "అదంతా ఆవింధ్యవాసినీజనని కరుణాఫలం! నేనెంతటి వాణ్ణి!" అన్నాడు. తరవాత అతని కంఠం గాద్గదికలో కరిగిపోయింది అంతేనే గాని చక్రవర్తిప్రార్థన కింకా సరియైన ప్రత్యుత్తరం రాలేదు! చక్రవర్తి తిరిగీ తన అభ్యర్థన గుణాఢ్యునికి తెలియజేసుకొన్నాడు ఆపైన గుణాఢ్యునికి తన తటస్థమానం సముచితం కాదని అనిపించింది చిరునవ్వుతో చక్రవర్తి అభీష్టం ప్రకారమే జరగవచ్చునని అన్నాడు వెంటనే విదూషకుడు విశ్వంభర శర్మ అందుకొన్నాడు

"చక్రవర్తి నిజంగా మహాదృష్టవంతులు! కాకపోతే బృహత్కథాపూజా భాగ్యం కలగడం అంటే సామాన్యమా!"

"గుణాఢ్యామాత్యులకు నాపైన కలిగిన వాత్సల్యానికిది తార్కాణం" అన్నాడు చక్రవర్తి అనంతరం ప్రతిష్ఠాన నగరానికివచ్చి రాజకార్యాలలో సదుపదేశ భాగ్యం కలిగించవలిసిందని కూడా ప్రార్థించాడు గాని గుణాఢ్యుడా మాటపైన ఒక చిరునవ్వు చిందించి మాట్లాడకూరుకొన్నాడు. చక్రవర్తి ఇక లాభం లేదని అంతటితో తన ప్రసంగం విరమించివేశాడు

౧౭

నందివర్ధనుకు చక్రవర్తి, విదూషకుడు హఠాత్తుగా వింధ్యాటవికి రావడమే ఎంతో

పి. గణపతిశాస్త్రి

కొత్త ఆకర్షణ

వచ్చేవారమే ప్రారంభం

"ఫణి"

సీరియల్ నాటకం

రచన:

ప్రఖ్యా శ్రీరామమూర్తి.

అపరాధ పరిశోధన ఇతి వృత్తంతో ఫ్రెడరిక్ నాట్ ఆంగ్ల నాటకం మాతృకగా శ్రీ ప్రఖ్యా శ్రీరామమూర్తి రచించిన "ఫణి" నాటకం సీరియల్‌గా ఆంధ్ర వారపత్రికలో పై వారం **(5-9-1956)** నుండి ప్రచురిస్తున్నాము. ఈ నాటక మాతృక ఆధారంగా తీసిన హాలీవుడ్ చిత్రం భారతదేశంలో నిషేధింపబడింది. రంగస్థలంపై ప్రదర్శనకు అనుకూలంగా, పాఠకులకు, ప్రేక్షకులకు ఉత్కంఠ కలిగించేరీతిగా రచింపబడిన ఈనాటకం సర్వజనాదరణీయంకాగలదని మానమ్మిక.

నేడే మీ కాపీ రిజర్వు చేసుకోండి.

ఆశ్చర్యం కలిగించింది. ఆపైన శర్వవర్మామాత్యునితో ఆ విధంగా ప్రసంగించిన గుణాఢ్యుడు విశ్వంభర శర్మ, చక్రవర్తి ప్రార్థించేసరికి ఆ విధంగా మారిపోవడం మరింత ఆశ్చర్యం కలిగించింది. కావ్య దహనం జరిగిన తరవాత గుణాఢ్యునిలో కొంతవరకు హృదయపరివర్తనం జరిగిన విషయం నందివర్మకు తెలియక పోలేదు. అయితే అంతమాత్రం చేత రాజన్యుల పేరు చెబితేనే మండిపడిపోయే ఆచార్యుని హృదయంలో అంతటి మహాపరివర్తనం ఎలాగ కలిగింది? విశ్వంభర శర్మ ఏదో చేసి ఉంటాడని నందివర్మకు కొంచెం అనుమానం కలిగింది. విదూషకుడా సమయంలో ఒక వృక్షచ్ఛాయలో కూర్చుని అరణ్య సౌందర్యం అవలోకిస్తూ ఎంతో ఉల్లాసంగా ఉన్నట్లు కనిపించాడు. నందివర్మ అతని దగ్గిరికి వెళ్లి తన హృదయంలో బయలుదేరిన సందేహాలన్నీ ఒక టోకీలో వెళ్లబోసుకొన్నాడు. విదూషకుడు వాటి కన్నిటికీ తగిన విధంగా సమాధానాలు చెప్పి చాలా వరకు అతని సందేహాలన్నీ తొలగించాడు. అయితే శర్వవర్మను చూడగానే మండిపడిన ఆచార్యుడు విశ్వంభర శర్మ కొంచెం విన్నవించేసరికి ఆవిధంగా చక్రవర్తిపై అంతటి సుముఖత్వం కనబరచడమే అతనికి అవగాహన కాలేదు. దానిపై విదూషకుడో నవ్వు నవ్వి నందివర్మ చెవిలో మెల్లిగా ఊదాడు.

"గుణాఢ్యులతో మాట్లాడే విధంగా మాట్లాడితే అంతటి సజ్జనులు, సహృదయులు, మరి కనిపించరు! అది తెలియనివారాయన బొత్తిగా విరసులని భ్రమిస్తూంటారు! అదీగాక ఈ ఘడియవరకు నా ప్రార్థన వారెన్నడు కాదనలేదు. వారికి నామీద ఉండుకున్న వాత్సల్యం అటిది."

"అయితే అదంతా శర్వవర్మ దోషమే నన్నమాట!" విదూషకుడు పక్కున నవ్వాడు.

"నాయనా! నందీ! దీనిలో శర్వవర్మామాత్యుల దోషం మాత్రం ఏముంది? అమాత్యులీ భూచక్రం అంతా తమ భుజస్కంధాలపై ఒరిగి తిరుగుతున్నదని భ్రమించారుగాని సమస్తము చక్రవర్తి లీలామాత్రమేనని వారు గ్రహించుకోలేకపోయారు!"

"అంటే?"

"శర్వవర్మామాత్యులను పంపిస్తే వ్యవహారం అంతా మొదటికి వస్తుందని వారికి ముందే తెలుసును!"

"ఆఁ అయితే ఎందుకు పంపించినట్లో?"

"ఇంకా ఎంతని వివరించేది? అమాత్యుల అహంభావం అంతా అణిచివెయ్యడానికే!"

"ఆ! ఆ! శర్వవర్మామాత్యులంటే చక్రవర్తి కెంతో గౌరవమనీ వారిమాట వేదవాక్కులా పరిగణిస్తారనీ అంటారే!"

"పరిగణిస్తే పరిగణించవచ్చును. దానికేమి? దానిదారి వేరు! దీనిదారి వేరు!"

అని విశ్వంభర శర్మ నెమ్మదిగా కన్నుగీటాడు.

"అయితే గుణాఢ్యులంటే వారికి బొత్తిగా కిట్టదని అంటారే! హఠాత్తుగా వారిమీద అంతటి గౌరవప్రపత్తులు కలగడానికి కారణం?"

"వారి కొకరంటే కిట్టడం మరొకరంటే కిట్టకపోవడం అనేవి ఏవీ లేవయ్యా! అంతా

★ గీర్వాణ భాషాభ్యాసం ★

రాజకార్య ప్రయోజనాలమీద ఆధారపడి ఉంటుందయ్యా! ప్రస్తుతం వారికి శర్వవర్మామాత్యుల చాకచక్యము అవసరమే! గుణాఢ్యుల బృహత్కథ ఆదరించారన్న ప్రతిష్ఠ అవసరమే! శర్వవర్మామాత్యుల అహంభావం అణిచివెయ్యడము అవసరమే! అందుచేతనే యవనిక వెనకాల నిలబడి స్వయంగా ఈ నాటకం అంతా వారే ఆడించారు అయితే కేవల భూమికాధారులైన శర్వవర్మామాత్యులు మొదలైన మహామహులంతా దీని కంతటికీ తామే కర్తలమని ఊరేగారు వెంటనే దానికి సముచితమైన ప్రాయశ్చిత్తం కూడా అనుభవించారు. తెలిసిందా?"

"అయితే గీర్వాణ భాషాభ్యాసము, ఆ విద్వత్పరీక్ష అవ్వన్నీ కేవలము నటనలే అన్నమాట!"

దానిమీద విదూషకుడు మళ్ళీ పకక్కున నవ్వాడు

"నందీ! నీ వింకా గహనాతి గహనమైన విషయాలలో ప్రవేశిస్తున్నావు ఇవి అస్మదాదులకుకూడా ఇంకా దృశ్యాదృశ్యంగానే ఉండిపోయినటువంటి వ్యవహారాలు ప్రభువారికి గీర్వాణపాండిత్యంమీద అభిమానం ఉండనూఉంది లేనూలేదు వారు విద్వత్ప్రభువులు కారని ఎవరనగలరు! ఇక వారి విద్వత్పక్షపాతం విషయం వేరే వివరించవలసిన అవసరమే లేదుగదా! అయితే ఏది రాజ్యకార్య ప్రయోజనమో ఏది కాదో నిర్ణయించడంమాత్రం చాలా కష్టం! ఈ గీర్వాణ భాషాభ్యాస వ్యవహారం అంతా లీలావతీ దేవిగారికి పట్టమహిషీ పట్టం కట్టడానికి, శర్వవర్మామాత్యులకు మహామాత్యపట్టం కట్టడానికి మాత్రమే ఉద్దేశింపబడిందేమోనని నా అనుమానం! అయితే ప్రభు హృదయం ఇదమిత్థమని నిర్ణయించడానికి మానవమాత్రులం మన మెవరం! నాయనా! సాక్షాత్తు ఆపరమేష్ఠికి కూడా ప్రభు హృదయం తిన్నగా తెలియదనే నా అనుమానం"

నందివర్మకింకా అనుమానం తీరలేదు.

"దక్షిణాపథంలో అంతటా చక్రవర్తి ఆజ్ఞ ప్రతిహతంగా చెల్లిపోతూంది గదా! దీనికోసమని ఇన్ని డొంక తిరుగుళ్ళెందుకో!"

విదూషకుడు మళ్ళీ నవ్వాడు:

"అయ్యో! వెర్రి వాడా! పరమేశ్వర లీలలైనా అవగాహన చేసుకోవచ్చును గాని ప్రభులీల లెవరికీ అవగాహన కావు అవగాహన అయిపోయిందను కొన్న శర్వవర్మామాత్యుల తల ఏవిధంగా బొప్పి కట్టిందో నీవు చూచావుగదా! నావంటి వాడికిదంతా వారి లీలామాత్రము నే అనిపిస్తోంది నేను 'ప్రభుకృపైవ కేవలం' అని ఇలాగే నా రోజులు వెళ్ళబుచ్చుకుంటున్నాను"

"మీదంతా చమత్కార ధోరణే! ఏమైనా ఆచార్యుల విషయంలో తాము చేసిన ఉపకృతి చిరస్మరణీయం!" అన్నాడు నందివర్మ

"నందీ! 'నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్" అన్నట్టుగా నేను కేవలం నిమిత్తమాత్రుణ్ని ఈ లేనిపోని అహంభావం నాకెందుకు నాయనా!"

అని విదూషకుడు మళ్ళీ కన్నుగీటాడు. అతని కొంటెతనం చూసేసరికి నందివర్మలో నవ్వుఉరకలు వేసుకుంటూ పైపైకి పొంగింది!

౧౮

అనంతరం గుణాఢ్య మహాకవి తన అవశిష్టబృహత్కథాకావ్యం చక్రవర్తికి సమర్పించాడు చక్రవర్తి ఆ మహాకావ్యం ఎంతో ఆప్యాయంగా కళ్ళ కద్దుకొన్నాడు.

ప్రతిష్ఠాన నగరానికి విచ్చేయ వలసిందనీ, అగ్నిజ్వాలా దగ్ధమైపోయిన ఆ మహాకావ్యం అంతా తిరిగీ రచించవలసినదనీ, తనకు సదుపదేశ భాగ్యం కలిగించవలసిందనీ తిరిగీ ఇంకొకమారెంతో ఆప్యాయంగా ప్రార్థించాడు గుణాఢ్యుడు తనలో జవసత్వాలన్నీ ఉడిగిపోయాయనీ ఇక పరిశిష్టజీవితం వింధ్యవాసినీ చరణసేవలోనే గడిపివెయ్యవలెననీ, తన అశక్తత మన్నించవలసిందనీ అనేక విధాలుగా ప్రార్థించాడు

ఆ మహాకావ్యం ఆస్థాన ప్రవేశోత్సవం ఎంతో మహావైభవంగా జరిగింది దానికి లంబోదరభట్టు, విష్ణుశర్మ, మొదలైన వివిధ మహా విద్వాంసు లెందరో విచ్చేశారు ఆ రేణ్యులేకాక మహావిద్వాంసులందరు ఆమహాకావ్యం ఆలకించి గుణాఢ్యుడు వ్యాసమహాకవి అపరావతారమనీ పరిశిష్ట గ్రంథమే ఆ మహాకవి అతిలోక ప్రతిభ వేనోళ్ళ చాటుతున్నదనీ ప్రశంసించారు. చక్రవర్తి ఆజ్ఞపై లేఖకులనేకులా మహాకావ్య మాతృక ననుసరించి తాళభూర్జపత్ర ప్రతిక లెన్నెన్నో లిఖించారు చక్రవర్తి ఆజ్ఞపై ఆ ప్రతికలలో చాలాభాగం ఆసేతుహిమాచల సార్వభౌమాస్థానాలన్నిటికీ పంపించారు ఆ విధంగా బృహత్కథ ఆనాడార్యావర్తంలో అంతటా విశేషఖ్యాతి పొందింది.

మలయవతీ దేవికావార్త ఎంతైనా ఆనందం కలిగించింది చక్రవర్తి గుణాఢ్యామాత్యులను తిరిగీ మహామాత్యాధికారం స్వీకరించవలసినదని ప్రార్థించారన్న శుభవార్తకూడా ఆమె చెవిని పడింది గుణాఢ్యులా ప్రార్థన మన్నించలేదని విని ఆమె ఎంతైనా కించపడింది అయితే గుణాఢ్యులమీద చక్రవర్తికంతటి గౌరవప్రపత్తులు కలిగినతరవాత ఇక శర్వవర్మామాత్యుని ఆట లంతగా సాగవనీ అప్పుడప్పుడు గుణాఢ్యుని సదుపదేశం చక్రవర్తి మన్నింపక పోరని ఆమె గ్రహించింది అదీగాక ఇటీవల శర్వవర్మామాత్యునిపై చక్రవర్తి ఆదరానుగ్రహాలు సన్నగిల్లి పోయిన విషయం కూడా ఆమెకు తెలిసింది.

ఆపైన ఆమెకుమారుడుకూడా చక్రవర్తికోసమని ఎంతో బెంగపెట్టుకున్నాడు. చక్రవర్తి ఆమెను తిరిగి ప్రతిష్ఠానానికి పంపించవలసినదని భయకచ్ఛ దేశాధిపతి కప్పుడప్పుడు తన అభ్యర్థన లందిస్తూనే ఉన్నాడు.

బొల్లి
మహాపొడ సమస్త చర్మవ్యాధులకు అమోఘ చికిత్స
క్యాటలాగు సలహా ఉచితం
జి.వి.రెడ్డి & కో రిజిష్టర్డ్
భాస్కరాశ్రమము
గోపాలపురం
తూర్పుగోదావరిజిల్లా

— మహిళలకు మాత్రం —

సంతానం కలుగలేదని నిరాశపడకండి—గర్భము వచ్చి పోతూవుంటే గర్భము నిలుపుకొనుటకు సులభసాధ్యం—శిశువులు కొన్ని మాసములే జీవించుచున్నచో, అట్టి మరణములను నివారించగలము ఋతుసంబాధమైన సమస్త వ్యాధి బాధలకు 16 సంవత్సరములనుండి చేయుచున్న గృహవైద్యము

వివరములకు వ్రాయండి

శ్రీమతి జాస్తి పర్వతవర్ధనమ్మ,
పడమర వీధి - ఏలూరు.

క్రమక్రమంగా భయకచ్ఛ దేశాధిపతి కామె వెంటనే ప్రతిష్ఠానానికి వెళ్ళిపోవడమే మంచిదని అనిపించింది దానికి నానాటికీ చిక్కి శల్యమైపోతున్న ఆమెకుమారుని దేహస్థితికూడా తోడైంది ఈ కారణాలన్నిటివల్ల మలయవతిదేవికి ప్రతిష్ఠాననగరానికి తిరిగి వెళ్ళడంకంటె గత్యంతరం కనిపించలేదు

ఆమె 'శందోరాజాధివిప్యతి' అని ఎలాగో అలాగ తేని గుండె ధైర్యం తెచ్చుకొని ప్రతిష్ఠాన నగరానికి వెళ్ళిపోయింది పుట్టింటపడిఉండడంకన్న ప్రతిష్ఠాన నగరాంతఃపురంలో పడిఉండడమే ఎంతో నయమని ఆమెకుతోచింది ప్రతిష్ఠాననగరానికి వెళ్ళినతరవాత ఆమెఊహ చాలావరకు నిజమయింది

ఏతావతా హాల శాతవాహన చక్రవర్తి అన్నివిధాలా కృతకృత్యుడయినాడు దేశదేశాలలో ఆయనకీర్తి వేయిమడుగు లినుమడించింది విద్వాంసులు, పౌరులు అందరు ఆయన విద్వదభిమానము, రాజకార్య ధౌరంధర్యము వేనోళ్ళ ప్రశంసించారు

శర్వవర్మామాత్యునికీ నూతనానుభూతితో ప్రభుహృదయం చాలావర కవీ గావాన అయింది అతడెంతో జాగ్రత్తతో చక్రవర్తి హృదయం లోతు లాకళించుకొంటూ చక్రవర్తి మన్ననలందుకోవడంలో మరి అంతటి ఘనుడు లేడని అనిపించుకొన్నాడు

విధి విలసితం శర్వవర్మాదు లందరిపట్ల సుముఖంగానే ప్రసరించింది గాని ఒక్క గుణాఢ్యుని పైనే అది తిన్నగా ప్రసరించలేదు

అనంతరం ఆర్యావర్తంలో అంతటా వ్యాపించిన గీర్వాణ భాషాభిమానంవల్లనైతేనేమి, పైశాచీ ప్రాకృతాభిమానం సన్నగిల్లి పోవడంవల్లనైతేనేమి పరిశిష్టమైన గుణాఢ్యుని పైశాచీ బృహత్కథకూడా ఖిలమైపోయింది

అయితే సోమదేవుడు, క్షేమేంద్రుడు ఆ కథ గీర్వాణ వాణిలో నికను అనువదించారు. సోమదేవుడు తన అనువాదానికి కథా సరిత్సాగరమని నామకరణం చేశాడు క్షేమేంద్రుని రచన బృహత్కథా మంజరిగా ప్రసిద్ధి పొందింది

సోమదేవుడు తన కావ్యం కాశ్మీరరాజ్ఞి ఆజ్ఞపై రచించినట్లు కథా సరిత్సాగర పీఠికలో తెలియజేసుకొన్నాడు

ఎక్కడి ప్రతిష్ఠాన నగరం! ఎక్కడి కాశ్మీర శ్రీనగరం! విధి విలసితం విచిత్రం చిత్ర విచిత్రమైన చరిత్ర గతికి విద్వాంసులనేకమైన కారణా లేకరువు పెట్టవచ్చును బృహత్కథా మహాకావ్యం లీలావతీ దేవి 'మోదకైస్తాడయ!' అనే పరిహాస బీజంలో అవతరించి, కాశ్మీరరాజ్ఞి కటాక్షవీక్షణాలంబనంతో ఈ లోకంలో నిలచిందన్నా అతిశయోక్తి కాదేమో! ఎవరు చెప్పగలరు?

ఏది ఏమయినా గుణాఢ్యుని బృహత్కథ ప్రారంభించిన ముహూర్తం చాలా చెడ్డది సంస్కృత ప్రాకృతాలు విసర్జించవలెనని ఆ మహాకవి పట్టిన శపథం వమ్మైపోయింది ఆ కావ్యంలో ఆరుఖండాలు అగ్నిజ్వాల కాహుతి అయిపోయాయి మిగిలిన భాగమైనా పైశాచీ భాషలోనైనా నిలవలేదు అతడు విసర్జించవలెనని శపథంపట్టిన సంస్కృతంలోనే అది నిలిచింది కేవలం ఆటవికుల ఆనందం కోసమే అది రచించవలెననీ రాజాస్థానాల జోలికైనా పోకూడదనీ గుణాఢ్యుడు సంకల్పించాడు చిటచివరికది సాతవాహన చక్రవర్తి కర్పింపక తప్పలేదు ఆంధ్రసాతవాహన చక్రవర్తికైనా అది సముద్ధరించిన అదృష్టం దక్కలేదు! కాశ్మీర మహారాజ్ఞికి మాత్రమే ఆ మహాగౌరవం దక్కింది

అయితే గుణాఢ్యుడు చేసిన శపథంలో ఒక అంశం మాత్రమే నేటికీ యథార్థమై నిలిచింది ఆ మహాకవి ఆరు మాసాలలో గీర్వాణ భాషాభ్యాసం దుస్సాధ్యమనీ అధమం ఆరు సంవత్సరాలైనా పరిశ్రమిస్తే తప్ప గీర్వాణభాషా పాండిత్యం అసాధ్యమనీ అన్నాడు

అధునాతన పండితమ్మన్యులనేకులు ఆరుమాసాలు కూడా అక్కరలేకుండానే గీర్వాణ పాండిత్యం సాధించి ఉండవచ్చును!

అయితే గుణాఢ్యుని బృహత్కథ ఆధారముగా రచించిన కథాసరిత్సాగరం మాధుర్యం మాత్రం అధమం ఆరుసంవత్సరాలపాటైనా గీర్వాణ భాషాభ్యాసం చెయ్యనివారికి కేవలం గగనకుసుమమే!

సమాప్తము

గులాబీపూల గుబాళింపులు

(5-వ పేజీ తరువాయి)

సరియైన సమాచారం తెలిపే చవుక పుస్తకాలు ఇంతమటుకు ప్రచురించలేదు భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భానికి మాత్రం ఒక వార్షిక సంచిక వెలువరించారు దీనికైన ఖర్చు ఎక్కువే క్రిందటేడు ఉత్సవ సంచికలో ఫోటోలు చాలా ఉన్నాయి వాటిలో మన హైకమిషనర్ ఫోటోకూడా ఉంది ఇవిగాక గోపికాపరివేష్టితుడైన కృష్ణభగవానుడి బొమ్మకూడా ఒకటి ఆ సంచికలో ముద్రించారు న్యూఢిల్లీలోని బ్రిటిష్ హైకమీషను కార్యాలయం యిలాంటి సంచిక లేమీ ప్రచురించదు కనీసం, బ్రిటిష్ ప్రజలఖర్చుమీద తమ హైకమీషనరుగారి అంద చందాలను, గుణగణాలను ప్రచారం చెయ్యదు పైనచెప్పిన మన రిపబ్లిక్ సంచిక అయినా బ్రిటిష్ ప్రజలకు అందుబాటులో ఉందా అదీ లేదు.

రోజంతా "టీ"


లండనులోని ఇండియాహౌస్ చూడ వెళ్ళిన ప్రతివాడికీ అక్కడిసిబ్బంది రోజంతా నిర్విరామకృషిలో మునిగి ఉన్నట్లు కనబడక మానదు ఏమిటయ్యా ఈ నిర్విరామ కృషి అంటే, టీ తయారించడం, సేవించడం లండనులో భారతీయ పత్రికా విలేఖరులతో భారతప్రధానిజరిపినఇష్టాగోష్ఠికి నన్నుకూడా ఆహ్వానించారు హైకమీషనరుగారి అధికారిక భవనంలో ప్రధాని మమ్మల్నికలుసుకున్నారు పెద్దజీతగాడైనబ్రిటిష్‌బట్లరొకడు మమ్మల్ని సాదరంగాలోపలికి ప్రవేశపెట్టేందుకు నియోగింపబడ్డాడు! లోపల ఎక్కడ చూసినా అలంకారార్థం ఉంచబడిన గులాబీపూల గుబాళింపులే

ఇంతకీ నా ప్రశ్న ఏమిటంటే, లండనులోని హైకమీషనుమీద మనం ఖర్చుచేసే అపారధనంలో ఏకాస్తయినా సద్వినియోగం అవుతోందా అని ఇండియాహౌస్ లోని ఈ 1250 మంది స్త్రీపురుష సిబ్బంది ఏంచేస్తున్నట్లు? సిబ్బందిని తగ్గిస్తేవచ్చిన ఇబ్బంది ఏముంది? ఈ కార్యాలయం తనిఖీ కోసం పలుసార్లు అధికార్లు నియోగింపబడ్డారు వాళ్ళ తనిఖీ నివేదికలేమైనట్లు? ఇతర దేశాల ఆడిటర్ జనరల్లమాదిరి కాకుండా భారతదేశపు ఆడిటర్ జనరల్ అప్పుడప్పుడు విదేశాలలోని భారతీయ రాయబార కార్యాలయాలు సందర్శిస్తూ ఉంటారుగదా? ఆయనగారీవిషయంలో పల్లెత్తుమాట ఎప్పుడన్నా అన్నారా?

ఆర్థికాభివృద్ధికి భారతదేశానికి విదేశీ ద్రవ్యం ఎంత ఎక్కువ ఉంటే అంత మంచిది లండనులోని హైకమీషను ఖర్చులు తగ్గించి విదేశీద్రవ్యం మిగుల్చుకునే చర్యలేమైనా ఎవరైనా తీసుకున్నారా? మనకి గులాబీలు తీకావాలా, ఉక్కు ఉత్పత్తి కావాలా? ఏది ముఖ్యం? ★

దాంపత్య రహస్యములు

ఇది పటములతో 284 పుటలు గలది వెల రు 2/- కామకళా లేక కొక్కోకము పటములతో వెల రు 1/- పోష్టుఖర్చు ప్రత్యేకం. D S మిత్రా & కో, 26 (BEAT) వీధి, సౌకారుపేట, మద్రాసు-1



ఢిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి సర్దార్ గురుముఖ్ నిహాల్ సింగ్ పదో భారత స్వాతంత్ర్య జన్మదినోత్సవ సందర్భంలో రాష్ట్రమంతటా మద్యనిషేధ కార్యక్రమం ఉపక్రమించారు

అయితే రేపు నవంబరు ఒకటవ తేదీనుంచి ఢిల్లీ రాష్ట్రంలో అసలు మంత్రివర్గమే ఎగిరి పోతుంది అనాటినుంచీ భారత రాష్ట్రపతి ఢిల్లీ రాష్ట్ర పరిపాలన బాధ్యత యావత్తూ కైవసం చేసుకుంటారు మూటముల్లె కట్టుకుని వెళ్ళిపోయే ముందు ముఖ్యమంత్రి ఈ విధమయిన ముఖ్య నిర్ణయం చెయ్యవలసిన అగత్యం ఏమి వచ్చిందో తెలియదు దీనితో వీరి తరువాత ఢిల్లీ రాష్ట్ర పరిపాలన బాధ్యత వహించే మహామహులకందరికీ ఈ గురుతర బాధ్యత అంతా ఒక్కసారిగా నెత్తిమీద విరుచుకు పడుతుంది మరి ముఖ్యమంత్రి ఇలాంటి నిర్ణయం తీసుకోడానికి కారణం? కాంగ్రెసు నాయకు లీసంగతి ప్రజలకు విశదపరచ వలసిన అవసరం ఎంతైనా వుంది ఇక రాజ్యాంగరీత్యా దీనివల్ల ఏర్పడే సాధక బాధకాలన్నీ కొంచెం గమనిద్దాము

ఈ మధ్యన ఢిల్లీలో తిష్ఠవేసిన కాంగ్రెసు, సోషలిస్టు నాయకులందరు ఢిల్లీలో ప్రజాస్వామ్య పరిరక్షణ జరగాలని గాఢ కోర్కెలు వెలిబుచ్చుతున్నారు ప్రస్తుత మంత్రి వర్గం చెక్కు చెదరకుండా అలాగే ఉండా

~~~~~~~~~~~~~~~~~~~~

శ్రీ కృష్ణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

~~~~~~~~~~~~~~~~~~~~

లని వీరి వివాదం ఈ మంత్రివర్గం ఢిల్లీ రాష్ట్ర శాసనసభకు బాధ్యత వహిస్తుంది కనుక దీనికొన్ని నియమాలు, నిబంధనలు ఉన్నాయి అన్నిటిలోకీ అతిముఖ్యమయినది ప్రభుత్వ రహస్యరక్షణ ప్రమాణము నిజానికి మంత్రిపదవీ ప్రమాణం చేసే వారందరు రహస్యరక్షణ ప్రమాణం చెయ్యవలసిందే

కాని ఒక విచిత్రం జరిగింది మంత్రివర్గం మద్య నిషేధ విషయంలో చేసిన చర్చల సారాంశం అంతా ఆ మర్నాటి ఉదయమే పత్రికల్లో ప్రత్యక్షమైంది! పత్రికా విలేఖరులెవరు మంత్రివర్గ సభ్యులు కారు గనక ఈ రహస్యాలన్నీ మంత్రిపుంగవు లెవరో బయటపెట్టి ఉండాలి ఇదంతా ప్రజాస్వామ్య సంరక్షణమేనా? రహస్య సంరక్షణ ప్రమాణం ఈ విధంగా ఒక్కసారిగా మంటగలిపి వెయ్యడం మంత్రి పుంగవులకు ధర్మమేనా? ఈ విషయం కూడా కాంగ్రెసు మహానాయకులు ప్రజలకు విశదపరచాలి భారత రాజ్యాంగచట్టం రచించి, పని ఉన్నా లేకపోయినా ప్రజాస్వామ్యమా అని గగ్గోలుచేసే పెద్దలీవిషయాలు బయట పెట్టకపోతే ఎలాగ?

ఢిల్లీలో మద్యనిషేధం క్రమక్రమంగా అంటే కొద్ది కొద్దిగా ప్రవేశపెట్టబోతున్నా



కర్నూలులో గవర్నరు శ్రీ త్రివేదీ స్వాతంత్ర్య సందేశం శ్రీ కళా వెంకట్రావు అనువదిస్తున్నారు.

మని ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రకటిస్తున్నారు. ఈ సంస్కరణ ప్రసాదం పుణ్యమంగుగా ఇబ్బన్ని బంగారు ఎచికలకు వచ్చిస్తారట. ఢిల్లీ ముఖ్యమంత్రి చల్లని పరిపాలనలో కార్మికులంతా హాయిగా మద్యం సేవిస్తూంటారు. వారికోసం కల్లు మొదలయిన నిషా పదార్థాల సరఫరా అవిచ్ఛిన్నంగా అలాగే సాగిపోతూంటుంది.

ఇంకా ఢిల్లీలోని రాయబార కార్యాలయాల లోను, క్లబ్బులలోను మద్యపానం అలాగే సాగుతూంటుంది. అంటే ఈ మద్య నిషేధం తతంగం అంతా విదేశీ మద్యాలన్నీ ఏ పది పన్నెండు హోటళ్ళకో పరిమితం. చిన్న మాట ఇక్కడ ఇంకో పేచీకూడా వస్తుంది. విదేశీ మద్యాలమ్మకోడాన్ని నిషేధించి దేశవాళీ సరుకు అమ్మడానికి అంగీకరించవచ్చునా? ఈ వ్యవహారం సాగించే వర్తకులలో రకరకాల జనాభా ఉన్నారు. మళ్ళీ వీళ్లలో కొందరిమీద పక్షపాతం చూపించవచ్చునా? ఇవన్నీ కోరులలో తేలవలసిన వ్యవహారాలు. కల్లు మొదలైన దేశవాళీ సరుకు మద్యనిషేధం కిందికి రాదని దానికి ప్రత్యేక రక్షణ కల్పించాలి. ఇదంతా ఖాదీకోసం చేసే ప్రత్యేక రక్షణ ఏర్పాటులాగే ఉంది!

ఢిల్లీలో మద్యనిషేధం అంటే మద్యం అసలే తాగకూడదని కాదు. పాశ్చాత్య పద్ధతిలో నడిచే పెద్ద పెద్ద హోటళ్ళలో మాత్రమే మద్యం సేవించకూడదని. అంతే. క్లబ్బులలోను ఇళ్లలోను యథేచ్ఛగా తాగవచ్చునన్నమాట. ఢిల్లీ రాష్ట్రం ఉత్తర ప్రదేశ్, పంజాబు రాష్ట్రాల మధ్యన ఇరుక్కుని ఉన్నది. ఆ రాష్ట్రాలలో మద్య నిషేధం అమలులో లేదు. ఈ మద్యనిషేధం మూలంగా ఢిల్లీలోని పెద్ద హోటళ్లన్నీ ఆ రెండు రాష్ట్రాల సరిహద్దుల లోను ఏర్పాటు చేస్తాయి. అంతకంటె ఆ హోటళ్లకు వచ్చే పెద్ద ఇబ్బంది ఏమీ లేదు.

ఢిల్లీలో కూడా దేశవాళీ సరుకు దేశవాళీ హోటళ్ళలోను, విదేశీ సరుకు క్లబ్బులలోను, ఇళ్ళలోను హాయిగా సేవించడానికి యేవిధమైన అభ్యంతరము లేదు.

ఈ మద్య నిషేధంవల్ల మరికొన్ని చిన్న ఇబ్బందులుకూడా వస్తాయి. విదేశీ రాయబార కార్యాలయాలకు కేటికీ మనదేశపు సామాన్య శాసనాలు వర్తించవు. మన దేశ భక్తాగ్రగణ్యులు కొంతమంది ఈ విదేశీయ రాయబార కార్యాలయాలలో చేరి తమ మాత్రం విస్కీలో సంతృప్తిపడి దేశరహస్యాలు ఆ యా రాయబార కార్యాలయాల కందజేయవచ్చును. విదేశీయ రాయబారులు చాలా చవకబారుగా మన దేశరహస్యాలు సంగ్రహించుకోవచ్చును!

* * *

ఢిల్లీ రాష్ట్రశాసనసభ స్పీకరు డాక్టరు సుశీలానయ్యర్ కూడా ఢిల్లీ రాష్ట్రభవిష్యత్తు విషయంలో కొన్ని చిన్న సూచనలు చేశారు. డాక్టరు సుశీలానయ్యర్ సూచనల ప్రకారం ఇప్పుడున్న 48 మంది శాసన సభ్యులకు బదులుగా 60 70 మంది శాసనసభ్యులుండాలి. ఇప్పుడున్న ముఖ్యమంత్రి స్థానంలో ఒక లెఫ్టినెంట్ గవర్నర్‌ను ఏర్పరచాలి. ఇప్పుడున్న ముగ్గురు మంత్రులకు బదులుగా ఇద్దరు సభ్యులను లెఫ్టినెంట్ గవర్నరుకు సలహాదారులుగా ఏర్పరచాలి. ఆమె ఇలాగే ఇంకా కొన్ని చిన్న చిన్న సూచనలు చేశారు.

డాక్టరు సుశీలానయ్యర్ వైద్యంలోలాగే రాజ్యాంగ వ్యవహారాలలో కూడా చాలా గట్టిదిట అని మనం అంతా అనుకోవాలన్నమాట!

పార్లమెంటరీ సంప్రదాయాల ప్రకారం స్పీకరు ఏవిధమైన రాజకీయాలలోను పాల్గొనకూడదు. డాక్టరు సుశీలానయ్యర్ పంజాబు రాష్ట్రంలో కాంగ్రెసు కార్యకర్తగా వ్యవహరించేవారు. అయితే ఢిల్లీ రాష్ట్రప్రభుత్వంలో చేరినప్పటినించీ ఆమె రాకపోకల కయ్యే ఖర్చు లెవరు భరిస్తున్నారో ఆడిటర్ జనరల్ తేల్చి చెప్పాలి!

ఆరోగ్య శాఖామంత్రి పదవి నిర్వహించిన సందర్భంలో కూడా డాక్టరు సుశీలానయ్యర్ మహా ఘనత వహించారు! పూర్వం ఆమె మహాత్మాగాంధీకి తోడు నీడలా తిరుగుతూండేవారు. కాని ఆరోగ్య శాఖామంత్రి పదవి చేజిక్కించుకోగానే రాజకుమారీ అమృతకౌర్‌తో చీటికీ మాటికీ తగాదా పడుతూండేవారు. అప్పటి ఢిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రహ్మప్రకాశ్‌కు ఆమెకు మధ్యన పచ్చగడ్డివేస్తే భగ్గుమండేది. ఆరోగ్యశాఖామంత్రి లెక్కవగా ప్రజోపయోగంకోసం పార్కులు మొదలైన విశ్రాంతి స్థలాలేర్పాటు చెయ్యాలి. కాని డాక్టర్ సుశీలానయ్యర్ షాజహాన్ కోట ఎదురుగా ఉండే విశాల ప్రదేశంలో మార్కెట్ కట్టించి పేరున్నికగన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతుల్లో కూడా ఆమె కొన్నికొన్ని కొత్తపుంతలు తొక్కారు. ఢిల్లీ రాష్ట్రశాసనసభలో ఒకస్వా డామె ఒక కాంగ్రెసు ముఠాకు నాయకురాలై ముఖ్యమంత్రి పదవికోసం ఎత్తులు వేస్తూండేది. అయితే ఆ గలభాలో మిగిలిన ప్రజాస్వామ్యవాది రక్షకులంతా ఏకమై అప్పటి స్పీకరును ముఖ్యమంత్రిగా మార్చారు. పాపం! ఆరోగ్యశాఖా మంత్రిణి




భారత ప్రభుత్వాహ్వానంపై వచ్చి మన దేశంలో పర్యటిస్తున్న అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎరల్ వారెన్

డాక్టర్ సుశీలానయ్యర్ పట్టి స్పీకరై ఊరుకున్నారు!

వెనకటికొక జర్మన్ డాక్టర్ పిల్లలకు వచ్చే బల్ల వ్యాధినిగురించి ప్రసంగిస్తూ దానిని గురించి మనకేమీ తెలియదని అన్నారట! ఢిల్లీ స్పీకర్‌గా వ్యవహరిస్తూ రాష్ట్రరాజ్యాంగంలో మార్పులు సూచించడానికి డాక్టర్ నయ్యరుకు గల అర్హతా పర్హత లెట్టివో మనకు మాత్రం తెలుస్తాయి గనకనా?

* * *

ప్రభుత్వ సమాచారశాఖా కార్యకలాపం నానాటికి కేవలం ప్రచారధోరణిలోనికి దిగిపోతూంది. అసలువిషయాలు మరుగుపరచడమే ఈ ప్రచార లక్ష్యంగా మారిపోతూంది. కేంద్ర మంత్రులు కూడా రాజ్యాంగ చట్టాలులంఘించడానికి జంకడం లేదు. మన ప్రస్తుత రాజ్యాంగ చట్టం ప్రకారం విద్య రాష్ట్ర పర్యవేక్షణకు చెందిన వ్యవహారం. కేంద్ర విద్యాశాఖమంత్రి మౌలానా అబుల్




★ న్యూఢిల్లీ లేఖ ★

కలాం ఆజాద్ కూడా రాజ్యాంగ చట్టంకింద దస్కతు చేసిన ప్రముఖులే అయితే ఆయన ప్రాథమికోపాధ్యాయులకు, మిగిలిన ఉపాధ్యాయులకు జీతాలకోసం కేంద్రం నుంచి ఆర్థిక సహాయం చేస్తున్నారు. ప్రస్తుత కేంద్రమంత్రులు కొందరు పూర్వపు రోజుల్లో 'స్వరాజ్య' పార్టీ రాజ్యాంగాన్ని భంగం చేయడానికి ప్రయత్నించినట్లే తామూ ప్రయత్నిస్తున్నారు!

సామాన్యంగా ఇంజనీయరు ఏదైనా ప్రాజెక్టు కట్టవలసివచ్చినప్పుడు ఖర్చు అంచనాలు తక్కువగా వేస్తారు. ఉదారంగా అంచనాలు గోరంతలు కొండంతలు చేస్తారు. నదీలోయ ప్రాజక్టుల నిర్మాణాలలో ఇది బాగా బుజువయింది. ఈ వ్యవహారం భావిభారత చరిత్రకారులు చాలా జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరం కలిగిస్తుంది. హీరాకుడ్ ప్రాజెక్టుకింద మహానది పెద్దపెద్ద ఓడలు నడపడానికి వీలైన నదిగా మారాలి. ఆ దృష్టితోనే ఆ నదిమీద ఒక బ్రిడ్జికట్టారు. మరి ఆ నదిలో ఓడలు నడిచే ధోరణి ఏమీ కనబడటంలేదు. అయితే ఈ ప్రాజక్టును గురించిన రిపోర్టులో ఎన్నెన్నో వేల ఎకరాలు సాగుకింద రాగలవని ఆశిస్తున్నామని మాత్రమే అన్నారు. అయితే తీరా ప్రాజక్టు పూర్తి అయినతరవాత ఎంతభూమి సాగు అవుతుందో ఎవరికీ తెలియదు. ఇప్పటివరకు సాగుఅయిన భూభాగంఅంతా పుష్కలంగా వర్షాలుండే ప్రదేశమే. అందువల్లనే ఆ ప్రదేశంఅంతా సాగుఅవుతున్నదని వేరే వ్రాయనక్కర లేదుగదా!

ఇంతకీ ఈ ప్రాజక్టుకోసం ఖర్చుపెట్టిన డబ్బులో ఎంత తిరిగివస్తుంది? అనేదొక పెద్ద ప్రశ్న! సాధుసమాజానికి నీటిపారుదలశాఖకు కేంద్రమంత్రి వర్యులైనటువంటి గుల్జారీలాల్ నందాజీ దామోదర్ లోయ, హీరాకుడ్ ప్రాజక్టులవల్ల ఎంతెంత నికరాదాయంవస్తుందో నిక్కచ్చిగా తేల్చి చెప్పాలి. ఇంజనీయరు ఎంత ఆదాయం వస్తుందని చెప్పారో తీరా ఇవికట్టాక వీటివల్ల వచ్చేలబ్ధి ఎంతో కూడా తేల్చి చెప్పాలి. ఎంతటి శ్రేయోరాజ్యమైనా జమాఖర్చులంటూ ఉండాలిగదా! గుల్జారీలాల్ నందాగారి ప్రాజక్టులకోసం భారతదేశం నూటికి నాలుగు రూపాయల వడ్డీతో అప్పులుచేస్తున్నదనీ ఈ ప్రాజెక్టులవల్ల నూటికి 2 8 0 కంటె ఎక్కువలాభంకిట్ట న్యూఢిల్లీ వార్తలవల్ల తెలుస్తూంది. సామాన్యమానవావాళికిది చాలాముఖ్యమైన ప్రశ్న. పన్నులుచెల్లించేది ఈ సామాన్యమానవులే. అదీగాక ద్వితీయ పంచవర్ష ప్రణాళికకింద గుల్జారీలాల్ నందాజీ నీటిపారుదలశాఖకోసం 9 వందల కోట్లరూపాయలు ప్రత్యేకించారు. పాపం బీదప్రజధనం కొల్లగొట్టేముందు కోసీ ప్రాజక్టునుగురించి ఆంగ్లనిపుణుడు వ్రాసిన వాక్యాలుకూడా శ్రీ గుల్జారీలాల్ నందా ప్రకటించడం న్యాయ్యం! ★



"మడి నీళ్లు" చిత్రకారుడు మొక్కపాటి కృష్ణమూర్తి

గుంటూరులో జరిగిన ఆంధ్రచిత్రకళాపరిషత్తువారి ప్రదర్శనములో ఆంధ్ర గవర్నర్ చే స్వర్ణపతకం పొందిన చిత్రము.

ఆమె పేరు అమ్మ

మునిపల్లె రాజు

1

తన భర్తతోడిదే లోకం—అనుకున్నది ఆ యిల్లాలు ఆయన అసామాన్యవ్యక్తి-అని భావించింది అయనెప్పుడూ తప్పుచెయ్యడని నమ్మింది ఆప్తబంధువులు—ఆయన ఖర్చుల్ని గురించీ, అనాలోచిత వ్యవహారాలను గురించీ మొదట ముచ్చటించి, తరవాత హెచ్చరించినప్పుడు— పెడచెవిని బెట్టింది జానికమ్మకు భర్తతోడిదేలోకం—ఆనాటి వరకూ

నిండా నలభైయేళ్ళు నిండని భర్త, ముగ్గురు మగబిడ్డల్ని, తననూ అనాథల్ని చేసి చనిపోయినప్పుడుగాని ఆమెకు భర్తచేసిన సాహసకార్యాలసంగతి పూర్తిగా తెలియ రాలేదు ఆమె ఏడ్చింది, ఏడ్చింది తానున్న కష్టదినాలకుపరచి ఏడుస్తున్నదని అనుకొన్నారు-తెలిసినవాళ్ళు ఉన్నరోజుల్లో భర్తను అదుపులో పెట్టక, ముసురు దినాని కని యింత ముల్లెవెనక వేయలేకపోతినని— ఏడుస్తున్నదని బంధువులను కొన్నారు కాని-ఆమె ఏడుస్తున్నది భర్తకోసం అతని తోడిదే ఆమె లోకం

పదవరోజున — ఆమెజుట్టు తీసివేయించారు. ఆమె విధవరాలయింది మూడవ వాడు—(రెండేళ్ళు నిండలేదు వాడికి—) యీ కొత్త అమ్మను చూసి జడుసు కొన్నాడు జ్వరంవచ్చింది ఆమె దుఃఖం భర్తనుంచి బిడ్డలమీదికి పోకటానికి ఆ చిట్టి వాడి జ్వరమే కారణం మొదటిసారిగా— తన ముగ్గురుబిడ్డల చీకటి భవిష్యత్తును గురించి భయపడ్డది మొదటిసారిగా తనభర్త స్వార్థ తమూ, పిరికితనమూ అయిన ఆస్తిని ఎన్ని విధాల ముందాలోచనలేక తగులబెట్టాడో, పదిమందీ వ్యాఖ్యానిస్తుండగా శాంతంగా విన్నది ఆమెకన్నీ తెలిసివచ్చినవి ఉన్న యిలు తనదిగాదు పొలం, తోట అప్పుల వాళ్ళ అధీనానికి పోతున్నవి ఇంట్లో బంగారుసొమ్ము బ్యాంకి తనఖాలోవున్నది మిగిలివున్నదింకో బోలెడంత అప్పు ఇక ఆమె భర్తనుగురించి ఏడుస్తూన్నపుడు ఆయన స్వార్థదృష్టినిగూడా అర్థంచేసుకొంటూ ఏడ్చింది.

జానికమ్మ అక్కగారువచ్చి అన్నది— "జానకీ—ఏడిస్తే వచ్చినవాళ్ళు తిరిగిరారు గదా గుండె రాయిచేసుకొని నీ బిడ్డల్ని చూసుకో ఆ సంతా తనతో తీసుకెళ్ళాడేమోగాని, నీకే మూడు మాణిక్యాల్ని మిగిల్చిపోయాడు సానబెడితే యివి మణిదీపాలవుతాయ్ నీ కష్టాలుతీర్చేది నీ మగబిడ్డలేనే జానకీ!" జానికమ్మకు ఆనాటి నుంచీ తనబిడ్డల తోడిదేలోకం

బిడ్డలకోసం ఆమె యమబాధలు అనుభవించింది "జానికమ్మా! నీకేం భయమమ్మా చూస్తూండగానే నీ బిడ్డలెక్కి వచ్చి ఆదుకుంటారు"—అని పొరుగువాళ్ళు ఆదరించే

****

****

వాళ్ళు తన భర్తనుండి సహాయంపొందిన బంధువులుగూడా, యీ కష్టాల్లో పిసమెత్తు మాట సహాయానికిగూడా రాలేదు "ఎందుకేడుస్తావ్ జానికమ్మా మగబిడ్డల తల్లివి అదృష్టమంటే నీది. ఆ బిడ్డలు పెరిగితే నీకిక దిగులుంటుందా?" అని పిల్లలుగల పక్కయింటి తల్లి ఓదార్చేది ఆ పదిహేనేళ్ళు ఆమె లోకపు యీ నడింపుల్ని, క్రౌర్యాన్ని మరిచిపోయింది. ఆమెకు బిడ్డల తోడిదేలోకం. వేరేక చైతన్యంలేదు

వాళ్ళింటి ఎదుటి డాబాలో కోమట్లుండే వాళ్ళు కోమటిసుబ్బమ్మకొడుకు గురునాథం అప్పుడప్పుడు జానికమ్మ బిడ్డలతో వచ్చి రాని కబుర్లు చెప్పించేవాడు ఈ కోమట్లు పేదరికపు అష్టకష్టాలు అనుభవించి యిప్పుడిప్పుడే దిగులులేని సుఖములుగా తిరుగుతున్నారు జానికమ్మ బిడ్డల్ని పలకరించేందుకు-కుసుకులమ్మ, పస్తులుండి, పేదు తల్లికి ఎక్కగల గురునాథానికి తలవంపులుకాలేదు

"పెద్దబ్బాయ్-నువ్వుచదువుకొని పెద్దాడివైతే ఏంచేస్తావ్, పెద్దబ్బాయ్!"

"కలెక్టర్ను" అని జంకులేకుండా పెద్దబ్బాయి సమాధానం చెప్పాడు.

"నువ్వో చిన్నబ్బాయ్!"

"పోలీస్. ఎల్లబుట్ట"

"అబ్బో-బాబో-జానకమ్మగారో! చిన్నబ్బాయిని జూస్తే నాకుభయమేస్తున్నదండీ."

కోమటి సుబ్బమ్మ వచ్చి—బుల్లివాడి చేతిలో మిఠాయి పెట్టి-"నువ్వేం చేస్తావో మనవడా" అంది. బుల్లివాడికి మాటలు రాక అమ్మ ఒళ్ళో దూరాడు.

గురునాథం నవ్వుకొని ఆశీర్వదిస్తుంటూ అన్నాడు — "అమ్మగారూ, చూస్తూండండి నీ కొడుకులు ఎక్కొస్తే అబ్బ ఆస్తినంతా తిరిగి కొంటారో లేదో. అసాయిద్దుగులు గారమ్మా ముగ్గురికి ముగ్గురూ!"

జానికమ్మ కళ్ళ నీళ్లు వత్తుకొన్నది. బిడ్డలు లేనిలోకం ఆమెదిగాదు తన బిడ్డలే



★ ఆమె పేరు అమ్మ ★

తన ధర్మం. ఇంకో పదేళ్లు యీ కష్టాలు— అనుకుందామె.

2

పెద్దవాడు హైస్కూలు గట్టెక్కితే చిన్న కేశవులికి అష్టోత్తర నామపూజ చేయించుకొంటానని మొక్కుకొన్నది జానకమ్మ. వాడు ప్యాసయినాడు. కాని ఆమె చేతిలో చిల్లిగాని లేదు. ఏ అయ్యకడుపులోనో యింత దయపుట్టి పిల్లవాణ్ని కాలేజిలో చేర్పిస్తే సహస్రనామపూజ చేయించుకొంటానంది. మేనమామ వచ్చి-"పెద్దవాణ్ణి బియ్యేదాకా చదివించే బాధ్యత నాది అక్కయ్యా-"అన్నాడు. ఆమె చేతిలో ఎర్రని ఏగాని లేదు. అయితేనేం! చిన్న కేశవులికి కోపం రాలేదు. పిల్లవాడు కాలేజిలో చేరాడు. కోమటి సుబ్బమ్మ అన్నది- "కలెక్టరీ చేస్తాడమ్మా. కాలవాక్కు బ్రహ్మవాక్కు."

జానికమ్మ వివిక సంవత్సరాలు లెక్కించింది. ఆ లెక్కలో ఆమె తల నెరిసింది. ముడతలు పడి ముఖం కొలంబరువును కొలుస్తున్నట్లయింది. ముంజేతి చర్మం గూడా ముడతలు పడ్డది. ఇప్పుడామె నెలలు లెక్కిస్తున్నది. పెద్దవాడు బియ్యేలో వున్నాడు. రెండోవాడు వారాలు చేసుకొంటున్నా బాగా మార్కులు తెచ్చుకొని స్కూలు ఫైనలు దాకా నెట్టుకొచ్చాడు. మూడోవాడు థర్డుఫారంచదువుతున్నాడు. గొడ్రాళ్లుగాని తల్లులు, పిల్లలగన్న తల్లులు చల్లని వేళల "నీ కష్టాలు తీరుతై జానికమ్మా! నీ బిడ్డలు చెట్టంత వాళ్లవుతారు జానికమ్మా!" అని దీవించిన దీవెనెల నామె మూట గట్టుకొన్నది. పంజెవేళ దీపం పెడుతూ, తన బిడ్డలను దీవించిన తల్లులకు తండ్రులకు చేయెత్తి నమస్కారం చేయని దినం లేదు. చిన్న కేశవుడికి పడ్డ బాకీలన్నీ పెద్దకొడుకు వుద్యోగంలోకి రాగానే తీరుస్తానని చెంపలు వేసుకొని క్షమాపణలు వేడుకోని దినంలేదు.

రెండుమూడువాళ్లు వరుసగా వస్తులున్న బాధ, తలనొప్పి వేధిస్తున్నా జానికమ్మ ఈ దైనందిన కార్యక్రమం మరిచిపోలేదు.

పెద్దకొడుకు పరీక్షలకు ముందు యింటికొచ్చినప్పుడు ఒక్క అణా సంపాదించి పెరుగుకొని వడ్డిస్తూ అడిగింది-

"నాన్నా, పరీక్ష బాగా వ్రాసి తల్లి కష్టాలు తీరుస్తావుగదూ? తమ్ముళ్ళను మర్చిపోవుగదూ నా తండ్రీ."

"అమ్మా, లోకంలో తల్లుల కన్నీళ్లు తుడవటానికేనమ్మా నే చదువుతున్నది. నా తమ్ముళ్లేగాదు. లోకంలో ఏ తమ్ముణ్నీ మర్చిపోనే అమ్మా."

జానికమ్మ కళ్ళనీళ్లు తుడుచుకొన్నది. పెద్దకొడుకు అంతగంభీరంగా ఆప్యాయంగా యిదివరకెప్పుడూ మాట్లాడి ఎరగడు. ఎప్పుడూ ముభావంగావుండే స్వభావం పెద్దవాడిది.

నెలవలయిపోయి పరీక్షలకని పెద్దవాడు తిరిగి కాలేజిలో చేరిన వారం పదిరోజులకు జానికమ్మ తమ్ముడు గుండె బాదుకుంటూ వచ్చాడు. "చూశావా జానికమ్మక్కా! నీ పెద్దకొడుకు నా కొంప ముంచేశాడు. చూశావా? నీ కొంప నా కొంప అందరి కొంపలు నిలువునా ముంచేశాడే జానికమ్మా!"

"ఏంజేశాండ్రా తమ్ముడూ?" అని ఆమె నిశ్చేష్టురాలైపోయింది.

"చేయాల్సిందే చేశాడు. రవి అస్తమించని బ్రిటీషు తెల్ల దొరల రాజ్యంమీదే కత్తిగట్టాడే తల్లీ. యుద్ధంలో చేరొద్దని రిక్రూటింగు ఆఫీసుల్దగ్గిర రహస్యంగా ప్రచారం సాగించాట్టే - వీడి తెలివి ముండ. పోలీసులు బేడీలు తగిలించి తీసికెళ్ళారే అక్కా! నా కూతుర్నిచ్చి యింకా వీణ్ణి వెలగబెడదామనుకొన్నాగదు టే."

ఆరాత్రి చాలా ప్రొద్దుబోయింతర్వాత ఎవరో యిద్దరు కుఱ్ఱవాళ్లు వచ్చారు. జానికమ్మను - ఆరోజున ఏ చల్లనితల్లీ పలకరించ సాహసించలేకపోయింది. ఒక్క మాటతో, ఒక్క పదంతో ఆమె గుండె ఆగిపోతుందేమోనన్నట్టుగా వుంది. కాని ఆ కుర్రవాళ్లు-పెద్దవాడి తోటివాళ్లట-ఆమెను ఓదార్చారు. "ఎందుకమ్మా ఏడవటం? భారతమాత సుపుత్రుడమ్మా మీవాడు. ఆ ధైర్యం మాకుగూడా లేదమ్మా. తెల్లదొరతనం కుదముడితేగాని, తల్లులశోకం తీరదన్నాడమ్మా. మీరు గర్వపడాలి గాని అధైర్యం కూడదమ్మా."

"నాయనా! నాబిడ్డను చూడనిస్తారా?"

"రేపు! సబ్ జైల్లోనే వున్నాడింకా. మేజిస్ట్రేటు ముసలాయన. ఆయన్ని పట్టిపోదాం అమ్మా"

జానికమ్మ జైల్లో పెద్దకొడుకును చూసింది. అతని కళ్లల్లో అధైర్యం లేదు. అసంతృప్తి లేదు. పశ్చాత్తాపం లేదు. ఆ నిశ్చల విగ్రహాన్ని చూచి జానికమ్మ తన ఏడుపు మింగుకొన్నది.

"ఎందుకు చేశా తండ్రీ ఈ పిచ్చిపని? నీ తల్లికడుపున కొత పెడతావా? నీమీద ఆశలు పెట్టుకొన్న అమ్మను, తమ్ముళ్లనుఅన్యాయం చేస్తావా?"

జానికమ్మ పెద్దకొడుకు సమాధానం చెప్పలేదు. జైలు కటకటాల్లో చేయిదూర్చి తల్లి భుజాన్ని తాకాడు. ఆమె కప్పుడు జ్ఞాపకమొచ్చినై-ఆరోజున కొడుకు చెప్పిన— ముక్కలు"అమ్మా.లోకంలో తల్లుల కన్నీళ్లు తుడవటానికేనమ్మా నా చదువు! లోకంలో ఏ తమ్ముడినీ మర్చిపోనే అమ్మా."

3

"పెద్దపిల్లవాడు అట్లా చేశాడని దిగులు పడిపోతావుటమ్మా. నీ రెండో కొడుకు చూడు—ఇంకో సంవత్సరంలో వుద్యోగం సంపాదించి కుటుంబపోషణ చేస్తాడో లేదో—" అని కారుణ్యమూర్తులైన తల్లులు జానికమ్మను ఓదార్చారు. కోమటి సుబ్బమ్మ వచ్చి—"జానికమ్మా - నీ రెండో కొడుకు తెలివిగలవాడు. కానీ డబ్బిస్తే దాచుకుంటాడేగాని ఖర్చుపెట్టడు. మీ యిల్లు బాగుచేసే కొడుకు" అన్నది. దయామయుల మాటలకు జానికమ్మ కళ్ళు అర్ద్రమైనా బదులు చెప్పేదిగాదు.

అప్పుడప్పుడు వార్తాపత్రికలు చదివినవాళ్లు—మీ పెద్దవాణ్ణి విడుదలచేశారనో, మళ్ళీ పట్టుకెళ్లారనో - జానికమ్మకు చెప్పేవారు. ఒకసారి ఒకబ్బాయి పేపరు తెచ్చి తన కొడుకు జైలునుంచి దొంగతనంగా దేశభక్తులకు వ్రాసిన జాబు చదివి వినిపించాడు. జానికమ్మ కళ్లు అర్ద్రమైనాయ్.

రెండోవాడు స్కూలుఫైనలు చదువు పూర్తిచేశాడు. వివకటి రోజుల్లో అయితే,



కుటుంబ నియంత్రణం

గర్భ నిరోధకానికి స్త్రీలు సేవింపదగిన ఔషధము

"స్పెక్ టేబ్‌లెట్స్" (రిజిస్టర్డ్) గర్భము రాకుండేందుకు తేలికగా నోటిలో వేసికొని మింగే మందని తెలుపుటకు మేము చాల సంతసించుచున్నాము.

12 రోజులు మందు పుచ్చుకొంటే గర్భధారణ కాకుండచేయును. ఇండియాలోను, విదేశాలలోను ఈమందు వాడినవారు అయాచితంగా అనేక యోగ్యతాపత్రములను పంపియున్నారు.

24మాత్రలగల పూర్తికోర్సుకు ప్యాకెట్టురు. 12/-లు వి పి పి అదనము. ప్రతిచోటా దొరకును.

సీను అండ్ కంపెనీ, 28, E. తాండవరాయ గ్రామణి వీధి, తండయారుపేట, మద్రాసు - 21.

Advt. Permitted under G. O. Ms. No. 1121, Health.

తమ్ముళ్ళిద్దరూ — "అమ్మా అన్నయ్య ఎందుకు పట్టుకెళ్లారు? అన్నయ్య ఎప్పుడొస్తాడు?" అని ప్రశ్నలు కురిపించేవాళ్లు. బజార్లో వాళ్లు తిరుగుతున్నప్పుడు, అన్నయ్య పిరికృత్యాలు ఎవరైనా పత్రికలు చదివి బిగ్గరగా మాట్లాడుకుంటుంటే, నిశ్శబ్దంగా విని వచ్చేవాళ్లు తల్లికికూడా ఆ సంగతుల హెచ్చరిక చేసేవాళ్లు కాదు

మేనమామ — కాళ్ళరిగేట్లు తిరిగి తిరిగి రెండోవాడికి వుద్యోగం యిప్పించాడు. ఏదో తెస్తున్నాడు కుటుంబం సాఫీ మారంలో జరిగిపోయేట్లుగా వుంది మూడో వాడూ చదువుకుంటున్నాడు- దక్కగానే. రెండేళ్లు తిరుగుతూండగా — "అమ్మా. వుద్యోగం చెయ్యలేనా"—అని ఆమె కాళ్ల వద్ద కూలబడ్డాడు - కొడుకు.

భయంతో ఆమె కొడుకు కళ్ళ వంక చూచింది రాత్రిళ్లు పొద్దుపోయినా చెరువు పక్క సత్రం లోపలి వరండాలో సాధువులు, సన్యాసులతో కూచుని నిశ్శబ్దంగా యింటికొచ్చి రెండు మెతుకులు కొరికి నిద్రపోయినట్లుగా నటించే తన బిడ్డ సంగతి తల్లికి పూర్తిగా తెలుసు

"నాయనా, నువ్వు పెళ్లి చేసుకో ఒక యింటివాడివై తమ్ముళ్లని వుద్ధరించాలి వుద్యోగం చెయ్యకపోతే ఎట్లా నాన్నా"

"నీకు తెలీదమ్మా నాకు దేనిమీదా యిష్టం లేదు"

ఈ సంభాషణ జరిగిన మూడో నెలలోనే రెండోవాడు అయిపులేకుండా వెళ్లాడు. ఆ తర్వాత పుకార్లు, కథలు, కట్టుకథలు చాలా బయలుదేరినై గురునాథం వచ్చి చెప్పాడు — బ్రహ్మగారి మఠంలో కనబడ్డాడు పొన్నూరి బత్తుడొకాయన చెప్పాడమ్మగారూ.


ఈ మాటలు ఆమె కళ్లు ఆర్ద్రంగూడా కాలేదు

"గురునాథం నా పెద్దకొడుకుని చూడాలి నాయనా ఉత్తరం ముక్క వ్రాయిస్తావా?"

గురునాథం కేపర్లు చదివేవాళ్ళని పట్టి ఏదో చిరునామాకు జాబు వ్రాశాడు కాని అది ఎవరి కందిందీ తెలియలేదు సుబ్బమ్మకు ఇప్పుడు కళ్లు చూపు పోతూగా పోయింది కర్ర పోటు వేసుకుంటూ వచ్చి-

"జానికమ్మా మీ కుటుంబంలో వున్నవో తిక్క- యీ సన్యాసుల్లో కలవటం మీ పినమామగారొకాయన సాధువుల్లో కలిసి పోయ్యాక్కుగా అప్పటికి వగగూడా కాలేదుగా"

జానికమ్మ ఎవ్వరితోనూ విస్తారంగా మాట్లాడలేదు మూడో వాడికి, తన స్వంత తమ్ముడు చేస్తున్న సాహాయ్యంతో వండి పెట్టుకుంటూ చదివిస్తున్నది ఎంతో గారాబంగా పెరిగినా వాడు పరీక్షల్లో తప్ప





తిరుత్తనిలో కుమారస్వామి దేవాలయంలో 'ఆడికృత్తిక' ఉత్సవ సమయంలో సంతానార్థినులైన స్త్రీల ప్రాణాచారం

—ఫొటో విష్ణాజీ గిరిధర్.

లేదు అన్నిటికోనూ ఘనమామ్మక్కలే జానికమ్మ కష్టాలు తీర్చారు-చిన్న బిడ్డే నమ్మా అన్నారు దయగల తల్లులు.

ఒకరోజున హఠాత్తుగా పెద్దకొడుకు వచ్చాడు, అతగాడ్ని మాట్లాడానికి చుట్టు పక్కల గ్రామాల నాయకులు ప్రజలు చాలా మందివచ్చారు ఆ దినమల్లా అతనికి తీరనే లేదు తల్లితో మాట్లాడే అవకాశమే లేదు చివరికి భోజనం గూడా అక్కడ తిననే లేదు జనం ఇట్లా ఇట్లా కొడుకన్నాడు: "అమ్మా ఏమిటిట్లా అయిపోతున్నావ్. తమ్ముడు పొరపాటు పనిచేశాడని నావు





ఉచితము: పిల్లల సంరక్షణను గురించిన ఉచిత యింగ్లీషు పుస్తకము కావాలని వ్రాయండి. దీనిలో తల్లి తండ్రులకు ఉపయోగపడే విషయములు ఎన్నో ఉన్నాయి.

జాన్సన్ & జాన్సన్
పి.బా. బాక్సు 1976, డిపార్టుమెంట్ 22
బొంబాయి.

J. B. 3022

ఆమె పేరు అమ్మ

ద్దేశం. బాలగంగాధర తిలక్ వ్రాసిన గీతా రహస్యం చదువమ్మా."

చిన్న కొడుకు ఏదో పెద్ద పరీక్ష పాసయినాడని అందరూ అన్నారు.

"నాయనా, నువ్వు వుద్యోగప్రయత్నం చెయ్యవేం బాబూ" అని తల్లి అడిగింది. అప్పటి కామెకు కొద్దిగా చూపు నష్టం; చెముడు; పళ్ళుకొన్ని వూడినవి. చిన్న కొడుకు సమాధానం చెప్పాడు — "ఈ వుద్యోగాలు కాదమ్మా, పేపర్లలో వ్రాసే పని, దానికి అయిదారేళ్ళు శ్రమపడాలి."

"అప్పటిదాకా నాయనా?"

"నాకెందుకు పొట్టనిండక పోతుందా? పత్రికలో పనంటే — అది నోమువంటిదమ్మా."

"మంచిది నాయనా."

4

ఐదేళ్ళు పట్నాల్లో నగరాల్లో వుండి పని నేర్చుకున్న మూడో కొడుకును, విదేశాల్లో ప్రత్యేక విలేఖరిగా పత్రికల వాళ్ళు పంపించనున్నారు. తల్లికి శుభవార్త తెలియచెప్పి పోదామని ఐదేళ్ల తర్వాత వచ్చాడు.

ఆమె అన్నది: "మంచిది నాయనా!" కాని ఆమె కొడుకు చేతుల్లోనే ఒరిగి పోయింది. గురునాథం వచ్చి-"ప్రాణం పోయింది" అని కొడుకుకు జ్ఞప్తిచేశాడు,

* * *

శవవహన సమయానికి ముగ్గురు కొడుకులూ వున్నారు. ఉత్తరదేశంనుంచి పెద్ద కొడుకు, దక్షిణంలో ఏదో ఆశ్రమంనుంచి రెండోవాడు వచ్చి చేరారు. ఆమె శవాన్ని ముగ్గురు కొడుకులూ, తమ్ముడూ మోశారు. ఆమె శవం వెంట పదివేలమంది మనుషులు నడిచారు. శ్మశాన వాటిదగ్గర పెద్ద బహిరంగసభ జరిగింది.

"ఆమెకేమి? మహాయిల్లాలు. రత్నమాణిక్యాల్లాంటి ముగ్గురు బిడ్డల్ని కన్నది. జన్మం సార్థక జన్మ" అని దయగలవాళ్లందరూ, చల్లనివేళ అన్నారు. గురునాథం యింటికొచ్చి మంచంలో వున్న తల్లితో చెప్పాడు: "అమ్మా జానకమ్మ చచ్చిపోయింది."

సుబ్బమ్మ అన్నది — "అమ్మ చచ్చిపోయిందీ?" ★

మనుషులూ: పెద్దమనుషులూ

ఏదైనా ఒక వ్యవహారంలో కుండ బద్దలు కొట్టినట్లు మాటాడే మనిషి కావలసి వచ్చినా, ఎదటివాడి నోరు ఏదో విధంగా మూయించవలసి వచ్చినా, ఏదైనా ఒక అభాండాన్ని నిస్సంకోచంగా ప్రవేశ పెట్ట వలసివచ్చినా, ఏదో విధంగా వ్యవహారాన్ని తమకు లాభసాటిగా పరిష్కారం చేయించుకో తలచుకొన్నా ఆవూళ్లోవాళ్లూ, చుట్టుపక్కల గ్రామాలవాళ్లూ నరశింహారావు పంతులునే పెద్ద మనిషిగా వెంట పెట్టుకు వెళ్లేవాళ్లు. ఆ చుట్టుపక్కల మరొకడెవడూ అంతటివాడు లేడు. ఆయనను ముందుగా పిలవకపోతే వ్యతిరేక పక్షంలో చేరి బాధించే ప్రమాదంకూడా ఉంది.

ఎదటివాళ్ల లోపాలను, లేదా తను ఆరోపించ నెంచుకొన్న లోపాలను నిస్సంకోచంగా, నిర్మొహమాటంగా, నిర్భయంగా, పాపభీతి లేకుండా బల్లగుద్ది కంచుకంఠంతో సభాముఖంలో నొక్కి చెప్పగల అఖండ ప్రజ్ఞ అతనికే ఉంది.

అందువల్లే అతనంటే అందరికీ భయం. అతని నోటికి భయపడీ, లౌకిక ప్రజ్ఞకు వెరగు పడీ, అతనిని ఎదుర్కొనే శక్తిలేకో, ప్రతీకారాన్ని భరించలేకో ఆయన తమపట్ల చేస్తున్న దురాగతాలను, అక్రమాలను, అన్యాయాలను అనేకమంది నిస్సహాయులూ, అనాథలూ, అమాయకులూ మౌనంగా దిగమింగుకొనేవాళ్లు.

* * *

బావికి దగ్గరగావున్న అరుగుమీద శుచిగా కూర్చొని నిమీలిత నేత్రాలతో సాయం సంధ్యావందనం ప్రారంభించాడు నరసింహారావు పంతులు. అస్తమయ సూర్యకాంతికి తళతళా మెరుస్తూన్న అతని బట్టతలా, పెద్ద ముక్కూ వింతగా కనిపిస్తూ ఉన్నాయి

సమయంకోసం ఎదురుచూస్తున్న పంతులు చెల్లెలు కాంతమ్మ ఇంట్లోనుంచి వచ్చి అరుగుకు కొంచెం దూరంగావున్న ఎర్రగన్నేరు చెట్టుకు దగ్గరగా నిల్చుంది. అన్నగారితో మాట్లాడాలని ఆమె ధైర్యాన్ని కూడదీసుకొంటూంది. కాంతమ్మ తనతో మాట్లాడాలని వచ్చి నిల్చుందని పంతులు నిమీలిత నేత్రాల ద్వారా గ్రహించాడు.


పంతులు కాంతమ్మకు మాట్లాడడానికి సమయాన్ని చిక్కనివ్వకుండా ఎప్పుడూ పదిమందితో కూర్చోడం, త్వరగా ఎక్కడికో వెళ్లుతున్నట్లు వెళ్లడం, ఎవరిమీదనో విసుక్కుంటున్నట్లు కేకలు వేస్తూండటం చేస్తూ ఉన్నాడు. అందువల్ల అసలే అన్నయ్యంటే భయ సంకోచాలుగల కాంతమ్మ ప్రయత్నం మూడురోజులుగా ఫలించలేదు ఇవాళ అన్నయ్యతో మాట్లాడి తీరాలని భగీరథ ప్రయత్నం చేస్తూంది. ఇంత క్లిష్ట సమయంలో యిప్పుడే అడగలేకపోతే తన బ్రతుకూ, తనకన్న కొడుకు బ్రతుకూ ఏమికాను? తన హృదయంలో ఆలోచించి

చక్రవర్తి రంగస్వామి

పెట్టుకొన్న విషయాలను ఆమె అన్నయ్య ముందు అనగలదా. అంటే...ఏమో! ఆ విషయం ఆమెకే సందేహం. పూర్వానుభవాన్ని బట్టి అన్నయ్యముందు ఆమెకు నోరు పెగలదు. గుండె దడ పట్టుకుంటుంది ఏడుపు కూడా వస్తుంది. అన్నయ్య తనకు జవాబు త్వరగా దొరకని ఏదో క్లిష్ట ప్రశ్న వేస్తాడు. జవాబుకు త్వర పెడతాడు. తాను జవాబు చెప్పలేదు. అతను వెళ్తాడు. తరువాత అంతా మామూలే. ఆమె యింటి పనులలోకి వెళ్లిపోతుంది. మనస్సులో బాధవున్నా చాకిరీ మాత్రం చేస్తూనే ఉంటుంది. ఆమె మనస్సు మరీ భారంగావుంటే సణుగుకుంటుంది. వెంటనే వదిన కామమ్మ అందుకుంటుంది పెద్ద గొంతుతో. కాంతమ్మ ఏదో జవాబు చెప్పడానికి ఉపక్రమిస్తుంది. ఇంతలో కచేరీ చావడిలోంచి సింహగర్జనం వినిపిస్తుంది.

“ఏమిటా వెధవగోల లోపల? జ్ఞానం లేకపోతే సరి ?

అంతటితో కాంతమ్మ నోరు నొక్కుకుంటుంది. కామమ్మమాత్రం నిరాఘాటంగా కొన్ని విసురులువిసిరి తన యిష్టం వచ్చినప్పుడు ఊరుకుంటుంది.



★ మనుషులా: పెద్దమనుషులా ★

పంతులు ఆచమనం పూర్తిచేసి కాంతమ్మను చూడనట్లు నటించి యింట్లోకి వెళ్తుండగా కాంతమ్మ గొంతుసవరించుకొని, ధైర్యం చిక్కబట్టి పంతులును అనుసరిస్తూ రెండు అడుగులువేసి "అన్నయ్యా" అని పిల్చింది.

పంతులు నిలబడి కాంతమ్మవైపు "ఎందుకు?" అన్నట్లు తీక్షణంగా చూశాడు. కాంతమ్మ భయంతో లోపల వణికిపోతూ, లేని ధైర్యం తెచ్చుకొని, గద్గద స్వరంతో అన్నది: "అన్నయ్యా, సీతకు సంబంధం స్థిరపడి వచ్చేనా?" కిందికి చూస్తూ—అన్నయ్య కళ్లల్లోకి చూసే ధైర్యం లేక.

"ఏం? ఎందుకూ?" నిర్లక్ష్యంగా అసహ్యించుకొంటున్నట్లు ముఖం చిట్లించుకొని చూస్తూ అన్నాడు.

"మీరు యితరత్రా సంబంధం స్థిరపరచుకొంటే రాముడి గతీ, వాగతీ ఏమి కానురా అన్నయ్యా? మొదటినుంచీ అనుకున్న మాటలు ఏమైనట్టురా అన్నయ్యా? నిన్ను నమ్ముకున్నందుకు చివరకు ఇటాగేనా చెయ్యవలసింది?" అని అనేసింది—దుఃఖం ముంచుక వచ్చింది.

"ఇదిగో కాంతా, నువ్వు మాట్లాడే పద్ధతి చూసే నాకు వొళ్లు మండుతుంది. దేవుడు ఎవరి కెక్కడ కూర్చితే అక్కడ అవుతుంది. ఈ విషయంలో నువ్వు నాతో ఎక్కువ మాట్లాడి ప్రయోజనం లేదు. నా కూతురికీ నీ కొడుక్కూ దైవం కూర్చలేదు" అని వ్యవహర్తలా కోపాన్ని నటిస్తూ అన్నాడు.

ప్రాణాంతకమైన కొన్ని ఘట్టాలలో దుర్బలుడికి మహాబలం వస్తుంది. పిరికిపందకు ఎక్కడలేని ధైర్యం వస్తుంది. అదేవిధంగా యీ ఘట్టంలో కాంతమ్మకు ఆవేశంపూనిన మనిషిలా వొళ్లు తెలియలేదు. విదిలించినట్లు శరపరంపరగా అనేసింది:

"దేవుడు కూర్చకేమిటి అన్నయ్యా? 'అర్థం, ప్రాణం ఆచార్య స్వాధీనం' అన్నట్లు ఉన్నదేదో తెచ్చి నీ చేతిలో నే ధారపోస్తిని - ఆ వేళకు వలుసును కాపాడి చదువు సంధ్యా చెప్పించి ఇంత మంచిస్థితికి తెచ్చి ఒక యింటివాణ్ణి చేస్తావని. చివరకు వాణ్ణి అక్షరజ్ఞానం లేకుండా అమాయకుణ్ణిగా తయారుచేసి పెట్టావు. కొంపా గోడూ తెగనమ్మి సన్యాసిని చేసిపెట్టావు. చాటలో పడ్డప్పటినుంచీ ఇది రాముడి పెళ్ళాం అన్న సీతను పరాయివాడికి స్థిరపరచుకొన్నావ్. అది అలా జరిగినా, నీ బిడ్డను పట్టైనా మమ్మల్ని కనిపెట్టివుంటావనుకుంటే చివరకు అదీ సున్న చుట్టావ్. నిన్ను నమ్ముకున్నందుకు తోడబుట్టిన అనాధను నన్నూ, నా బిడ్డనూ యీవిధంగా అన్యాయం చెయ్యటం తగునట్రా అన్నయ్యా? నిన్ను నమ్మేబదులు ఏ అయ్యను నమ్ముకొని వంటకుకుదిరినా పెద్దలిచ్చిన ఆ కొంపా గోడూ నిల్చేది. నా కొడుకుకు కూటికీ గుడ్డకూ మొగంవాయవలసిన గతి పట్టేది కాదు. నిన్ను నమ్ముకొని చేతులారా ఎన్ని విధాల అన్యాయం అయిపోనురా, అయ్యో" అని హృదయవిదారకంగా వాపోయింది.


ఇంట్లోంచి కామమ్మ, 20 ఏండ్ల రాముడూ, పధ్నాలుగేండ్ల సీతా అక్కడికి వచ్చి నిల్చున్నారు.

పంతులు మనస్సు మెత్తపడలేదు. పైగా కరుకు తేలింది. తనంటే భయమూ, భక్తీ రెండూ వున్న కాంత యివాళ తన బ్రతుకు బట్టబయలు చేయదలచుకుందా ఏమిటి? ఆమె యీవిధంగా తనముందు ధైర్యంగా, ఆవేశపూరితంగా మాట్లాడగలగటం అతను ఎప్పుడూ చూడలేదు ఇక ఆమెను పూర్తిగా పాతాళంలోకి అణచివెయ్యదలచుకున్నాడు. ముఖమంతా కళ్ళుచేసుకొని పెద్ద గొంతుతో ఉరిమినట్లు అరిచాడు:

"ఏం? నోటికి వచ్చినట్లల్లా వాగుతున్నావ్? నీ సొమ్ము ఎవడు తిన్నాడని? బుద్ధితక్కువ మాటలు రానిచ్చావా మానుకో, చెల్లెలివి అయితే అయినావు గాని."

కాంతమ్మకు అన్నగారియందు సహజంగానే ఎంతో గౌరవమూ, అనురాగమూ ఉండేవి. భయమనేది ఆమెకు అతను ఇటీవల వహిస్తున్న కార్కశ్య విధానంవల్ల క్రమంగా ఎక్కువైంది. దానితో ఆమెకు అన్నగారితో కష్టమూ సుఖమూ చెప్పుకునే చనువూ, అడిగి తెలుసుకొనే ధైర్యమూ పోయాయి. ఆమె అతనిని నమ్మి భర్తపోయిన వెంటనే వ్రాసియిచ్చిన పవర్ ఆఫ్ అటార్నీని రాముడు మేజరు అయ్యేటప్పటికే పూర్తిగా స్వార్థానికి ఉపయోగించుకొని ఆమెను అన్ని విధాలా అన్యాయం

ప్రపంచంలో మహోత్కృష్టమైన బాధానివారిణి



నొప్పులు, కాలినపుండ్లు, బొబ్బలు, గాయాలనివారణకు మిక్కిలి నిరపాయమైన, నిశ్చయమైన సాధనం

ప్రమాదాలు సంభవిస్తాయిగనుక ఎల్లప్పుడూ జామ్-బక్‌ను అందుబాటుగా ఉంచుకోండి. జామ్-బక్ బాధోపశమనకారిణి. జామ్-బక్ క్రిమి విధ్వంసిని. గాయాలపై ప్రమాదకరమైన క్రిములను చేరనివ్వదు. జామ్-బక్ పుండ్లను త్వరలో మాన్పుతుంది. దీనిలో అమూల్యమైన అనేక ఔషధవస్తువులతోపాటు బాధానివారణశక్తి, క్రొత్తచర్మం పుట్టించేశక్తి, ఇంకా ఇతరసుగుణాలుగల క్లోరోఫిల్‌కూడా చేరివున్నది. ఏనుగుగజ్జి, ఇంకా ఇతర చర్మవ్యాధుల నివారణకు, ఒరిసి, అలిసి, పుండు పడిన పాదాల బాధోపశమనం, బాధానివారణ నిమిత్తం. మూలశంక బాధను తీటను అణచివేయుటకుకూడా జామ్-బక్ వాడండి. - జామ్-బక్‌లో జంతువులకొవ్వు చేర్చలేదని హామీకలదు.

జామ్-బక్ మందుల వ్యాపారులందరివద్ద లభిస్తుంది.

చేశాడు. ఆమెకు యిప్పుడేమీ ఆస్తిలేదు. రాముడికి ఉద్యోగార్హత గల విద్యలేదు.

పంతులు పెద్ద డాబా కట్టించుకున్నాడు. ఉన్న ఊళ్ళో పొలాలు కొన్నాడు.

అక్కడే నిల్చున్న రాముడి కండరాలు ఉద్రేకంతో కదలుతున్నాయి. ముఖం ఎర్రబడింది. హృదయంలో తెలియని మంట రగులుతోంది. ఇక సహించలేకపోయాడు.

"మా సొమ్ము నువ్వు తిన్నావంటే ఏమి చేస్తావేమిటి? అవకపోతే నీకీ యిల్లూ, పొలాలూ ఎక్కడివి? మీ తండ్రి యిచ్చిపోయాడా? ఏ ఉద్యోగం చేసి సంపాదించావ్?" అన్నాడు అన్యాయాన్ని ఎదిరిస్తున్నట్లు తెగించి ఒకడుగు ముందుకు వేసి.

"ఏమి చేస్తావా? పాతాళలోకానికి అణిచేస్తాను" బుద్ధి తెప్పిస్తాను" అన్నాడు పంతులు రాక్షసుడిలా అట్టహాసం చేస్తూ.

"ఎవరికి" మెడ ఎత్తి కళ్ళల్లోకి నిర్భయంగా చూశాడు. వెనుక ముందులు చూడ తలచుకోనట్లు.

"ఎవరికా? నీకూ, మీ అమ్మకూ" అతను తన నేమీ చెయ్యలేడు కదా అన్న ధీమాతో పళ్ళు విరుచుకుంటూ అన్నాడు.

"మా అమ్మకుకూడానా?" అని పంతులు మీదికి అల్లుడు విరుచుకపడ్డాడు.

"ఊరుకోరా రాముడూ, మన కర్మం కొద్దీ వాడికా బుద్ధిపుట్టింది. ఊరుకో తండ్రీ" అని కొడుకును కాంతమ్మ వారించబోయింది. రాముడు ఏదో ఆలోచించినట్లు కనపడి వెనుకకు తగ్గాడు. అయినా బోలిగా ఊరుకోదలచనట్లు కుడిచేతితో మామ మెడపట్టుకొని ముందుకు తోశాడు. ఆ ఊపుతో పంతులు బోర్లాపడ్డాడు. కొద్దిగా దెబ్బతగిలి ఉండవచ్చు. అందుకే పేగులు తెగిపోయేటట్లు పెద్దగా అరిచాడు:

"దుర్మార్గుడా, చంపుతావట్రా? తండ్రి చచ్చిన వేళెడు విధవని తెచ్చి పెంచి ఇంత వాణ్ణి చేసింది యీ అనుభవం కోసమే అని తెలిసుంటే ఎప్పుడో నాశనం చేసి వుండే వాణ్ణి."

"నువ్విప్పుడు నన్ను నాశనం చెయ్యకుండా వదిలిపెట్టిందేమిటో చెప్పు?" లెక్క అడుగుతున్నట్లు అడిగాడు మామకళ్ళల్లోకి నిర్లక్ష్యంగానూ, తీక్షణంగానూ చూస్తూ.

కాంతమ్మ ఒకసారి కొడుకువైపు తిరిగి "ఊరుకోరా తండ్రీ" అనీ, ఒకసారి అన్నవైపు తిరిగి "వాడితో ఏమిలే అన్నయ్యా, తెలిసీ తెలియనివాడు" అని బ్రతిమలాడుకొంటోంది. ఎవరూ వినిపించుకోలేదు. చివరకు పంతులు చెల్లెలువైపు తిరిగి "నీవూ తెలిసీ తెలియనిదానివే" అని, రాముడివైపు చూసి "నాతో విరోధం పెట్టుకొన్నవాళ్లు ఎవరూ బాగుపడలేదు. ముందు నీ గతికూడా అంతే చూసుకో," అని శాపంపెట్టి ఉద్రేకంతో ఊగిపోయాడు.

రాముడు ఎడమచేతిని విసనకర్రలా విసురుతూ "ఈ పిల్లి శాపనార్థాలకు ఉట్లు తెగవులే. ఐనా యీ ప్రపంచంలో ఎంతమంది ఎంతమందిని నాశనం చెయ్యటంలేదు. నాశనమయ్యేవాళ్లలో నేనొకణ్ణి. నాశనం చేసినవాళ్లలో నువ్వొకడివి. ఫో, పోవయ్యా, నీ తాటాకు చప్పుళ్లకి భయపడే యింతకాలమూ పడివున్నాము. నీ గౌరవాన్ని నువ్వే చేజేతులా పోగొట్టుకొన్నావు." గడ్డిపోచకంటే హీనంగా తీసిపారేసినట్లు మాటలతో దులిపి వేశాడు.

పంతులుకు యిదంతా కాలబలం అనిపించింది. 'ఒరేయ్' అంటే గజగజలాడే విధవ ఎంతమాటపడితే అంతమాట గడ్డిపోచకు కొరగాకుండా ఝాడించి పారేస్తున్నాడు. వొళ్లుమండింది. కానీ, వాడు వయస్సులో ఉన్నాడు. పైగా మూర్ఖుడు. పిచ్చికూడా రేగింది. అల్లరైతే నలుగురూ చేరుతారు. తాను వాళ్ళకు ఎంత అన్యాయం చేసిందీ లోకానికి తెలియదు. కొంత తెలుసును. తెలిసినా కల్పించుకోడానికి ఎవరికేం అవసరం? "నువ్వు యింత అన్యాయం చెయ్యవచ్చునా వాళ్ళను?" అని అడిగే ధైర్యం ముఖ్యంగా తనముందు ఎవరికీలేదు. ఐనా పదిమందిముందూ యీ అన్యాయాన్ని పడకుండా జాగ్రత్తపడటం అవసరమనుకున్నాడు లౌకికుడైన పంతులు.

ఈ అల్లరికి ఎదురింటి శాస్త్రి అప్పుడే వచ్చాడు. "ఏమిటి పంతులుగారూ?" అంటూ, వ్యాజ్యం విషయంలో సలహా పొందుతున్న పెద్దకాపు రామిరెడ్డి కూడా వస్తున్నాడు.

పంతులు కంఠస్వరం మార్చి చాలా ఓర్పుగా, నెమ్మదిగా మాట్లాడుతూ చెల్లెలి ముఖంలోకి నిదానంగా చూస్తూ సాభినయంగా అన్నాడు:

"ఇదిగో, కాంతా! నాకు అల్లరీ, ఆగం పనికిరాదు. నేను నీ సొమ్ము తిన్నా, నీవు నా సొమ్ము తిన్నా పరాయివాళ్ళం కాదు గదా?" అని రెడ్డివేపు తెలివిగా ఒక నవ్వు విసిరి "ఏం రెడ్డీ, ఏమంటావు?" అన్నాడు.

"ఔను బాబూ, ఆమె చెల్లెలూ, నువ్వు అన్నవూ. ఒక్క పేగులోంచి వచ్చారు."

RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు.

1 సీసా రూ. 11-4-0.

ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్స్, హైదరాబాదు-2.



E-8

★ మనుషులూ: పెద్దమనుషులూ ★

తలగుడ్డ దించి క్రింద కూర్చొని మోకాలుకు తలగుడ్డను తగిల్చి పొడుగాటి పొగాకు కాడను జేబులోంచితీస్తూ అన్నాడు.

పంతులు అందుకొని "ఆ జ్ఞానం వాడికి లేకపోయింది ఇంతవరకు పెంచిపెద్దవాణ్ణి చేశాను వాడికి చదువు సరిగా అబ్బలేదంటే సరస్వతి అందరికీఅంటుతుందా? పూర్వజన్మ సుకృతం ఉండాలి మొదటినుంచీ అను కుంటూవున్నాంకదా నీకూతుర్ని వా కొడుక్కు ఎందుకివ్వలేదంటే—భగవంతుడు వాళ్ళిద్దరికీ కూర్చలేదూ ఇంతకంటే చెప్ప వలసిందేముంది?"

"అవునవును" అని శాస్త్రి బలపరిచాడు

వీళ్ళందరికీ పంతులు చెల్లెల్ని అన్యాయం చేసినట్లు తెలుసు ఎన్నోసార్లు శాంతమ్మ తోనూ, రామునితోనూ రహస్యంగా శాస్త్రి అనివున్నాడు

"పాపం మీరు నమ్ముకున్నందుకు అన్యాయం చేస్తున్నాడు మీరు యిలాగు కళ్లు మూసుకొనివుంటే ఎలాగు? ఇప్పటికే అంతా అయిపోయింది తరువాత విచారపడి ఏంలాభం" అని కానీ ఇవాళ పంతులు ముందు తల ఆడిస్తూ వున్నాడు ఆమెకు అయోమయం అనిపించింది

పంతులు మళ్లీ ప్రారంభించాడు

"ఇక యిప్పుడా నీకొడుకు పెద్దవాడై వాడు వొంట్లో శక్తివుంది సంపాదించ గలడు రెక్కలువచ్చాయి మీా అవసరా లన్నీ తీరాయి

ఇక పెళ్ళిసంగతి—నేను కాకపోతే ఇంకొకడిస్తాడు పిల్లను లోకం గొడ్డు పోలేదు

మేమూ పెద్దవాళ్ళమయిపోయాము చేతి కింద మనవాడొకడు వుంటాడుకదా అను కున్నాను మనస్సులు కలవనప్పుడు వాడు అల్లుడైనా కొడుకైనా తనవాడుకాడు నీ కేమో కొడుకును కాదనలేవు ఇక ఒక్క క్షణమైనా వాడు నాయింట్లో వుండటానికి తగడు కనుక మీరు మీరు తోచినచోటికి వెళ్లిపోయిగా సంపాదించుకుని సుఖంగా ఉండండి"

—ఇంతలో పూజారి ఆచార్యులు కూడా అక్కడికి చేరాడు.

రాముడు ఉద్రేకంతో అనేశాడు: "అయితే ఇంట్లోనుంచికూడా వెళ్ళమంటు న్నావా?"

"అవశ్యం! బాబూ, అవశ్యం వెళ్ళండి బాగుపడండి" అని శాస్త్రి, రెడ్డివైపు చూశాడు—దయచేయమన్నట్లు చేతులు చాపుతూ

ఆచార్యులు పెద్దమనిషి తరహాగా అన్నాడు

"ఎక్కడికి వెళ్ళగలరులెండి పంతులూ" అని శాంతమ్మవైపు చూసి "లోపలికి పొండమ్మా ఏవో కుటుంబకలహాలు వస్తుం టాయి" అన్నాడు

"వీలులేదు ఆచార్లూ శుభమని పిల్ల పెళ్లి తలపెట్టాం రోజూ ఇంటో ఏడుపులూ, పెడబొబ్బలూ నాకు గిట్టవు వాళ్లసంగతి వాళ్లు చూసుకోకతప్పదు"

చల్లనైన, తెల్లని


బ్రిల్‌క్రీమ్ BRYLCREEM

బ్రిల్‌క్రీమ్ వాడి మీ కేశములను ఎక్కువ నిగనిగలాడుచు నలుపుగా ఉంచుకొనండి


★ బ్రిల్‌క్రీమ్‌లోవున్న పరిశుభ్రమైన పేరుకున్న నూనెలు మీ కేశముల సహజ వర్ణదనమును తళతళ మెరుస్తు కనపడేలాగ చేయును

★ శుభ్రమైన తెల్లని బ్రిల్‌క్రీమును ప్రతిరోజు మీ శిరస్సునకు వాడండి ఇది చుండ్రు రాకుండా మీ కేశములను శుభ్రముగ మరియు ఆరోగ్య కరముగా నుంచును.

★ బ్రిల్‌క్రీమ్ కొద్దిగా రాచుకుంటేనే చాలును! అందు వలన పొదుపు చేకూరును నేడే ఒక సీసాను కొని మీకు మీరే నిర్ధారణ పరచుకొండి




ఇతర ఉన్నతి పొందిన వారివలె వినూ మన్కడ్ కూడ బ్రిల్‌క్రీమ్ వాడును



బహు ఉన్నతి పొందిన వారు వాడేది

బ్రిల్‌క్రీమ్

BRL 2968 (Tel.)



యుగయుగాల మగువల సౌందర్యపిపాస (తెలంగాణా దేవాలయ శిల్పం)

—ఫొటో: జి. ఆర్. వర్మ, తాడేపల్లిగూడెం

"ఇదిగో రామయ్యా, మీమామయ్య నీ మంచి కోరకపోతే నిన్నింతవాణ్ణి ఎందుకు చేసాడు? అనొక్కటి ఆలోచించుకో నిన్ను పెంచి పెదవాణ్ణిచేశాడు నీకిప్పుడు రెక్కలు వచ్చినయ్ ఓ జయ్ పరమేశ్వరా! (వాలిక ముంగుకుచాపి, పళ్ళు గిలిస్తూ చిటిక వేశాడు) నేనే పంతుల్ని కాకపోతిని పెపెరెక్కలిరిచికట్టి (కోర మూపు మూస్తూ కొంటెగా) నాసామిరంగా, ఎందుకులే, మజా మాపించేవాణ్ణి" రెడి అన్నాడు

"ఏడిశావ్ లేవోయ్, జె ధ న తీర్వా నువ్వూనూ" నిర్లక్ష్యంగా వెక్కిరిస్తూ అన్నాడు రాముడు

"రామిరెడ్డీ మన కెందుకూ? యిప్పుడు మనం మంచి చెప్పినా చెడ్డ చెప్పినా అవుతుంది నువ్వూరుకో" అన్నాడు పంతులు

"ఊరుకోక నాకెందుకులే బాబూ, వింటే బాగుపడతాడని గానీ లేకపోతే ఎవడెట్లా నాశనమైపోతే నాకేం" కసిగా పళ్ళుకొరుకుతూ అన్నాడు

"ఏం బాగు, నీ మొహంబాగు" కవ్వించినట్లు అన్నాడు రాముడు

రెడ్డి ఉలక లేదు, పలక లేదు

కాంతమ్మకు ఏడుపు తప్ప ఏ ఆలోచనా లేదు

రాముడు తల్లిని చెయ్యి పట్టుకొని "ఆకాస్తమాటా పొమ్మని - అనిపించుకున్నావుగా, రా, యింకెందుకూ" అని లాగాడు

కాంతమ్మ అయోమయంలో పడిపోయి దిక్కు తోచనట్లు ఎక్కడికి పోదామంటావురా? ఎవరున్నారని రామనకు దిక్కు?" అన్నది

"ఎక్కడికో పోదాం రా, నా కోసమేగా నువ్వు బతికివుంది? నేను ఎక్కడికి తీసుకపోతే అక్కడికి రా నువ్వు ఎంతె ఏడ్చినా యిక్కడ ఎవ్వరికీ జాలిలేదుతే నడూ ఎప్పటికైనా ఎవరి కాళ్ళమీద వాళు నిలబడాలి ఇంకో నయం - భగవంతుడు యిప్పటికైనా కళ్ళు తెరిపాడు"

ఇదే మొదలు అతని జీవితంలో తెలివిగా ప్రవర్తించటానికి రాముడు యీ విధంగా ప్రవర్తించగలగటం మామకూ, చూచిన వాళ్ళకూ ఆశ్చర్యాన్ని కలిగించింది రాముడు సంకోచం, భయంవదిలేశాడు కడుపులో నుంటకోదీ నోటకి ఎట్లా వస్తే అట్లా అంతా అనేసున్నాడు ఇదివరకు మామ కళ్ళల్లోకి చూడ్డానికే భయం వేసేది ఇవాళ ఆభయం ఏమైపోయిందో! తాను మామ కళ్ళల్లోకి చూశాడు మామే ఏదో తప్పుచేసిన దొంగలా భయపడుతున్నట్లు కనపడ్డాడు

అమ్మను బ్రతికించుకో లేక పోతానా అన్న మొండి ధైర్యం కలిగింది అతనికి.

★ మనుషులూ: పెద్దమనుషులూ ★

దానితోపాటు నూరు ఏనుగుల బలం మనస్సుకూ, దేహానికీ వచ్చినట్లయింది యీ యింట్లో తమకు ఏనాటికీ స్థానం లేదు ఏనాటికైనా మెడబట్టి గెంటించుకోడానికి బదులు ముందుగానే వెళ్ళడం మంచిదనిపించింది అతని మనస్సుకు.

కాంతమ్మ తన కొడుకు రెక్క పట్టుకొని లాక్కుపోతుంటే కాదనలేకపోయింది.

పెద్ద నిట్టూర్పు విడిచి "సరే వెళ్ళమన్నట్టేనటా అన్నయ్యా?" అని ఏడుస్తూ ఆజ్ఞకోసం ఎదురుచూసింది

"వెళ్ళు, వెళ్ళు, నీకేం? కొడుకు సంపాదించి పెట్టే వాడుండగా" చెప్పి పొడిచి వెక్కిరింపుగా చూశాడు

"సంపాదించి పెట్టనీ, పెట్టకపోనీ— నీకు కావలసిందల్లా మమ్మల్ని వొదిలించుకోవడమేగా" అని రాముడు ఒరలో నుంచి కత్తి దూసినట్లుగా అన్నాడు

"ఒంట్లో కండవుందని మిడిసిపాటు పనకోకురా అల్లుడా" బుగ్గి అయిపొమ్మన్నట్లు చూశాడు

"తలలు మార్చే తెలివి వుంది గదా నాకేం అనుకోవద్దు ఏనాటికయినా రోజులు మారక పోవులే మామయ్యా" అని దీర్ఘం తీస్తూ కసి తీర్చుకున్నాడు బదులుకు బదులుగా

"రెండో చీరా నీళ్లు తాగే చెంబైనా తెచ్చుకోనీరా" అంది తల్లి కొడుకుతో.

"ఇక అతనియింట్లో అడుగుపెట్టడానికి లేదు తాత తండ్రులిచ్చిన ఆస్తిపాస్తులే పోగా, పాత చీరా, సొట్ట చెంబూ రక్షిస్తాయా? వుంచుకోనీయి, అన్నిటితో పాటు" అని గదిమాడు.

పంతులు గంభీర మౌనం వహించాడు. ఆచార్యులు, శాస్త్రి తటస్థులుగా మొహాలు వేలాడ వేశారు. అకారణశత్రువైన రెడ్డి "అంతే కావాలి" అన్న మొహం పెట్టి చుట్టకు నిప్పు ముట్టించాడు.

తల్లీ, కొడుకూ ఏమీ ఆలోచనలు లేకుండా దుఃఖమూ, మొండి ధైర్యమూ నిండిన మనస్సులతో పంతులు యింటి సింహద్వారం వైపు వీపు తిప్పి ముందుకు సాగిపోతున్నారు

"తిన్నన్ని రోజులు తిని కండలు పెంచుకొని సంపాదించుకొనే శక్తి వచ్చేటప్పటికి మమ్మల్ని కాదని వెళ్లుతున్నారు ఈదిక్కుమాలిన వాళ్ళకు చేసిచేసి నా రెక్కలు ముక్కలైనై" వికారంగా పళ్లు కొరుకుతూ మెటికలు విరుస్తూ, వినపడవలెనని పంతులు భార్య అన్నమాటలు గాలిలో తేలి వెళ్ళి కాంతమ్మకు వినిపించినయ్

"నీవు మాకు చేశావా? మేము నీకు చేశామంటే పాపిష్టి దానా? నా జీవితాన్నంతా మీకూ, మీకోసం వచ్చినవాళ్లకూ వండి వార్చడం లోనే ధారపోశానుగదే నాకొడుకు యింతప్పటినుంచీ మీగొడ్డు గోదకూ, మీరు చెప్పిన అడ్డమైన చాకిరిచేసి మీరు పెట్టిన తిండి మీకే ధారపోశాడు కదే. ఆమాట అంటానికి నీకు నోరు ఎట్లా వచ్చిందే" అని వెళ్లుతూనే వెనక్కు తిరక్కుండానే అన్నది

ఆ మాటలు కూడా గాలిలో తేలివచ్చి పంతులుకూ, పంతులు భార్యకూ వినిపించాయి

ఆ తల్లీ, కొడుకూ పక్షులలే విశాలప్రపంచంలోకి వెళ్లడం ఎవరికైనా జాలినీ, విచారాన్నీ కలిగించక పోవు—ఎవరికో ప్రత్యేక క్రూర స్వభావం కలవాళ్లకి తప్ప

పంతులు ఎడమ అరచేతిలో వేసుకొన్న పొడుమును కుడిచేతి రెండు వేళ్లతో పట్టు పడుతూ "ఎక్కడికి వెళ్తారో చూదాం" అన్నాడు తృప్తి పొందిన మనస్సుతోనూ, కుతూహలంతోనూ.

"ఆళ్లె మొఖం ఎక్కడికెళ్తారు బాబూ? మళ్ళీ ఎల్లుండి యీ వేళకు యేడుసుకుంటూ వచ్చి నీ పాదాలమీద పడకపోతే నా మీసం తీయించుకుంటా"నని ప్రతిజ్ఞ చేశాడు రెడ్డి మీసాన్ని మెలిపడుతూ

ఆచార్యులు అన్నాడు "రాముడు చాలా మూర్ఖుడే సే—మెత్తగా వుంటే వేసేవా అనుకున్నాను"

శాస్త్రి అన్నాడు "కాంతమ్మకూడా మారిపోయిందే!"

"అంతా మారిపోతారు బాబూ, వొంటికి కండ పడితేసరి అందరూ మారేవాళ్లే మనం తప్ప గడ్డి మొలుస్తూనే ఉంటుంది మేసే గుర్రాలే పోతాయి" పంతులు వేదాంతి చెప్పినట్లు చెప్పాడు.

"మా బాగా చెప్పారు బాబూ మీరు ఏది చెప్పినా వేదం లో ముక్కలే నండి బాబూ ఇంటికాడ మా కోడలూ, నేనూ మీ బోధలే అనుకుంటుంటాము బాబూ"

"ఇది పిదపకాలం రామిరెడ్డీ పెద్దా చిన్నా, కొద్దీ గొప్పా, హెచ్చూ తగ్గూ, మిట్టాపల్లం అన్నీ నశిస్తున్నాయి ఇంకా ఏదైనా కొద్దీ గొప్పా వున్నదంటే మనవంటి వాళ్ళతో ఆదిపోయి ఏకచదరం అవుతుంది"

"అవును బాబూ, అప్పటికిగాని పాపం పండదు"

* * *

నాలుగేండ్లయింది రాముడుగానీ, కాంతమ్మగానీ ఆ గ్రామానికి తిరిగిరాలేదు

వాళ్లు విజయవాడలో వున్నటు తెలిసింది దక్షిణామూర్తిగారి వకీలింట్లో కాంతమ్మ వంటకు కుదిరింది ఆయన దగ్గరే రాముడు వకీలుగుమాస్తాగా చేరాడు

ప్లీడరుగారు పట్టుబట్టి రాముడిచేత పోయిన సంవత్సరం మెట్రిక్ పరీక్షకు చదివించారని గ్రామంలో తెలిసింది

* * *

రాముడు మెట్రిక్ ఫస్టుక్లాసులో ప్యాసయ్యాడనీ, ప్లీడరుగారు రాముణ్ణి కాలేజీలో చేర్పించారనీ తాజావార్త

ప్లీడరుగారికి తన చెల్లెలి కూతుర్ని కొద్దిపాటి ఆస్తితోపాటుయిచ్చి రాముడికి పెళ్ళి కూడా చెయ్యాలని వుద్దేశ్యంవుందట లోపల

* * *

కానీ, పెద్దకాపు రామిరెడ్డి బుర్రమీసం మాత్రం ఎప్పటిలాగే గంభీరంగానే ఉంది పంతులు పెద్దమనిషిగానే ఉన్నాడు. ★



గుండె
దగ్గు
శమనమునకు
పెప్సను
సేవించుడు

దగ్గులు, జలుబులు, గొంతు నొప్పులు, రొమ్ము పడిసెములు, ఇన్ఫ్లుయంజ ప్రమాదకరములు, పెప్సతో వీటినన్నిటిని తొలగించి వేయుడు పెప్సలోని శమనకర ఔషధ సారములు, త్వరగా దగ్గును అపును, మంటతో గూడిన వాపును రహితమొనర్చును, ప్రమాదకర క్రిములను చంపుచు ఊపిరి తిత్తులను గొంతును శమనపరచును. డాక్టర్లు పెప్సను శిఫారసు చేసియున్నారు. పిన్నలు పెద్దలు కూడ సేవించవచ్చును, ఇందు హానికర ఓషధులు లేవు.



PEPS
పెప్స
గొంతు మరియు గుండెం అంటువిరోధక బిళ్లలు

FPY-42-TEL

సోల ఏజంట్లు దాదా & కంపెని,
86, నైనప్పనాయక్ వీధి మద్రాసు-1.


సావిత్రి
ఎల్లప్పుడూ
లక్స్
టాయిలెట్
సబ్బును వాడుచున్నది
"శుద్ధమైన సబ్బు మాత్రమే
ఎంతో తెల్లగా నుండును."
అని ఆమె చెప్పుచున్నది
లక్స్ టాయిలెట్ సబ్బు పూర్తిగా శుద్ధమైనది. దాని పొంచంటి తెలుపు దాని శుద్ధతను తెలుపునట్టి బాహ్య చిహ్నము. ఈ శుద్ధమైన, తెల్లని, సబ్బును మీరే వాడి చూడుడు. దానియొక్క మీగడవంటి పరిమళమైన నురగ మీ చర్మమును ఎట్లు కాపాడునో... మరియు దానిని ఎట్లు సుందరముగా . నొనర్చునో మీరు అతి త్వరగా చూచెదరు : శరీరమంతటి మనో హారత్వము కొరకు, పొదుపైన పెద్దసైజును ఉపయోగించుడు.
LUX
TOILET SOAP
సినీమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు

శ్రుతిమించిన రాగం

పాత్రలు:

కామయ్య- మధ్యతరగతి కుటుంబీకుడు.
శాంచారమ్మ- కామయ్య భార్య.
మోహనరావు- కామయ్య కుమారుడు.
సుశీల- మోహనరావు భార్య.
నరసింహం- సుశీల అన్నయ్య.
శారద- మోహనరావు కూతురు.

కాలము: ఉదయం 7 గం॥లు మొదలు మధ్యాహ్నం 2 గం॥ల వరకు.

[మధ్యతరగతికి చెందిన ఒక పెంకుటింట్లో వరండా, ఆ వరండాకి ఎడమవైపున వంటింటిలోకి మార్గం. కుడివైపున వీధిలోకి మార్గం ఆ వరండాలో ఒక పొడవైన బల్ల, ఒకపాత కుర్చీ ఉంటాయి. శారద కుర్చీలో కూర్చుని రెండవఎక్కం గడగడా చదువుతూ ఉంటుంది. శాంచారమ్మ బియ్యంచేటతో వంటింట్లోంచి వరండాలోకి విసురుగా ప్రవేశించి, బల్లమీద కూర్చుని, బియ్యంలో బెడ్డలేరుతూ వుంటుంది.]

శారద: (ఎక్కాలు చదవడం ఆపి) నాయనమ్మా! కళ్ళజోడు పెట్టుకుంటే బియ్యంలో బెడ్డలు బాగా కనబడతాయ్!

శాంచారమ్మ: నాకింకా ఆ రాత రాలేదు. చీకట్లో సైతం సూదిలోకి దారం ఎక్కిస్తా!

శారద: అవిగో! అవిగో! బెడ్డలనుకుని బియ్యంగింజలే పడేసేస్తున్నావ్!

శాంచా: నోరు మూసుకోవే, ముద్దుపీనుగా! నీ చదువు గొడవ చూసుకోక, ఇవన్నీ ఎందుకు నీకు?

(చేతిలో సోలపుచ్చుకుని సుశీల ప్రవేశించి).

సుశీల: అన్ని గొడవలూ నీకేకావాలి, ముద్దుపిల్లా! బళ్ళోకి వేళవుతోంది. పాఠం వచ్చేట్లా చదువుకో!

(శారద తెల్లబోయి తల్లికేసిమూస్తూ, 'నాకెందుకులే' అన్నట్లు మళ్ళీ ఎక్కంవల్లెవేస్తూవుంటుంది)

శాంచా: అబ్బో! ఎంత నంగనాచివే! అప్పుడే గొలుసులు తెంచుకు వచ్చిపడ్డావు! నీ కూతుర్నేమీ అనలేదులే!

సుశీల: పెద్దవారు మీరన్నా తప్పలేదు... ఈ వేళ ఎన్ని బియ్యం పొయ్యమంటా రత్తయ్యా?

"ఫ ఐ శ్రీ".

శాంచా: నీకు రోజూ కాత్తే!

సుశీ: అదికాదు. మీ కీ రోజున శుక్రవారం కదా! అందుకని అడిగాను.

శాంచా: నే నుండలేనమ్మా మాయదారి వారాలు! ప్రాణం కడంటుతోంది. మూడు సోలలు పొయ్యి! రాత్రి మళ్ళీ వండుదువుగాని.

సుశీ: అలాగే! (వంటింట్లోకి వెళ్ళిపోతుంది.)

శారద: (పాఠం గట్టిగా చదవడం మొదలెడుతుంది.)

"కలవారి కోడలు కలికి కామాక్షి
కడవలో పప్పోసి కడుగుచుండగను...
ఇంతలో ఏతెంచె ఆమె పెద్దన్న!
కాళ్ళకు నీళ్ళిచ్చి కన్నీళ్ళు నింపె...
"ఎందుకు కన్నీరు? ఏమి కష్టంబు?
తుడుచుకో చెల్లెలా!
ముడుచుకో కురులు"..."

(వీధి గుమ్మందగ్గర రిక్షా మువ్వమోగుతుంది. శారద వీధిలోకి పరుగెత్తి గంతులేస్తూ తిరిగివస్తూ...)

శారద: అమ్మా! అమ్మా! మామయ్యొచ్చాడేవ్!!

శాంచా: ఓహో! ఒకు పరవశమైపోతోంది పిల్లకి! ఎవరేనా వస్తే కిందామీదా మన్నదు...

(ఇంతలో నరసింహం ప్రవేశిస్తాడు, పంచీ, చొక్కా, పైమీద కండువా, చేతిలో గొడుగు...)

నరసింహం: ఏమండత్తయ్యగారూ! కులాసాగా ఉన్నారా?

శాంచా: ఆ ఏదో అల్లాగే ఉన్నాం. (కుర్చీ చూపించి) అల్లా కూర్చో అమ్మా నాన్నా బాగున్నారా?... ఈమధ్య బొత్తిగా రావడమే మానేశారు... (శారదవైపు ఉరిమి చూసి) దీపస్తంభంలా అల్లా నుంచుంటావేం? కాళ్ళు కడుక్కుందుకు నీళ్లు పట్టుకురా! (శారద కదలదు.)

నర: పట్టుకొస్తుంది లెండి! అమ్మాయ్! అమ్మ లేదేమిటింట్లో?

శార: ఉంది! దొడ్లో పచ్చడి రుబ్బుతోంది.

(నరసింహం లేచి గోడదగ్గర కెళ్ళి గొడుగు తగిలించి మళ్ళీ వచ్చి కుర్చీలో కూర్చుంటాడు. శారద శాంచారమ్మ వైపు చూస్తూ బిక్కుబిక్కుమంటూ గోడకి జేర్లబడి నుంచుంటుంది)

శాంచా: సుశీ లేదో పని తొందరలో వుందనుకుంటా!... మీవూరి విశేషాలేమిటి?

నర: మా అమ్మ కీమధ్య ఒంట్లో సుస్తీగా ఉందండి. మా చెల్లాయికోసం చాలా బెంగ పెట్టుకుంది.

శాంచా: (తెచ్చి పెట్టుకున్న కంగారుతో) ఆ అల్లాగా! (తేల్చివేస్తూ) పా... పం...

నర: సుశీలని పంపమని నాలుగైదుసార్లు కబురుపంపినా మీరు పంపకపోయేసరికి నేనే రావలసి వచ్చింది.

శాంచా: మాకేమైనా సరదా యేమిటి పంపకపోవడం? నా ఒంట్లో శక్తి సన్నగిల్లింది
అది ఇక్కడ లేకపోతే ఒక్కక్షణం సాగదు సంసారం.

నర: కాస్త ఎదటివాళ్ళ విషయం కూడా

END GREY HAIR
(GOVT REGD).
రంగులనుచూచి మోసపోవద్దు. అది తాత్కాలికము మా సువాసన "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60 సం॥ల వయస్సువరకు వెండ్రుకలను నల్లగా వుంచును. ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును. ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు. "జ్ఞాపక శక్తి"ని కంటిచూపును వృద్ధిచేయును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0; 3 సీసాలు రు. 12-0-0 సగము నెరసివుంటే ఒక సీసా రు. 6-0-0. 3 సీసాలు రు. 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు. 7/-లు 3 సీసాలు రు. 18/- లు.
Guarantee Supplied on Special request.
GENERAL LABORATORIES,
(P. W) P. O. Rajdhanwar (H. Bhag).

గమనించాలండి! శారద పురిటికి రావడమే రావడం! మళ్ళీ ఈ ఐదేళ్లలోగా ఒక్క సారికూడా పంపలేదు సుశీలని. మా అమ్మ ఎంతో బెంగ పెట్టుకుని మంచమెక్కింది.

నాంచా: పదిరోజులకీ పదిహేను రోజులకీ నువ్వు వస్తూనే ఉన్నావుగా!

నర: ఆ(ఏం రావడం లెండి! ఏ విత్తనాలు కొనుక్కిందుకో, ఏ అమ్మోనియా కొనుక్కిందుకో ఈ వూరు వస్తున్నాను; వచ్చినప్పుడల్లా ఒకసారి ముఖం చూపెడితే ఏమయినట్టు?

నాంచా: (బల్లమీదనుండి లేచి) సరే నాయనా! నా పెత్తనమేమీ లేదు కొంపలో! మీ బావ ఊళ్లో లేడు. ఆయన పొలం వెళ్ళారు. వచ్చాక ఆయన్నడిగి తీసుకెళ్లు. నా అభ్యంతరమేమీ లేదు. (వంటింటివైపు గుండకులు లేసి ఏమే! గంటైంది మీ అన్నయ్యొచ్చి...రావడానికే తీరుబడి లేదా? నాకేదో పెద్దపని ఒరగబెడుతున్నట్టు...... నేను కొలవకెడుతున్నాను. [బడిగంట గణగణా మోగుతుంది.] ఏమే శారదా! నువ్వింకా బళ్లో కెళ్లేవేం? మామయ్యని చూసేటప్పటికి కళ్లు నెత్తిమీద కెళ్లాయా? పోవేం!

శార: వెడుతున్నా...(పుస్తకాలు సంచీలో పెట్టుకుని మెల్లిగా వెళిపోతుంది.)

నర: తొందరగా వచ్చెయ్ శారదా! మా వూరు వెడదాం.

[నాంచారమ్మ బియ్యం చేటతో వంటింట్లోకివెళ్లి, బిందెతో మళ్ళీ ప్రవేశించి వీధి గుమ్మంవైపు వడుస్తూ నరసింహంతో.]

నాంచా: ఏమోయ్! నువ్వీపూటవుండి పో. ఆయన పొలంలో గట్టులంక లేయిస్తున్నారు. మధ్యాహ్నంకాని రారు...లేక పోతే నాలుగురోజులు పోయిన తర్వాత వచ్చినా సరే!

నర: ఆయన వొచ్చేవరకూ ఉంటాను.

[నాంచారమ్మ బిందెతో వీధిలోకి వెళ్ళి పోతుంది.]

సుశీల: (చేతిలో నీళ్ల చెంబుతో ప్రవేశించి) ఏరా! అన్నయ్యా! అమ్మ కెల్లావుంది?

నర: ప్రస్తుతం ఎక్కువగానే ఉంది. నిన్ను చూడాలని పలవరిస్తోంది. అందుకే ఎన్ని పనులున్నా నేనే బయల్దేరి వచ్చాను.

సుశీ: కాళ్లు కడుక్కో...(నీళ్లు అందిస్తుంది.)

[నరసింహం నీళ్లందుకుని వీధిగుమ్మం వైపు వెళ్లి కాళ్లు కడుక్కుని, తిరిగి ప్రవేశిస్తాడు. సుశీల తువ్వాలందిస్తుంది. కాళ్లు తుడుచుకుని, మళ్లీ కుర్చీలో కూర్చుంటాడు.[

కుటుంబానికి అనుకూలమైన ప్యాకెట్‌లో నున్న

'అనాసిన్'

కొనండి.



ప్రతి పర్యాయము 32 మాత్రల 'అనాసిన్' ప్యాకెట్ కొనుటవల్ల మీరు 4 అణాలను ఆదా చేసుకొనెదరు. ఈ ప్యాకెట్, ఎల్లప్పుడు చేతిలో సిద్ధంగా 'అనాసిన్'ను ఉంచుకొనగోరు కుటుంబముల కొరకు ప్రత్యేకంగా ఉద్దేశించబడినది. ఎందుకంటే ఇది బాధనుండి శీఘ్రవిముక్తికి 4 మందులను కలిగియున్నది.

1. క్వినైన్: అధికశక్తి నిచ్చు ఔషధమని మరియు జ్వరనివారిణి యని ప్రఖ్యాతి గాంచిన ఔషధసమ్మేళనం. జ్వరాన్ని తగ్గించడంలో సాటిలేనిది.
2. కఫీన్: బలహీనానికి మరియు చిక్కిపోయినందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.
3. ఫినాసిన్: తీవ్రమైన బాధా నివారిణి మరియు జ్వర నివారిణి యని ఖ్యాతి చెందినది.
4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్: ఇది తలనొప్పి, మరియు అలాటి వివిధ బాధలను పోగొట్టుటకు ఉపయోగపడుచున్నది.

'అనాసిన్' లోని యీ నాలుగు మందులు, బాధ, తలనొప్పి, జలుబు, పన్ను నొప్పి మరియు కండరాల నొప్పులనుండి శీఘ్రంగా సురక్షితమైన మరియు దీర్ఘమైన విముక్తిని కలిగించుటకు వరముల ముఖ్య స్థానములందు తీవ్రమైన మిశ్రమ చర్యను జరుపును.'

'అనాసిన్' 2 మాత్రల ప్యాకెట్లలో కూడ దొరకును.

ఎల్లప్పుడును అనాసిన్ బిళ్లలే కావలెననికోరండి

A. 43

★ శ్రుతిమించిన రాగం ★

సుశీ: అమ్మకి గట్టిమందు లేవేనా ఇప్పించలేక పోయావా?

నర: ఊళ్ళో ఆచార్యులుగారే చూస్తున్నారు. పైగా పట్నం తీసుకెడదామంటే చేతిలో చిల్లుకానీ లేదు.

సుశీ: డబ్బు లేదంటే ఎల్లాగ? అప్పో సొప్పో చేసి తీసుకెళ్ళాలికాని. మనిషికంటా ఎక్కువేమిటి వెధవ డబ్బు!

నర: ఇప్పటికే తల మునిగేనంత అప్పుంది! ఈ వూళ్ళో మార్వాడీ చంద్రలాల్ వద్ద నాలుగువేలు తెచ్చాను. ఇల్లు కరణంగారికి తనఖా వ్రాశాను. (నిస్పృహగా)... ఏమిటో...ఎన్నాళ్ళయినా గోచీతోకలాగే ఉంది నా వ్యవసాయం...అయినా ఇంగ్లీషు వైద్యంలో ఏముందమ్మాయ్! రంగునీళ్ళు— సూదిపోట్లు!

సుశీ: ఏ రంగునీళ్ళయినా నిమిషాలమీద తగుతుంది.

నర: ఎంత తొందరగా తగ్గుతుందో అంత తొందరగానూ తిరిగి వస్తుంది. ఆయుర్వేద వైద్యంలో, రోగం హారతి కర్పూరంలా హరించుకుపోతుంది. తగ్గినరోగం మళ్ళీ రాదు.

సుశీ: నువ్వెప్పుడు చెప్పినా యిల్లాగే చెప్తావు! (కొద్దిగా నవ్వుతుంది)...వదిన కులాసాగా ఉందా?

నర: ఆఁ ... మొన్నే తీసుకెళ్ళారు పుట్టింటారొచ్చి.

సుశీ: నా మతిమండ! (నవ్వుతూ) మరిచిపోయాను. తొలికాన్పు కదూ! పుట్టింటి దగ్గరే చేసుకోవాలి.

నర: అవునుకాని చెల్లాయ్! మెళ్ళో గొలుసేది? అల్లా చిక్కిపోయావేమిటి?


సుశీ: ఆఁ! ఎప్పుడూ యిల్లాగే ఉన్నాను. ఒకప్పుడు పెద్ద లావుగా ఉన్నానేమిటి?

నర: గొలుసేం చేశావో చెప్పవేం?

సుశీ: మొన్న మీ బావ తీసుకున్నారు

నర: బావ ఇంకా ఎన్నాళ్ళు చదువుతాడే? (నవ్వుతూ) శారదతో కూడా కలిసి చదువుతాడా?

సుశీ: ఎం. ఎ. చదువుతున్నారట కదూ! ఈ సంవత్సరంతో అయిపోతుందిట. పరీక్షకి డబ్బుకట్టాలని, సమయానికి డబ్బు లేకపోతే గొలుసు అమ్మేశారు.



నర: నీదగ్గర లాక్కున్నాడా? లేక...

సుశీ: అహఁ... నేనే యిచ్చాను. చదువుకంటా ఎక్కువేమిటి వస్తువులు? ఉద్యోగం దొరికితే మళ్ళీ చేయించుకోవచ్చు లక్ష వస్తువులు! (బల్లమీద కూర్చుంటుంది.)

నర: బావ నింత వెనకేసుకొస్తున్నదానవు ఒక్కసారి అడిగి మనవూరు రాలేకపోయావేమిటి ఈ ఆరేళ్ళలోనూ?

సుశీ: ఆయనిష్టమేముంది? తండ్రి ఎంత చెపితే అంత! పైగా మీరు కబురుచేసినప్పుడల్లా ఆయన మద్రాసులోనే ఉంటేవారు. ఇక్కడేమో మామగారు, ససేమిరా, పంపించేవారు కాదు. నాకుమాత్రం రావాలనిలేదా? ఏం చేస్తాను...(కళ్ళ వెంట బొటబొటా నీళ్ళు కారుస్తుంది.)

నర: ఎందుకమ్మా కన్నీళ్ళు? దిగులుపడకు. ఈరోజు ఏమైనాసరే నిన్ను తీసుకెడతాను. ఎవరడ్డంవస్తారో చూస్తా. అయినా నీ మామగారికి అంత మొండితన మేమిటి?

సుశీ: నాలుగేళ్ళ క్రితం ఆయన్ని నాన్న అనరానిమాట లనడమేకాక కొట్టబోయాట్ట.

నర: ఓహో! ఆ తగువా! నాన్న కొట్టే అంతటితో ఆగాడు నేనా సమయంలో వుంటే పొడిచి పారేద్దును! వెధవ్యవహారాలూ వీడూ. ప్రపంచంలో ఏ మామగారైనా కోడల్ని చెయిచేసుకుంటాడా? మొగుడెంత అప్రయోజకుడైనా, ఏ ఆడదీ సహించదు.

సుశీ: (గొంతు తగ్గించి) గట్టిగా కేకలెట్టకు. ఇరుగుపొరుగువారు వినిపోతారు.

నర: ఆఁ! నీ మామగారి సంగతి తెలియనివాళ్ళెవరులే!

సుశీ: ఎప్పుడూ ఆయన మద్రాసులో ఉండడం, ఏ సెలవలకో వస్తూండడం, నేనెప్పుడూ యీ కొంపలోనే పడివుండడం... (కంఠం వణుకుతుంది)...అత్తగారు కోరం టెక్కం పెడితే పడ్డాను. మామగారు తిడితే పడ్డాను, కొడితే పడ్డాను. చివరికి.... ఛీ ఛీ! వెధవ బ్రతుకు....(పమిట అడ్డుపెట్టుకుని వెక్కి వెక్కి ఏడుస్తూ)...ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటా నా అన్నయ్యా!

నర: (ఖంగారుగా) ఏమిటి చెల్లాయ్! ఏం జరిగింది? ఈ ముసల్ది మళ్ళీ చెయ్యి చేసుకున్నాడా? వెధవ!

సుశీ: (ఏడుపు కాస్త తగ్గించి, ధైర్యం తెచ్చుకుని) లేదు...ఏంచెప్పనూ!...నా బ్రతుకు పనికిమాలిన బ్రతుకైపోయింది...

మొన్న రాత్రి అత్తగారు గుళ్ళో పురాణం వినడానికెళ్ళారు. రాత్రి 9 గంటలయ్యేసరికి మామగారు పొలాన్నుంచి వచ్చారు. రోజూలాగే వేణ్ణీళ్ళు కాచి యిచ్చాను. ఏదో వింతగా మాట్లాడ్డం మొదలెట్టాడు. దౌర్భాగ్యుడు...తిట్టకూడదు కాని...అటువంటి మూర్ఖుణ్ని తిట్టినా ఫరవాలేదులే!....అన్నం పెట్టాను...తిన్నాడు ... అన్నం తింటూన్నంతసేపూ నావంక అదోలా చూస్తూ నామీద చాలా ఆప్యాయం ఉన్నట్లు మాట్లాడ్డం మొదలెట్టాడు. 'రోజూ సాదం చేవావు ఈరోజు ఏమిటిలా...' మాట్లాడుతున్నాడనుకున్నాను...గదిలో పక్క వేసి తిరిగి వస్తూంటే వెనకాలే వచ్చి చెయ్యి పట్టుకున్నాడు...వెధవ!...ఒక్కసారి విదిలించుకుని పెద్ద గావుకేక పెట్టాను...

నర: (ముఖంలో ఆశ్చర్యం, కోపం పెనవేసుకుంటాయి. అమాంతం కుర్చీలోంచి లేచి) ఛీఛీ! అప్రాచ్యుడు! రానీ, పొడిచిపారేస్తా వెధవని! (ఉద్రేకంతో అటూ ఇటూ పచారు చేస్తూంటాడు)

సుశీ: పోనిద్దూ...ఎవరి పాపాన వాళ్ళే పోతారు...నా కేక వినగానే [illegible] అత్తగారు ఏమిటేమిటంటూ లోపలికి వచ్చింది. చెబుదామని నాలిక చివరిదాకా వచ్చింది. కాని చెప్పలేదు. "ఏం లేదు. తలుపు సందున చేయి పడి నలిగింది!" అన్నాను.

నర: ఎవర్నంటే ఏముంది? బావకి బుద్ధిలేదు. ఇంతకీ బావకీ విషయం తెలుసా? తెలుసుంటే కూడా ఊరుకున్నాడా?

సుశీ: లేదు. తెలియదు తెలిస్తే ఎల్లా ఊరుకుంటారు?

నర: ఎందుకూరుకోడూ? (హేళనగా) పాపం పితృభక్తి! శ్రుతి మించినా తెలుసుకోవడం లేదు.

సుశీ: నిన్ననే శారదచేత రహస్యంగా కవరు తెప్పించి, జరిగినదంతా పూసగ్రుచ్చినట్లు వ్రాశాను. వెంటనే రాకపోతే నేను కనబడననికూడా వ్రాశా...ఈ వేళ రావాలి మరి...

నర: బావ ఉపేక్షవల్లే ఇంత వరకూ వచ్చింది.

సుశీ: ఆయనికి మాత్రం ఏం తెలుస్తుంది? ఏదో తల్లి దండ్రీ అనుకున్నారు కాని, ఇంతటి విషసర్పాలని తెలియదుగా!

నర: (వాచీ చూసుకుని) 11 గంటలైంది ఇంకొక గంటలో వస్తుంది బండి. వస్తే ఆ బండిలో రావాలి బావ...ఆ కొమయ్య వెధవ ఇంకా పొలాన్నుంచి తగలడ్డేం? ఆ వెధవని నేనడగను! నువ్వు లేచి బట్టలు సర్దుకో! వెళ్ళిపోదాం ఎవరడ్డం వస్తాడో చూస్తా!

సుశీ: ఎందుకు? అనవసరంగా తగువు పెట్టుకోకు. ఏ కైని నిప్పంటే ఆ కట్టే కాలుతుంది

నర: అవసరమో, అనవసరమో, నువ్వు ముందు బట్టలు సర్దుకో!

సుశీ: ఆ విషయం జరిగినప్పటినుంచీ మరీ మండిపడుతున్నాడు నామీద. రోజూ

జానిమీద కారాలూ మిరియాలూ నూరుతూనే ఉంటాడు. ఇక అత్తగారి వరస సరేసరి! ఈ వేళ పొద్దున్న నా ఖర్మంకాలి, కాను మీద కాకులు మెతుకులు పోశానయ్! మావ గారిది చూసి మండిపడి, "నేను పొలాన్నుంచి తిరిగి వచ్చేసరికి కాకుబిందె తెల్లగ తోముకపోతే గుండెల్లో గునపం దిగేస్తా, జాగర్త!" అన్నాడు.

నర : (కోపంగా) మొనగాడు బయల్దేరాడు. నిలువునా కప్పెడతా, రానీ దవడ వెధవని! (నిస్పృహగా) ఈ విషయం నాకెప్పుడూ కబురు చెయ్యలేదేం చెల్లాయ్!

సుశీ : ఏమని కబురు చెయ్యమంటావ్! ఇదంతా నా ఖర్మ! ఈ ఆడజన్మ యింతే! గుట్టుగా ఏ ఉరిపోసుకునో చావడం తప్ప వేరే మార్గం లేదు.

నర : చేత కాకపోతే సరి. చావడమెందుకు? చచ్చి ఎవర్ని సాధిస్తాం? బతికుండి ఇటువంటి వెధవల అంతు కనుక్కోవాలి...

సుశీ : వీధిలో జోళ్ళ చప్పుడవుతోంది. వస్తున్నారు కాబోలు.

నర : వాడొస్తే ఎంత? దస్తే ఎంత? ఎవరికి లెక్క!

సుశీ : నువ్వనవసరంగా తొందర పడకన్నయ్యా! నా సంసారంలో నీళ్లుపోసిన వాడవుతావు!

నర : సరేలే! నువ్వు తొందరగా బయల్దేరు. వెడదాం.

[పచార్లు చేస్తున్న నరసింహం కుర్చీలో కూర్చుంటాడు. ఖల్లమీద కూర్చున్న సుశీల లేచి వంటింటివైపుగా జరుగుతుంది. మెడ మీద గునపం వేసుకుని, చేతిలో పాల చెంబు పుచ్చుకుని, వీధిగుమ్మం ద్వారా కామయ్య ప్రవేశిస్తాడు. నరసింహాన్ని చూడనట్లుగా, గడ్డపార వరాండాలో ఓ మూల పెట్టి, వంటింటి గుమ్మం దగ్గరకు వెళ్లి...]

కామయ్య : ఏమేవ్!

సుశీ : అత్తగారు ఇంట్లో లేరండి.

కామ : ఎక్కడికి వెళ్ళింది!

సుశీ : కాలవకి.

కామ : ఈ పాలు లోపల పెట్టు.

[కామయ్య పాలచెంబు క్రింద పెడతాడు. సుశీల పాలచెంబు తీసుకుని వంటింటిలో పెట్టి తిరిగి వస్తుంది. వీధి గుమ్మములోంచి, భుజంమీద సంచీతో శారద పరుగెత్తుకుంటూ వచ్చి కామయ్యని సమీపిస్తూ...]

శారద : తాతయ్యా! తాతయ్యా! నేనూ అమ్మా కలిసి మావయ్య గారింటికి వెడుతున్నాం, ఇంచక్కా...(గొంతు లేస్తూంది)

కామ : (చిరాగ్గా) వీల్లేదు. ఎవరు తీసుకెడతారో చూస్తా!

నర : (గట్టిగా) కామయ్యా! నేను తీసుకెడతా(నా! ఎవడడ్డం వస్తాడో చూస్తా!

[శారద బిక్కమొగం వేసుకుని తల్లిదగ్గర కెళ్ళిపోతుంది.]

నర : చెల్లాయ్! బట్టలు సర్దుకో, బండి తీసుకొస్తా! శారదా! నీ గౌను లెక్కడున్నాయో చూసుకో అమ్మా!

కామ : (నరసింహం మాటలు వినిపించుకోకుండా, సుశీలవైపు కళ్లెర్రజేసి చూస్తూ) కాకుబిందు తోమేవా?

సుశీ : లేదు.

కామ : ఏం?

నర : [కుర్చీలోంచి లేచి కండువా నడ్డికి బిగిస్తూ] కళ్లు నెత్తికెక్కాయి!

కామ : ఎవరికి?

నర : నీకేరా దవడపీనుగా!

కామ : నోరు జాగర్తగా వాడుకో! ఎవరితో మాట్లాడుతున్నావో తెలుసా?

సుశీల : నువ్వూరుకో అన్నయ్యా!

నర : (వినిపించుకోకుండా) — తెలుసు(నా! పశువుతోటి మాట్లాడుతున్నా. వెధవా! ఇంకా వాగుతా వేరా సిగ్గులేకుండా!

కామ : ఏం చేస్తా వేమిటి?

నర : పొడుస్తాను ... [మీదికెళ్ళి ఒక్క తోపు తోస్తాడు. కామయ్య ఖల్లమీద పడిపోతాడు. శారద కెవ్వున ఏడుస్తూ తల్లిని కౌగలించుకుంటుంది. సుశీల ఖంగారు పడుతూ వుంటుంది.]

కామయ్య : [మెల్లిగా లేచి వెనక్కి జంకుతూ] నా ఇంటికొచ్చి నన్ను కొడతావు(టా! ధడవా! పోలీసులికి రిపోర్టు చేస్తానుండు.


నర : పోలీసులికి కాదు. యముడితో చెప్పుకుందువుగాని ఉండు...[గబగబా వెళ్లి మూలనున్న గునపం తీసుకు వస్తాడు.]

సుశీల : [నరసింహానికి అడ్డంవచ్చి, గునపం పట్టుకుని] ఆగన్నయ్యా! అటు ముందూ వెనకా ఆలోచించుకోవేం?

నరసింహం : (సుశీలని విదిలించుకుంటూ) నువ్వు తప్పుకో చెల్లాయ్! ... వెధవకి ... గుండెల్లో గునపందిగేస్తా. మొన్న రాత్రి... మా చెల్లాయిని...ఏమన్నావురా...పశువా?
[గునపం ఎత్తి మీదికి వెళ్లిబోతూ వుంటాడు. సుశీల కాళ్ళకి అడ్డంపడుతుంది. శారద కెవ్వుమని ఏడుస్తూ వంటింట్లోకి వెళ్ళిపోతుంది.

(42-వ పేజీ చూడండి)


"కోప్ ఫాబ్రిక్స్"
చేనేత వస్త్రాలు
★
ముచ్చటైన డిజైనులకు . పక్కా రంగులకు
ఎక్కువ మన్నికకు తక్కువ ధరలకు
ప్రసిద్ధిగాంచినవి.
ఆంధ్రదేశమంతటా మా విక్రయశాలలో కలవు.
*
రుపాయికి 0-1-6 రిబేటుకూడా యివ్వబడును
*
ఆంధ్రదేశ చేనేత సహకార సంఘము,
లిమిటెడ్
గాంధీనగరం : : విజయవాడ-2.




ఢిల్లీలో పతాకవందనం : భారతప్రధాని లాల్‌ఖిల్లావద్ద ఈయేడు స్వాతం

★ ★

ఆగస్టు 15 న మద్రాసులో రాష్ట్రపతి ప్రజల జయజయధ్వానాలందుకుంటూ ఊరేగింపు






త్ర్య దినోత్సవంలో పతాకవందనంచేసి సైనిక వందనం స్వీకరించారు.

★

ంలో పాల్గొన్నారు.ఆ సాయంత్రం రాజభవనంలో అతిథి సత్కారానికి హాజరైనారు.






సాహిణీవారి "పెంకిపెళ్లాం"లో రాజసులోచన

చలనచిత్రాలపై ప్రభుత్వం అదుపు

చలన చిత్ర పరిశ్రమలో బాధ్యతా రహితంగా ఎవరూ అవాంఛనీయ చిత్రాలు నిర్మించకుండా నివారించడానికి గాను "శక్తివంతంగా పరిశ్రమను అదుపు"లో ఉంచాలని ప్రభుత్వం చాలా కాలంగా ఆలోచిస్తోంది. ఢిల్లీ నాడు కేంద్ర సమాచార, రేడియో ప్రచారశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎం లాడ్ బొంబాయిలో మాట్లాడుతూ, "ఫిలిం బ్యూరో" అనే సంస్థ ఒకటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు తెలియచేశారు. ఫిలిం పెట్టుబడి కార్పొరేషన్ నెలకొల్పుతున్నట్లు కూడా అప్పట్లో ఆయన చెప్పారు. ఫిలిం బ్యూరో ఒక విధంగా సలహా సంఘంగా ఉంటుందనీ, సెన్సారు బోర్డుకు అది అడ్డురాబోదనీ అన్నారు. దరిమిలా ఫిలిం ఫెడరేషన్ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో తీర్మానం రూపేణా గాని, బాధ్యతగల ఫిలిం ప్రముఖులు వ్యక్తిగతంగా గాని, ఈ విషయాలపై తమ వైఖరిని సుస్పష్టంగా తేల్చి చెప్పడం జరుగలేదు. 'అనైక్యత' అని పూర్తిగా అనడానికి వీలులేకపోయినా తాత్కాలిక స్వప్రయోజనాలకు (ఇవి నిరంతరం ఉంటునే ఉంటాయి) ఆయా నిర్మాతలు వ్యక్తిగతంగా ఇచ్చే ప్రాధాన్యం వల్ల, పరిశ్రమపై ప్రభుత్వం 'అదుపు' వంటి విషయాలు అలా ఉండగా, అంతకన్న చిన్న సమస్యలను కూడా నిర్మాతల సంఘం పరిష్కరించు కోలేక పోతుంది. ఒకే పేరుతో ఇద్దరు ముగ్గురు చిత్రాలు నిర్మించడం, ఇద్దరు ముగురు ఒకే కాలంలో ఒకే కథను ఎంచుకొని పోటాపోటీలుగా చిత్రాలు నిర్మించడం ఇంతవరకూ నివారించడానికి వీలులేక పోయింది. చిత్రనిర్మాణం మొట్టమొదటి ఘట్టంలోనే—అంటే స్క్రిప్టు తయారు అయినపుడే అందులో అవాంఛనీయమైన సన్నివేశాలూ, సంభాషణలూ తొలగించి వేయడం చాలా మంచి పద్ధతి. దానివల్ల సెల్యులాయిడ్, కాలం, శ్రమ, ఖర్చు అన్నీ కలిసివస్తాయి. హాలీవుడ్ లో పరిశ్రమ నెలకొల్పుకున్న సంఘమే ఈ పని



బసు చిత్ర మందిర్ వారి "ఏక్ గాఁవ్ కీ కహానీ"లో అభీ భట్టాచార్య, నిరూపరాయ్.



నారాయణన్ అండ్ కంపెనీవారి హిందీచిత్రం "దేవత"లో వైజయంతిమాల, జెమినీ గణేశన్

★ చలనచిత్రాలపై ప్రభుత్వం అదుపు ★

సాక్షిగా సాగిస్తోంది. మన దేశంలో చాలమందికి అలా చేయాలన్న సత్సంకల్పం ఉన్నా నేటివరకూ సాగిరాలేదు పరిస్థితుల ధోరణీకూడా ఏమంత ఆశాజనకంగా లేదు. ప్రతివారు తోచిన రీతిని తయారుచేయడం ఆపైన సెన్సారు కత్తిరింపులు ధరించడం పరిపాటి అయిపోయింది.

ఈ పరిస్థితిలో ఈ ధోరణిని అరికట్టడానికి అయితే నేమి, సినిమా ప్రేక్షకులలో అధిక సంఖ్యాకులు అయిన యువజనులపై అవి దుష్ప్రభావం ప్రసరించచేయకుండా, శ్రేయోరాజ్య సాధన లక్ష్యానికి అనుగుణమైన మార్గంలో నడిపించాలన్న అభిప్రాయంతో నయితేనేమి, పరిశ్రమను కొంత అదుపు చేయడానికి ప్రభుత్వం "అధికారాలు" వినియోగించాలని పార్లమెంటు అభిప్రాయపడింది ఈ మేరకు ఆగస్టు 17 న లోక్ సభలో ఒక తీర్మానం చేశారు కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్ ఎం లింగం (మద్రాసు) మొదట చేసిన ప్రతిపాదన, చలనచిత్రాలను కట్టుదిట్టంగా అదుపులో ఉంచడానికై ప్రభుత్వానికి తగు అధికారాలు ఇచ్చే నిమిత్తం రాజ్యాంగంలోని 19 (2) అధికరణాన్ని సవరించాలని కోరింది కేంద్ర సమాచార మంత్రి ఇందుకు సమ్మతించలేదు మరొక సభ్యుడు శ్రీ సి ఆర్ నరసింహన్ పై ప్రతిపాదనను సవరించ కోరారు శ్రీ లింగం తీర్మానం ఆదేశించే విధంగా ఉన్నదని, దానికోసం రాజ్యాంగం సవరించవలసినంతటి పెద్ద పనులకు పోకుండానే, ఋజుమార్గంలో నిర్మాతలను నడిపే విధంగా, సలహాలు ఇచ్చి అమలు జరిపించాలనీ జాతీ ఐక్యత, సాంఘిక ప్రగతి, సంస్కృతి పరిరక్షణ, దృష్టిలో ఉంచుకొని తదనుగుణంగా చలనచిత్రాల స్థాయి పెంపొందేటట్టు చేయడానికి ప్రభుత్వానికి అధికారం ఉండాలని కోరుతూ శ్రీ నరసింహన్ ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ ఆమోదించింది. చర్చలో కొందరు సభ్యులు, ప్రభుత్వం తన అధికారాలను పూర్తిగా వినియోగించుకోవటం లేదన్నారు ఒకరిద్దరు ప్రభుత్వమే కథాప్రధాన చిత్రాలను కూడా నిర్మించడానికి పూనుకోవాలని సూచించారు


మంత్రి డా॥ కేస్కర్ మాట్లాడుతూ సూచన బాగుందికాని, ఎంతవరకూ ఆచరణ సాధ్యమన్నది చెప్పలేమన్నారు. అయినా ఈవిషయం ఆలోచిస్తామన్నారు. మొత్తం మీద ప్రభుత్వానికి మాత్రం ఈ పరిశ్రమను స్వాధీనపరుచుకోవాలన్న సంకల్పం లేదని ఈసందర్భంలో ఆయన వివరం చేశారు. ఎటొచ్చి ఎవరూ హద్దు మీరకుండా అపమార్గాలు తొక్కకుండా 'కొంత అదుపు' అవసరమని ఆయన అన్నారు ఈ విషయములో సెన్సారుబోర్డు కత్తిరించన లేకుండా కృషి చేస్తోందని ఈ సందర్భంలో అభినందించారు

కొద్ది కాలంలోనే ప్రభుత్వం "ఫిలిం ప్రొడక్షన్" బ్యూరోను నెలకొల్ప గలదని ఆ సంస్థ ఆయా చలనచిత్రాల నిర్మాణానికి ముందుగా "స్క్రిప్టు"లను పరిశీలించి, తగు విధంగా నిర్మాతలకు సలహాలు ఇస్తూ ఉంటుందని ఆయన వివరించారు.

పెట్టుబడి కార్పొరేషన్ స్థాపనకై వచ్చే సమావేశంలో బిల్లు ప్రవేశపెట్టడం జరుగవచ్చునన్నారు ప్రభుత్వం నెలకొల్పనున్న "ఫిలిం ప్రొడక్షన్ బ్యూరో" ఈనాడు చలనచిత్ర పరిశ్రమలో కనపడే — "కులడని పోటీల"వంటి చిన్న సమస్యలనుకూడా పరిష్కరించడానికి తగు మార్గాలు అన్వేషించి చూడడం. వాంఛనీయం. ★



"అంజాన్"లో వైజయంతిమాల.



గురుదత్ ఫిలింస్ వారి "సి ఐ డి" చిత్రానికి బొంబాయి దర్శిగేట్ గ్రైవ్వేషన్‌లో షూటింగ్ జరిగిన సందర్భంలో తీసిన చిత్రం నిర్మాత గురుదత్, దేవానంద్, వహీదా రెహమాన్ ఇందులో ఉన్నారు.

సి. ఐ. డి. చిత్రసమీక్ష

దేశానికి సంకేతాలిచ్చే ఉద్దేశాలు అమోఘంగా లేకుండా వినోదం కోసం తయారుచేసిన చిత్రం, గురుదత్ ఫిలింస్ వారి "సి ఐ డి" ఇటీవలి అదిరా అన్న ప్రశ్నలకు చోటివ్వక పోతే, పదమూడు వేల అడుగులూ హుషారుగా సాగిపోతాయి ఎందుకంటే, ఆహారామార్క్ హీరో లక్షణాలు, కొందరు హాలీవుడ్ హీరోల గుణాలు, రోడ్ సైడ్ రోమియోల కులాసా లక్షణాలు మిళాయించి ఒకరింపో 'శేఖాశరీ' యువకుణ్ణి తయారుచేశారు అతగాడికి 'సి ఐ డి' ఇన్‌స్పెక్టర్ ఉద్యోగం ఇప్పించారు పైగా అభిమానికను దేవానందకు ఒప్పగించారు ఈ 'పోలీసు' ఉద్యోగి, రోడ్డువెంట వెళ్ళే పిల్లమపిలని మాని ముద్దులపెడతాడు అప్పైన, వీధి [illegible] పిలని కోస్తుమాసనే 'ఎంటర్టైన్' చేయిస్తాడు బొంబాయిగ్రీతల మామూలు ఫక్కీలో, ఇంటర్వెల్ వరకూ, ఇలా కులాసాగా, ఓ పి నయ్యార్ సంగీతంతో ప్రహోవ కరంగా సాగిపోతుంది అప్పటికి విలన్ పుంజుకుంటాడు ఈ విలన్ పిద సేర్ అంతకన్న పెద్ద 'చీకటి వ్యాపారి" అవసంగా హోకోస్ ఖూనీకోరు ఇతగాడికి, చేతినిండా "కైంటయి" హంతకులు ఉంటారు వాళ్ళంతా హాలీవుడ్ క్రైమ్ పిక్చర్లలో గాంగ్‌స్టర్లలా అలంకరించుకుంటారు జనానికి తెలిసిన హో, హోం అని హిందిలో అంటూ గాని, లేకపోతే 'యా యప్" అనేవాళ్ళే అనిపిస్తుంది ఇవన్నీ కాక, 'రిపబ్లిక్ సీరియల్ పిక్చర్స్' వంటి వాటిలో కనబడే 'మిస్టరీ క్వీన్' (విసిగా) కూడా ఉంటుంది. దీన్నంతా

ఉండే ఇంట్లో భూగర్భ మందిరాలు, రహస్య ద్వారాలు వ్యవహారం ఉంటుంది

మొత్తంమీద ఇవన్నీ కలిసి చిత్రం హుషారుగా సాగిపోడానికి తోడ్పడ్డాయి చివర చివర చిత్రం రక్తికట్టింది

కథాంతంలో ఉత్కంఠను దర్శకుడు చక్కగా పోషించారు ఈ చిత్రంలో వహీదా చక్కగా నటించింది ఆమెకు ఇందులో ఒక నృత్యంకూడా ఉంది. కాని నర్తకిగా ఆమె ప్రతిభ ప్రదర్శించడానికి అటే అవకాశం లేదు విలన్ దారికి అడ్డుపడుతూ అతణ్ని ఆకర్షించి, ఆపడానికి చేసిన ప్రయత్నంగా కూర్చి రూపొందించిన ఇంగువల్ల ఈ నృత్యం ఫ్లాటకొడానికి నాలుగైదు పెద్దగులూ ఒక పెద్ద హాలూ, మేడమెట్లు, వరండా కావలసివచ్చాయి మొత్తంమీద ఈ నృత్యం బాగానే చేసింది. షకీలా, జానీవాకర్, కె ఎన్ సింగ్ ప్రభృతులు ఇతర భూమికలు నిర్వహించారు

జానీవాకర్ ఇందులో మంచి నటన ప్రదర్శించాడు.

చిత్రం విడుదల కావడానికి మూడు [illegible]

నాలుగు నెలలముందే, రేడియో ద్వారా విశేష జనాదరణ పొందిన ఓ. పి. నయ్యార్ సంగీతం, ఈ చిత్రానికి విశేషాకర్షణ. ఆ పాటల చిత్రీకరణకూడా కొత్తదనంతో ఆహ్లాదకరంగా ఆకర్షణీయంగా ఉంది. శ్రీ వి. కె. మూర్తి ఛాయాగ్రహణం నిర్వహించారు.

వర్తమాన నటుడు కౌశిక్ మృతి

వర్తమాన చలనచిత్ర నటుడు శ్రీ "కౌశిక్" ఆగస్టు 17-వ తేదీన హఠాత్తుగా హృదయం ఆగి మరణించాడు. అత్యంత విచారకరమైన ఈ వార్త వినగానే తెలుగు ఫిలింపరిశ్రమలోని యావన్మందీ ఆయన ఇంటికి వెళ్ళి, కౌశిక్ కుటుంబానికి సానుభూతి తెలియచేశారు.

కౌశిక్ వయస్సు 27 సంవత్సరాలే. ఏడాది క్రితమే ఆయన మద్రాసు విశ్వవిద్యాలయంలో బి. ఎల్. కోర్సు పూర్తి చేశారు. నటనలో ప్రతిభావంతుడు, విద్యాధికుడు, బహు సౌమ్యుడు అయిన ఈ వర్తమాన యువకుడు అకాల మరణం పాలవడం అత్యంత సంతాపకరం.

ఈయన నటించిన తొలి చిత్రం "ధర్మదేవత" ఆ చిత్రం ద్వారానే ఆయనకు మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. దరిమిలా ఆయన ఐదు తెలుగు చిత్రాలలోనూ నాలుగు కన్నడ చిత్రాలలోనూ ప్రముఖ భూమికలు నిర్వహించారు.

"కౌశిక్"కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు వారికి సానుభూతి

సినిమా వార్తలు

భాస్కర్ ప్రొడక్షన్స్‌వారి నాలుగవ చిత్రానికి ఇప్పటికి అంజలిని, రేలంగిని మాత్రం బుక్ చేశారు. ఈ చిత్రానికి శ్రీ రమేష్‌నాయుడు సంగీతం సమకూర్చుతున్నారు

వీరి ప్రొడక్షన్ నెం. 3 సగానికిపైగా పూర్తి అయింది. రంగారావు, రేలంగి, జగ్గయ్య, రాజసులోచన, జానకి, కృష్ణకుమారి ఇందులో పాల్గొంటున్నారు. రచన శ్రీ కొండముది గోపాలరాయ శర్మ, సంగీతము ఘంటసాల, ఛాయాగ్రహణం కమల్ ఘోష్. నిర్మాత శ్రీ భాస్కరరావు గారే దర్శకత్వం వహిస్తున్నారు. అసోసియేట్ ఎం. అప్పారావు

ప్రొడక్షన్ నెంబరు 4 కు కూడా శ్రీ భాస్కరరావుగారే దర్శకులు

* * *

"ఫాక్స్ మెయిల్ ఫిలింస్" (బొంబాయి) అనే సంస్థ "స్నేహితులు" అనే ఒక తెలుగు చిత్రం నిర్మించ సంకల్పించారు. చలనచిత్ర చరిత్రలో తొలిసారిగా ఏ స్త్రీల భూమిక లేకుండా ఈ చిత్రం నిర్మించాలనుకుంటున్నట్లు తెలియజేస్తున్నారు. చిత్ర నిర్మాణం బొంబాయిలోనే జరుగుతుందిట.



భాస్కర్ ప్రొడక్షన్స్‌వారి నాలుగవచిత్రంలో, హిందీప్లేబాక్ గాయకుడు తలత్‌మహమద్ ఇటీవల కొన్ని పాటలుపాడారు. వాహినీలో రికార్డింగ్ జరిగింది. ఈచిత్రంలో ఎడమనుండి: ప్లేబాక్‌గాయని సుశీల, నరసింహారావు, సంగీతదర్శకుడు రమేష్‌నాయుడు, తలత్, ఎస్. ఎస్. బాబు, ఆర్. నాగేశ్వరరావు, నిర్మాత భాస్కరరావు, మానాపురం అప్పారావు గారలున్నారు.

డిటెక్టివ్ సీరియల్

మూలం: ఎడ్గార్‌వాలెస్

అరుణవలయం

అనువాదం: "ప్రద్యుమ్న"

38 థాలియా అరెస్టు

మంత్రివర్గం సమావేశమై ఏడురోజులు దాటింది. అరుణవలయం విధించిన షరతులను ప్రభుత్వం అంగీకరించలేదు. అరుణవలయంతో గాని, దాని ప్రతినిధులతో గాని తాము ఎట్టి ప్రమేయమూ పెట్టుకో దలచలేదని ఖండితంగా ఒక ప్రకటన చేసింది.

మంత్రి రాఫేల్ విలింగ్స్ ఆనాటి సాయంకాలం ఒకానొక అతిథికోసం ఎదురుచూస్తున్నాడు. ఆవేళనే అతనికొక రహస్యలేఖ వచ్చింది థాలియా డ్రమండ్ స్వభావాన్ని గూర్చి అందులో విపులంగా తెలియజేయ బడింది.

ఆమె దొంగఅయితే కావచ్చును; తన ఆయుధాగారంలో ఆమె తనకు కావలసిన కత్తి దొంగలించ వచ్చును. ఇంకా తన గృహంలో ఆమె దృష్టి నాకర్షించిన ఏ ప్రాచీన వస్తువు పడితే దాన్ని దొంగిలించ వచ్చును. ఆమె తనకు సుఖము, తృప్తి కలిగిస్తే అంతకంటే ఇంకేం కావాలి? అని మిస్టర్ విలింగ్స్ ఆలోచించాడు.

అతని గృహానికి థాలియా రాగానే, విదేశీయ సేవకుడొకడువచ్చి తలుపులు తీసి లోపలి కాహ్వానించాడు విలింగ్స్ ఇంట్లో అందరూ ఇటాలియన్ నౌకర్లేనని ఆమెకు జ్ఞాపకం వచ్చింది.

విందు ఏర్పాట్లేమీ కనిపించకపోయే సరికి ఆమె కొంచెం విస్మితురాలైంది. ఇంతలో విలింగ్స్‌వచ్చి ఆమెను స్వాగత మిచ్చాడు.

"ఇవ్వాళ తిని, తాగి, సంతోషంగా గడుపుదాం ఎవరికి తెలుసు రేపుంటామో, ఊడతామో? రేపటిదాకా ఎందుకు? ఇవ్వాళే అనుమానం! అన్నట్లు నీకిది తెలిసిందా?" అని విలింగ్స్ అడిగాడు.

ఆమె ఏమిటని అడిగింది.

"అరుణవలయం దృష్టి ఇప్పుడు నామీదే ఉంది నువ్వు పేపర్లు చదువుతూ ఉంటావనుకుంటాను నీకిదంతా తెలిసే ఉండాలే మా మంత్రివర్గంలో కల్లా ముందుగా అరుణవలయం దృష్టిలో పడిన వాణ్ణి నేనే. ధన్యుణ్ణి" అని ఉత్సాహంగా అన్నాడు.

అంత తీవ్ర పరిస్థితులలోకూడా అతడంత నిర్లక్ష్యంగా ఎలా ఉండగలిగాడో ఆమెకు అర్థం కాలేదు.

"ఆ విషాదాంత నాటకం ఇవ్వాళ ఈ ఇంట్లోనే జరగవలసి ఉంది గనుక నువ్వు-"

తలుపుమీద ఎవరో తట్టారు. సేవకుడొకడువచ్చి ఇటాలియన్ భాషలో ఏదో చెప్పాడు. ఆమెకేమీ అర్థం కాలేదు.

"నా కారు వాకిట్లోఉంది మనం ఇప్పుడు వెళ్లి నగరోపాంతంలో ఉన్న మా ఇంట్లో విందారగించి వద్దాం. ఒక అరగంటలో అక్కడికి చేరుకుంటాం" అన్నాడు విలింగ్స్.

"ఊరవతల ఎక్కడా మీ ఇలు?" అని ఆమె అడిగింది విలింగ్స్ ప్రతిపాదన తలవని తలంపుగా ఆమె నెదుర్కొంది.

బార్నెట్‌కీ, హాట్‌ఫీల్డుకీ మధ్య తన ఇల్లు ఉందని చెబుతూ ఆ ప్రాంతంలో ప్రకృతి సౌందర్యాన్ని అతడు ఉత్సాహంగా వర్ణించసాగాడు.

"నేనిక్కడే విందారగిస్తే బావుంటుం దనుకుంటున్నాను" అన్నది థాలియా.

"మిస్ డ్రమండ్! నువ్వు అనవసరంగా ఆందోళన పడుతున్నావు. అరుణ వలయం బెదిరింపుకు నేను ఏమీ భయపడటం లేదు అసలిక్కడే ఉందామనుకున్నాను గాని పోలీసులు వచ్చి ఇక్కడికంటే మరేదైనా సురక్షిత ప్రదేశంలో విందు ఏర్పాటు చేసుకోమని సలహా ఇచ్చారు. నేను నగరం అవతల ఉన్న నా గృహంలో విందు ఏర్పాటు చేసుకుంటానని చెబితే పోలీసులు దానికి అంగీకరించారు. అందుచేత మనం అక్కడికే పోదాం. సంతోషంగా గడపవలసిన ఈ సాయంత్రాన్ని పాడుచెయ్యబోకు. అక్కడ అన్ని ఏర్పాట్లు చేయడానికి ఇద్దరు నౌకర్లను ఇందాకే పంపించాను మా ఇల్లు ఎంతబావుంటుందో నువ్వు చూద్దువుగాని. లండనుకు నూరుమైళ్ళ చుట్టు ప్రక్కల అంత చక్కని ఇల్లు లేదంటే నమ్ము."

"సరే" అని ఆమె అంగీకరించింది.

అతడు దుస్తులు మార్చుకోడానికి లోపలికి వెళ్లాడు ఆమె అతని ఆయుధాగారంలోని వస్తువులన్నీ ఎంతో ఆసక్తితో పరిశీలించ సాగింది విలింగ్స్ తిరిగి వచ్చాడు. ఆమె ప్రాచీన ఖడ్గాలకేసి పరీక్షగా చూస్తూవుంది

"బావున్నాయి కదూ? నీకు వీటిచరిత్ర అంతా సవిస్తరంగా చెబుదును గాని, మనకి వ్యవధి లేదు" అని విలింగ్స్ ఎందుకో ఉలికి పడ్డాడు. గాభరాగా "అస్సీరియన్ బాకు ఎవరు తీశారు?" అని అరిచాడు.

ఆయుధాలు వేలాడదీసిన గోడమీద ఒక చోట ఖాళీస్థలం కనిపిస్తోంది. అక్కడ అతికించివున్న అట్టముక్క మీద ఖడ్గం పేరు వగయిరా ఉన్నాయి అక్కడొక ఆయుధం ఉండివుండాలని సులభంగా దృగ్గోచర మవుతుంది.

"నేనూ అదే ఆశ్చర్యంగా చూస్తున్నాను" అని థాలియా బదులు చెప్పింది.

విలింగ్స్ కనుబొమలు చిట్లించాడు.

"మా నౌకరెవడన్నా తీశాడేమో తే. నేను స్వయంగా దగ్గిరున్నప్పుడు తప్ప, ఎవరూ వీటిని తీసి శుభ్రం చేయరాదని చెప్పాను కూడా. సరేలే. నేను మళ్లీవచ్చాక దాని సంగతి కనుక్కుంటాను," అంటూ ఆమెను బయటికి తీసుకొనిపోయి కారులో కూర్చున్నాడు.

అతి విలువైన ప్రాచీన ఖడ్గం పోయినందుకుగాను అతను వ్యథ చెందుతున్నాడని ఆమె గ్రహించింది ఇందాకటంత హుషారుగా అతడు మాటాడటం లేదు.

"ఏమైందంటావు అది? నిన్న అక్కడే ఉంది సర్ థామస్ సమర్స్ గారికి చూపించాను కూడా. ఆయనకి ఇలాంటివంటే చాలా ఇష్టం. మా నౌకర్లుకూడా ఈ కత్తులూ అవీ ముట్టుకునే రకం కాదు," అని విలింగ్స్ అన్నాడు.

"ఎవరన్నా కొత్తవారు ఆ గదిలోకి వచ్చారా!" అని థాలియా అడిగింది.

"ఊహు. పోలీసు కార్యాలయం నుంచి మాత్రం ఒకాయన వచ్చాడు. ఆయనెందుకు తీస్తాడది? సర్లే, ఇప్పుడు దాన్ని గూర్చి

ఆలోచిస్తూ కూర్చుంటే మనకు పాడవుతుంది"

మిగతా ప్రయాణమంతా అతడు మలా సాగానే మాట్లాడుతూ ఉన్నాడు అతడు థాలియాపట్ల అతిథులపట్ల చూపే మర్యాద భావమే తప్ప మరేట్టిభావమూ కనబరచలేదు

మెయిన్‌రోడ్డుకు మూడుమైళ్ల దూరంలో అతని గృహం ఉంది అదంతా సుందరమైన ప్రకృతి దృశ్యాలతో నిండి కన్నుల పండువుగా ఉంది

"ఆ, వచ్చేశాం" అంటూ ఆమెను చెయ్యి పట్టుకుని భోజనశాలలోకి తీసుకు వెళ్లాడు ఆగది అద్భుతంగా అలంకరింపబడి ఉంది

వడ్డించేందుకు నౌకరెవడూ లేదు "అమ్మయ్య మనం ఒంటరిగానే ఉన్నాం గదూ హాయిగా!" అన్నాడు విలింగ్స్ అలా అంటూండగానే అతని కంఠస్వరం చిత్రంగా మారిపోయింది దాన్నిబట్టే ఆమె అతని ఆలోచనలు కనిపెట్టేసింది అయినా జంకు కనపరచలేదు కెటిల్ లోంచి కప్పుల్లోకి టీ పోసింది ఇంతలో హఠాత్తుగా, ఉపోద్ఘాతం లేకుండానే విలింగ్స్ ఆమెను ముద్దు పెట్టుకున్నాడు మరు నిమిషంలో కౌగిలించుకున్నాడు

ఆమె పెనగులాడలేదు అతి గంభీరంగా అతని కళ్లలోకి చూసింది "మీతో కొంచెం మాటాడాలి" అన్నది

"నీ ఇష్టం వచ్చినంత మాట్లాడమ్మ" అని ఆమెను కౌగిలినుంచి విడవకుండానే అతనన్నాడు

ఆమె సమాధాన మివ్వడానికి నోరు తెరవకముందే అతడు తన నోటితో ఆమెనోటిని మూసివేశాడు ఆమె అతన్ని తోసివేయడానికి ప్రయత్నించింది కాని అతడు విడవకుండా ఆమెను దాదాపు ఎత్తుకొని గదిలో ఒక మూలకు తీసుకుపోయాడు అక్కడొక తెర అడ్డంకటి ఉన్నది ఆమె కేకలు వెయ్యలేదు దాదాపు అంగీకరించినట్లే కనబడింది ఆమె మాట్లాడదామని రెండు సార్లు నోరు తెరిచింది రెండుసార్లు ఆమె నోరు మూసివేశాడు తెరకి బాగా సమీపానికి వచ్చేసరికి ఆమె తీవ్రంగా పెనగులాడింది

ఆ గదికి దూరంగాఉన్న వంటగదిలో ఇద్దరు ఇటాలియన్ సేవకులు ఉన్నారు వారికి హఠాత్తుగా ఏదో గావుకేక వినిపించింది వెంటనే వారు పరుగెత్తుకుని వచ్చారు గది తలుపులు బలవంతాన తెరిచారు మూలగా తెరదగిర రాఫేల్ విలింగ్స్ బోర్లాపడి ఉన్నాడు అతని బుజంమీద మూడంగుళాల లోతున అస్సీరియన్ బాకు దిగబడిఉంది అతని పక్కన తెల్లగా పాలిపోయిన ముఖంతో దిగ్భ్రాంతి చెందిన థాలియాడ్రమండ్ నుంచుని ఉంది

సేవకుల్లో ఒకడు యజమాని బుజంనుండి బాకు లాగివేశాడు బాధగా మూలుగుతుండగానే అతన్ని లేవనెత్తి సోఫాలో పడుకోబెట్టాడు రెండోవాడు టెలిఫోన్ తీశాడు

థాలియా ఏదో నిద్రలో నడుస్తున్న వ్యక్తిలా ఏం చేస్తున్నదీ తనకే తెలియని స్థితిలో గది దాటి హాలుదాటి బయటికి వచ్చింది

ఇంటిముందర రాఫేల్ విలింగ్స్ కారు ఉంది దగ్గరలో డ్రైవరు కూడా లేడు ఆమె చుట్టూ చూసింది ఎవరూ కనిపించలేదు ఒక్కసారిగా ఆమెకు తానున్న ప్రమాద పరిస్థితి అర్థమైంది ఒక్క దూకులో కార్లోపడి బయలుదేరదీసింది కాని ప్రాకారపు ఇనపగేటు అడ్డంవచ్చింది దాని తాళం చెవులు డ్రైవరుదగ్గర ఉంటాయి వ్యవధి లేదు అంగుచేత ఆమె కారును వెనక్కి పోనిచ్చి, అతివేగంతో గేటుమీదికి పోనిచ్చింది కారు అద్దాలు, గేటు పెద్ద ధ్వనితో విరిగిపడ్డాయి రేడియేటర్ పాడైంది లైట్లు పగిలిపోయాయి ఒక మడ్‌గార్డు ముక్కలైంది అయినా కారు పోతూనేవుంది లండన్ నగరాభిముఖంగా కారును వేగంగా పోనిచ్చింది

ఆమె తన బస చేరుకుంది ఆమె నౌకరే ఆమెను గుర్తుపట్టలేనంతగా ముఖకవళికలు మారిపోయి, జుట్టంతా చిందర వందరగా రేగిపోయింది

"ఒంట్లో బాగాలేదా అమ్మా?" అని నౌకరడిగాడు

లోపలికిపోయి టెలిఫోనుతీసి ఎవరితోనో మాట్లాడింది ఆమె మాట్లాడింది ఆమెకే అర్థంకానంత గందరగోళంగా జరిగిదంతా చెప్పింది

"నాపనైపోయింది ఇక నేను చెయ్యలేనీ పని దారుణం! దారుణం!" అంటూ ఆమె టెలిఫోను పెట్టేసింది ఆమె మనస్సులో చెలరేగిన కల్లోలం అణగిపోయి యథాస్థితికి రావడానికి కొన్ని గంటలు పట్టింది.

ఆమె అలా యథాస్థితికి వచ్చిన సమయంలోనే డెరిక్ యేల్ ఆమె వద్దకు వచ్చాడు

"వేళకాని వేళ వచ్చారే మిసర్ యేల్? మీతో ఆయనెవరు?" అని థాలియా అడిగింది

"మిస్ డ్రమండ్! నిన్ను అరెస్టు చెయ్యడానికి వారంటు పట్టుకొచ్చాను"

"మళ్లీనా? నేనెప్పుడూ పోలీసుల చేతిలో పడడంతోనే సరిపోతోంది ఈసారిఏమిటి నా నేరం?" అని థాలియా ప్రశ్నించింది.

"హత్యాప్రయత్న నేరం!" అని యేల్ జవాబిచ్చాడు "రాఫేల్ విలింగ్స్‌ను హత్య చేయడానికి ప్రయత్నించావు. నువ్విప్పుడేం వాగినా అదంతానీ వాఙ్మూలంగా పరిగణిస్తాము అదినీకు ప్రతికూల సాక్ష్యంగా ఉపయోగిస్తాము"

యేల్‌తో వచ్చిన రెండో వ్యక్తిముందుకడుగువేసి ఆమె చెయ్యిపట్టుకున్నాడు

థాలియాడ్రమండ్ ఆరాత్రి మారిల్‌బోన్ పోలీసుస్టేషను జైల్లోగడిపింది

39. జైలు భోజనం

"ఏం జరిగిందో ఇంకా నాకర్థం కావటమే లేదు," అని యేల్ అన్నాడు అతని కెదురుగా ఇన్‌స్పెక్టర్ పార్ కూర్చుని వింటున్నాడు యేల్ ఇంకా ఇలాగన్నాడు:

జమ్మి వారి "లివర్ క్యూర్"

బిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధులకు

ప్రకటన

15 8 1956 నుంచి మా విజయవాడ బ్రాంచి క్రింది విలాసమునకు మార్చినాము మా కొతాదారులు యీ క్రింది అడ్రస్సును గమనించి ఉత్తరములు ఆ విలాసమునకే వ్రాయగోరనము

సలహాలు యీక్రింది స్థలమునందే యని గుర్తించ కోరెదము

జమ్మి వెంకటరమణయ్యా అండ్ సన్సు,

గుండా కృష్ణమూర్తి బిల్డింగ్,

17/329, నాగేశ్వరరావు పంతులు రోడ్డు, గాంధీనగర్ విజయవాడ

"నేను విలింగ్స్ ఇంటికి వెళ్ళేటప్పటికి అతడు వెళ్ళిపోయాడు నౌకర్లనడిగితే వారు ఎంత సేపటికీ ఏమీ చెప్పలేదు చివరికి అతడు థాలియా డ్రమండ్‌ను వెంటపెట్టుకొని నగరం అవతల ఉన్న తనచిన్న ఇంటికి వెళ్ళాడని కనుక్కున్నాను అతన్ని ఆమె లాక్కుపోయిందో, అతనే ఆమెను లాక్కుపోయాడో తెలియడంలేదు బహుశా తనే ఆకర్షించి వశంచేసుకుని తీసుకుపోయానని విలింగ్స్ భావనను కుంటాను నాకసలు మొదటినుంచీ అనుమానంగానే ఉంది థాలియా డ్రమండ్‌కి అరుణవలయంతో దగ్గిరి సంబంధం ఉందని అందుచేత తక్షణం బయల్దేరి విలింగ్స్ తాలూకు చిన్న ఇంటికి వెళ్లాను నేను వెళ్ళేముందే థాలియా గేట్లు బద్దలు కొట్టుకుని విలింగ్స్ కారులో పారిపోయింది. ఆమె ధైర్యం ఆశ్చర్యకరంగా ఉంది"

"విలింగ్స్ ఎలా ఉన్నాడు?"

"గాయం నయమవుతుందనుకుంటాను అంత పెద్దగాయం కాదు ముఖ్యమైన విషయమేమంటే ఈ నేరం ముందే బాగా ఆలోచించి చేసినది విలింగ్స్ తన ఆయుధాగారంలో థాలియా నొక్కతైనా వదిలి దుస్తులు మార్చుకోడానికి వెళ్లాడు తిరిగి వచ్చేటప్పటికి ఒక బాకుపోయింది ఆమె ఆ బాకు తన దుస్తుల మడతల్లో ఎక్కడో దాచిపెట్టుకుందని విలింగ్స్ అంటున్నాడు. అది నిజమే కావచ్చును తనకు బాకుపోటు తగలడానికి ముందు జరిగిన సంఘటనలు తనకేమీ జ్ఞాపకంరావటం లేదనికూడా అతడు చెబుతున్నాడు"

"ఊ ఇంతకీ ఆ గది, అంటే ఈ హత్యాప్రయత్నం జరిగిన గది ఎలాంటిది?" అని పార్ అడిగాడు.

"అది చిన్న డ్రాయింగ్ రూమ్‌లాంటిది ఆ గదిలో ఒక పక్కన తెర ఉంది ఆ తెర దగ్గిరే అతడు పడిఉన్నాడు"

పార్ తీవ్రంగా ఆలోచిస్తూ తల వంచుకుని కూర్చున్నాడు అతడు నిద్రపోతున్నాడా అని కూడా యేల్ అనుమానించాడు కాని పార్ బాగా మెలకువగానే ఉన్నాడు. అరుణవలయంవారి ఈ తాజా కేసులోకూడా డెరిక్ యేల్‌కే పేరు వచ్చేటట్లున్నదని పార్ లోలోపల అనుకున్నాడు కాని అతడికి అసూయ కలగలేదు

ఒక్కసారిగా పార్ తలెత్తి "గొప్ప గొప్ప నేరస్థులందరూ ఎప్పుడో ఒకప్పుడు చిన్న చిన్న పొరపాట్లు చేసి సులువుగా పట్టుబడిపోతారు," అని అన్నాడు

యేల్ చిరునవ్వునవ్వి "ఈ కేసుల్లో విలింగ్స్‌ను చంపకపోవడమే పొరపాటను కుంటాను నిజానికి విలింగ్స్‌కూడా అమాయకుడేమీ కాదు మంత్రివర్గంలో ఇంకా అందరుండగా అతన్నే ఎందుకు చంపబోయారో నాకు తెలియడంలేదు ఏమైనా అతనికి ప్రాణహాని లేనందుకు సంతోషించాల్సిందే"

"నే వచ్చేది విలింగ్స్‌ను గురించి కాదు. జాగ్రత్తగా తూచి తూచి మాట్లాడవలసిన ఒకానొక వ్యక్తి చెప్పిన అబద్ధం గురించి—" అంటూ ఇన్‌స్పెక్టర్ పార్ లేచి ఈ సంగతంతా జాక్ బియర్డ్‌మోర్‌తో చెప్పడానికి వెళ్లిపోయాడు

థాలియా డ్రమండ్ అరెస్టు వార్తను ముందుగా జాక్‌కి ఎందుకు తెలియపరచాలనుకున్నాడో గాని, పార్ సరాసరి అతనివద్దకే వెళ్లాడు

జాక్‌కి ఆ వార్త అప్పటికే తెలిసింది. పత్రికలలో తాజావార్తగా అది ప్రకటితమైంది. పార్ అతనివద్దకు వెళ్ళేసరికి జాక్ చాలా ఆందోళనలో ఉన్నాడు.

"ఆమెకు సమర్థులైన లాయర్లను సమకూర్చాలి మీతో ఈ సంగతి చెప్పవచ్చునో లేదో తెలియదు ఎందుకంటే మీరంతైనా అధికారులుగదా" అన్నాడు జాక్

"నిజమే కాని థాలియా అంటే నాకూ కొంచెం గౌరవం లేకపోలేదు," అన్నాడు పార్

"మీకా?" అని జాక్ అదిరిపడ్డాడు.

"నేనూ మానవుణ్ణేగదా? నాకు నేరస్థుల మీద వ్యక్తిగతంగా ఎట్టి ద్వేషమూ ఉండదు లోగడ ఒకసారి ట్రూలాండ్ అనేవాణ్ణి ఉరితీయించాను వాడంటే నాకు ఎంతో గౌరవం ఉండేది"

జాక్ ఒళ్లు జలదరించింది

"మీరు థాలియా డ్రమండ్‌ను నేరస్థులలో జమకట్టి మాట్లాడకండి ఆమె అరుణవలయం నాయకురాలని మీరు నిజంగా నమ్ముతున్నారా?"

పార్ కొంచెంసేపాగి ఇలా అన్నాడు

"నాతో ఎవరన్నా అరుణవలయం నాయకుడు ఆర్చిబిషప్ అని చెప్పినా నేనాశ్చర్యపడను. ఈ కేసు పరిశోధన ముగిసేసరికి ఎన్ని ఆశ్చర్యకర విషయాలు బయటపడతాయో తెలియదు నేనసలు పరిశోధన ప్రారంభించేముందే, అరుణ వలయం వ్యక్తి ఎవరైనా కావచ్చునని, అంటే నువ్వుగాని, మార్లో గాని, కమీషనరుగాని, డెరిక్ యేల్ గాని, థాలియా డ్రమండ్ గాని యెవరైనా కావచ్చుననే భావంతో ప్రారంభించాను"

"మీకింకా అదే అభిప్రాయం ఉందా? ఆఖరికి స్త్రీ మీరేకావచ్చుగా నేరస్థుడు?" అని జాక్ ప్రశ్నించాడు

కావచ్చునని పార్ అన్నాడు.

"మా అమ్మకి మాత్రం—" అని పార్ మొదలుపెట్టగానే జాక్ వగలబడి నవ్వాడు.

"మీ నాయనమ్మ చాలా గొప్పమనిషి నేరస్థుడెవరైందీ ఆమెకూహించగలిగిందా?" అని జాక్ వేళాకోళంగా అడిగాడు

"ఆ మొట్టమొదటి హత్య జరిగినప్పటి నుంచీ ఆమె తన అభిప్రాయం చెబుతూనే ఉంది. నేరస్థుడెవరైందీ ఆమె సరిగ్గా కనిపెట్టగలిగింది ఆమెకి అదేమంత కష్టం కాదు అసలు అనేక కేసుల్లో ఆమె అభిప్రాయాలే నాకు తోడ్పడాయి నిజానికి—" అని ఇంకా ఏదో చెప్పబోయి పార్ తమాయించుకున్నాడు

జాక్ లోలోపల నవ్వుకున్నాడు కాని అతనికి పార్ మీద జాలికూడా కలిగింది స్వభావతః పార్ పోలీసు ఉద్యోగానికి పనికిరాడు. కాని మొండి పట్టుదల ఒకటి పెట్టుకుని అలాగే నెట్టుకొస్తూ ఉన్నతపదవిలోకి వచ్చివుంటాడు ఏశాఖలో చూసినా ఉన్నతాధికారంలో ఉన్నవాళ్లు నేడు కేవలంచాలకాలంగా పనిచేస్తున్న కారణంగా పైకివచ్చినవాళ్లే పార్ కూడా అలాంటివాడే అయివుంటాడు అరుణవలయం రహస్యాన్ని ఛేదించడానికి పెద్దపెద్దవాళ్ళే సతమతమై పోతుంటేగా, ఈ ఇన్‌స్పెక్టరు తన నాయనమ్మ అభిప్రాయాలను ఆధారం చేసుకొని పరిశోధన సాగిస్తున్నాడు! ఏం చిత్రం! ఇలా ఆలోచిస్తూ జాక్,

"మీ మేనత్తతో మళ్ళీ ఒక్కసారి మాట్లాడాలని ఉంది రానా?" అన్నాడు

"ఆమె ఊళ్ళోలేదు నేనిప్పుడు ఒంటరిగానే ఉంటున్నాను" అని పార్ సంభాషణ మార్చాడు "రేపు థాలియా డ్రమండ్ కోర్టుకు వస్తుందనుకుంటాను"

"ఆమెను జామీనుమీద విడుదలచేయించే వీలుందా?" జాక్ అడిగాడు

"లేదు ఆమెను హోలోవే జైలుకు పంపిస్తారు మరేం భయంలేదు అది దేశంలో ఉన్న మంచిజైళ్ళలో ఒకటి ఆమె కొంత విశ్రాంతి తీసుకున్నట్టూ ఉంటుంది"

"అసలామెను యేల్ ఎలా అరెస్టు చేశాడు? మీరు గదా ఆ పని చెయ్యాల్సింది?"

"నేనే చెప్పాను అరెస్టు చెయ్యమని ఇప్పుడు అతడు పోలీసు అధికారి గదా. అదీగా ఈ కేసులతనికి మొదటినుంచీ క్షుణ్ణంగా తెలుసును అందుచేత చివరిదాకా ఈ పని అతనికే అప్పగిద్దామనుకున్నాను."

మర్నాడు థాలియా డ్రమండ్ కోర్టులో

హాజరు చేయబడింది మళ్ళీ పోలీసు నిర్బంధంలో ఉంచబడింది.

మంత్రి విలింగ్స్ కోర్టుకు హాజరు కాలేక పోయాడు కాని మంత్రి పదవికి రాజీనామా పంపించేశాడు. రాజీనామా ఇమ్మని ఒత్తిడి చేస్తూ ప్రధాన మంత్రే అతనికి ఉత్తరం వ్రాశాడు. సాధారణంగా అన్నీ లక్ష్య పెట్టని విలింగ్స్ కూడా ఆ ఉత్తరంలో ఉపయోగించబడిన కటువైన భాషచూసి బాధపడ్డాడు.

మొత్తానికి విలింగ్స్ పరపతి పూర్తిగా దెబ్బతిన్నది. అతని అనుయాయులు కూడా అతడిచ్చే సాక్ష్యం వింటే తప్పక అసహ్యించుకుంటారు. ముక్కూ మొహం ఎరగని ఒకానొక యువతిని తన ఇంటికి తీసుకుపోయి అతడు బలాత్కరించడం, కత్తిపోటు తినడం ఇదంతా జుగుప్సాకరగాథ. దాన్ని ఏ పూసీ మారేడుకాయ చేయడానికి వీల్లేదు. తన తెలివితక్కువ ప్రవర్తనను అతడెంతగానో నిందించుకున్నాడు.

థాలియా జైల్లో ఉండగానే పార్ ఒకసారి ఆమె కోసం వెళ్ళాడు. అతన్ని ఒంటరిగా కలుసుకోడానికి ఆమె అంగీకరించలేదు. కాపలావ్యక్తి కూడా పక్కనవుండాలని ఆమె కోరింది.

"మిస్టర్ పార్! మిమ్మల్ని ఒంటరిగా కలుసుకో నిరాకరించినందుకు అన్యథా భావించవద్దు. పోలీసుల సమక్షంలో నే జైలుగదుల్లో బోలెడుమంది అరుణవర్ణం మనుషులు అకాల మృత్యువువాత పడ్డారు. అందుకనే నా జాగ్రత్తమీద నేనున్నాను."

"ఎంతమంది నాకు జ్ఞాపకం లేదుగాని సిల్బీ అనేవాడిలాగే చచ్చిపోయాడని ఒట్టు" అన్నాడు పార్.

"సరే. మీరడగదలచిందేదో అడగండి" అన్నదామె.

"నువ్వు నగరంలోని విలింగ్స్ గృహానికి వెళ్ళినప్పుడు ఏం జరిగిందో చెప్పు."

జరిగినదంతా పూసగుచ్చినట్లు ఆమె వివరించింది.

"బాకు కనిపించడంలేదని నువ్వెప్పుడు కనిపెట్టావు?"

"విలింగ్స్ దుస్తులు మార్చుకోడానికి వెళ్ళినప్పుడే. ఎలా ఉన్నాడతను?"

"బాగానే ఉన్నాడు. త్వరలో నయమవుతుందనుకుంటాను. అయితే కత్తి గాయమైనట్లు విలింగ్స్‌కు అప్పుడే తెలిసిందా? అంతకుముందే తెలుసా?"

"అవును, అప్పుడే తెలిసింది."


"నీకిక్కడ భోజనం అదీ సరిగ్గా సమకూరుతున్నదా?"

"ఆ జైలు భోజనం నాకు బాగానే సయిస్తోంది. కాని ఒక్కమాట చెప్పాలి. నామీద మరీ గాఢమైన అభిమానం ఉన్నవాళ్ళెవరైనా బయటనుంచి మంచిమంచి తినుబండారాలు పంపించుదామని ఆలోచిస్తూ ఉండిఉండొచ్చు. అలా పంపించడానికి వీల్లేకుండా ఏర్పాట్లు చేయించండి" అని థాలియా కోరింది.

పార్ గడ్డం నిమురుకున్నాడు.

"మిస్ డ్రమండ్! నీ తెలివితేటలు నిరుపమానం!" అనిమాత్రం అని వెళ్ళిపోయాడు.

(ఇంకా ఉంది)



ఆంధ్రరాష్ట్రమునకు ఏజెంట్లు
సీతారామ్ జనరల్ స్టోర్సు, మెయిన్ రోడ్, విజయవాడ.

'పూర్ణచంద్ర బింబం వంటి ఇడ్లీ'

★ ఇడ్లీ దోసెల ఇతిహాసం ★

జి. ఆర్. వర్మ

చమత్కరించడంలో పేరువాస్తులనిపించుకున్న మద్రాసు గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ ఆ మధ్య ఇడ్లీ-సాంబార్ ఆహార విలువల ప్రశంసించడం, తదాది రోగులకు రొట్టె బదులు అదే ఆహారం కావడం— పెద్ద వార్తగానే ప్రకటితమైనది

ఇడ్లీ సాంబార్ అంటే అరవల మరో పేరు అనుకునేంతగా వచ్చింది కాని, గత ఎనిమిదిన్నర శతాబ్దాల ఇడ్లీ చరిత్ర అరవం తమిళులు కనిపెట్టిన పదార్థం కాదంటుంది

ఇడ్లీ దోసెలు వింధ్య దక్షిణ దేశాలయిన ఆంధ్ర తమిళ కర్ణాట మహారాష్ట్రలలో మాత్రం ఆదరింపబడేవనుకున్నా నేడు దేశవ్యాప్తం కావడమే కాదు— వీటి నారగించే అలవాటు గలవారు విదేశాల్లో కూడ ఉండడంతో, విశ్వవ్యాప్తం అయ్యే యోగం— దేశీయ ఆహార పదార్థాలో ఇడ్లీ దోసెలకు తప్ప యితరాలకు లేదనిపిస్తుంది కూడా

ఆంధ్రలో మినప కుడుముల రకాలలో ఇడ్లీ ఒకటిగా చిరకాలం నుండీ చలామణీ అవుతోంది ఆకు దొన్నెల్లో ఉడికించిన వాటిని సేవించడం కోనసీమవారి అలవాటు

కనీసం అర్ధరూపాయైనా లేనిదే భోజనం రానప్పుడు, అన్నం హోటళ్లు అందుబాటులో లేని తావుల్లోనూ, మధ్యతరగతి కుటుంబాల వాళ్లూ, పెద్ద పెద్ద పట్నాల్లో పని చేస్తుండేవారూ, ఇడ్లీ దోసెలతో సంతృప్తి పడడం ఉంది ఆ సందర్భంలోదే కావచ్చు 'ఒకిడ్లీ అరప్లేటు సాంబర్'

పూనా భండార్కర్ ఓరియంటల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ క్యూరేటర్ డాక్టర్ (ఆచార్య) పి కె గోడే ఈ ఇడ్లీ దోసెల ఇతిహాసం గూర్చిన పరిశోధక వ్యాసము డాక్టర్ ఎస్ కె ఛటర్జీ వాల్యూమ్ గ్రంథములో ప్రకటింప బడింది

చాళుక్య ప్రభువైన సోమేశ్వరుడు తన "మానసోల్లాసము" గ్రంథంలో ఇడ్లీ దోసెల గూర్చి ప్రస్తావించాడు ఈ గ్రంథ కాలం క్రీ శ 1130 అన్నభోగమునే అధ్యాయంలో వివిధ భక్ష్యాలు తయారించే వివరణతో పాటు ఎనిమిదిన్నర శతాబ్దాల క్రితమే ఒక్క తమిళులలోనే గాక ఇతరుల్లో (ఆంధ్ర కర్ణాట మహారాష్ట్ర) కూడా ఈ భక్ష్యాలాదరింపబడి వట్లుంది

దోసె అప్పుడు 'ధోసక' మనబడేది పణక, మూవ, శెనగ-పెసర మినుము-బటాణీల వంటి వాటి పిండితో నూనెతో వండుకునే వారు

ఇడ్లీ ఆనాడు 'ఇడరిక'— పులిసిన మినప పిండితో గుండ్రని బిళ్ళలుగా (కుడుములు) ఉడికించి తర్వాత 'మసాలా' జల్లుకు తినే వారు అప్పట 'మసాలా' మిర్యాలు, జీలకర్ర పొడి, ఇంగువ, నేయి వీటిస్థానం నేడు కారప్పొడి ఆక్రమించింది

లక్ష్మణగణి (క్రీ శ 1143) తన ప్రాకృత "సుపాశనాహ చర్య" గ్రంథంలో ఇడ్లీ నే "ఇడరిక, ఇడ్డరియ" అన్నారు క్రీ శ 12 వ శతాబ్దంలో గుజరాతీల్లో కూడా ఇడ్లీ తినే అవకాశాలున్నట్లే గ్రంథమువలన తెలుస్తుంది

"శబ్దకోశ' మనే మహారాష్ట్ర నిఘంటువులో "ఇడరిలీ" కన్నడశబ్దంగా పేర్కొన బడింది

పులిసిన వరి, పప్పు ఉప్పు కలిసిన పిండి వంటగా చెప్పబడింది

ఆనాటి గ్రంథాల్లో ఇడ్లీని పూర్ణచంద్రునితో పోల్చారంటే, తెల్లగా, గుండ్రంగా వుండేవన్న మాట

క్రీ శ 16 వ శతాబ్దపు మహారాష్ట్ర భక్త కవి ఏకనాథుని రుక్మిణీ కల్యాణంలో "ఇడూరియా" ఇడ్లీయే

రామానుజాచార్య చరిత్రకు సంబంధించిన "శ్రీరామానుజ చంపు"లో అతిథుల నాదరించడాల్లో, భక్ష్య విశేషాలు— గుండ్రని ఇడ్లీలు, జీలకర్ర పొడి, అల్లం, ఇంగువల్లో అద్దుకొనీ, చంద్రునివలె నుండే దోసెలు నేతిలో ముంచుకునీ తినేవారు


మహారాష్ట్ర భక్త రామదాసు సమకాలికుడైన రఘునాథ నవహాస "భోజన కుతూహల" గ్రంథంలో ఇడ్లీ గూర్చి ప్రసక్తి కనబడుతుంది

ఇడ్లీల్లో అల్లం ముక్కలు, కొబ్బరి ముక్కలు, మిర్యపు గింజలు వేసుకునే అలవాటు ఆనాడూ ఉండేది

(ఆచార్య పి కె గోడే రచనలు ఆధారంగా)

స్కిన్‌డెక్స్
గజ్జి, దురదలు, పుండ్లు మొ॥
చర్మవ్యాధులకు దివ్యాంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్, మద్రాసు-30.

టామ్‌సాయర్ ప్రపంచయాత్ర
మూలం:
మార్క్ ట్వేన్
వెల రు 2-0-0
తపాలాఖర్చు ప్రత్యేకము
ఆంధ్రగ్రంథమాల - మద్రాసు 1.


ఆరోగ్యవంతులైన జనులు ప్రతిరోజూ
లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానము చేయుదురు
—అది ప్రతిదిన *మలినములోని
క్రిములను కడిగివేయును!
* మనకు ప్రతిదినం ఏర్పడేమామూలు మురికిలో క్రిములున్నాయి. మనలో ప్రతివారికి యీక్రిములవల్ల రోగాల ప్రమాదంవుంది. అందుచేతనే చాలా మంది ఆరోగ్యవంతులగు జనులు లైఫ్‌బాయ్ సబ్బుతో మురికిని మరియు క్రిములను రోజూ కడిగివేసుకొనుటవల్ల తమ ఆరోగ్యమును కాపాడుకొనుచున్నారు—అది ఆరోగ్యవంతమయిన హాయిని గలిగించును.
L. 256-X52 TL
భారత దేశంలో తయారు చేయబడినది.
LIFEBUOY SOAP
LIFEBUOY
SOAP

★ శృతిమించిన రాగం ★

(2-వ పేజీ తరువాయి)

ఇంతలో నాంచారమ్మ వీధి గుమ్మంలోంచి బిందె నీళ్ళతో ప్రవేశించి, ఆ దృశ్యం చూసి దిగ్భ్రాంతి చెంది బిందె వదిలేసి...]

నాంచారమ్మ: అయ్యో! అయ్యో! [నరసింహం కేసి తిరిగి] నీకేం పొయ్యేకాలం రోయ్ నీ మొహం మండా!

నర: (నాంచారమ్మ వైపు తిరిగి) నోరు మూసుకో గయ్యాళి ముండా! [సుశీల అడ్డు పడుతున్నా విదిలించుకుని ఎడం చేత్తో ఒక్క తోపు తోస్తాడు. నాంచారమ్మ దభీలున కుర్చీమీదికి పడి, "అయ్యో! అయ్యో!" అని ఏడుస్తూ మెల్లిగా లేచి, కొడుకును వంటింట్లోకి తీసుకెళ్ళి తలుపు గడియ వేసుకుంటుంది]

నరసింహం:-(బిగ్గరగా అరుస్తూ) ఆ వెధవ కుండల్లో సుపంపించి తేనే కాని ఇక్కణ్ణించి కదలను ..తప్పుకో... చెల్లాయ్ తప్పుకో...

సుశీ:-ఆగు అన్నయ్యా! ముందూ వెనకా ఆలోచించుకో!

నరసింహం కొడుకు గట్టిగా పట్టుకుంటుంది......వీధి గుమ్మం గుండా, చేతిలో చిన్న సూటు కేసుతో మోహన రావు ప్రవేశిస్తాడు. వెంటనే గుమ్మం దగ్గర పడేసి గబగబా వచ్చి, నరసింహం ఎత్తిన గునపానికెదురుగా నిలుచుండి......)

మోహనరావు -బావా! ఇంతవరకూ రావడానికి కారణం నేను. నా ఉపేక్ష నీ చెల్లెలికింత అవస్థ తెచ్చిపెట్టింది. మా నాన్నని కాదు నన్ను పొడిచెయ్!

నర:-అవును నువ్వే కారణం... (మీది కెళ్ళబోతాడు)

సుశీ:-[చివ్వున లేచి, మోహనరావుకి అడ్డం వచ్చి, నరసింహం వైపు తిరిగి] ఛీ! మూర్ఖుడా నీ పంతం కోసం తగాంటే నన్ను పొడిచెయ్! ఆయనమీద ఈగ వాలడానికి వీల్లేదు.

[నరసింహం శిలాప్రతిమలా క్షణం నిలబడి వెనక్కి తిరిగి, వీధి గుమ్మం వైపు రెండడుగులు వేసి, చేతిలో గునపం మెల్లిగా వదిలేసి, వెళ్ళి పోబోతాడు. మోహనరావు గబగబా వెళ్ళి నరసింహం కాళ్ళు పట్టుకుని......]

మోహన:-నన్ను క్షమించవు బావా?

నర:-(మాట్లాడడు)

మోహ:-నా ఉపేక్షే దీనంతటికీ కారణం. నన్ను క్షమించు బావా!

[ఇంతలో నాంచారమ్మ దభీలున వంటింటితలుపు తెరచుకుని వచ్చి......]

నాంచా:-అయ్యో! అయ్యో! లోపలికి రారా నాయనా! నిన్ను కూడా చంపేస్తాడూ!

మోహ:-నువ్వూరుకో అమ్మా!

"వెళ్ళగాం వార్" వీధి గుమ్మం దగ్గర పోసుమా న్ కేక వినబడుతుంది. మోహనరావు తొందరగా వీధిలో కెళ్ళి, వెళ్ళగాం కాగితంతో తిరిగివస్తాడు.]

సుశీల:-(గబగబా భర్త దగ్గరకు వచ్చి) ఏమండీ! ఎక్కణ్ణించి?

మోహన:-(విచారంగా) మీ అమ్మదగ్గర్నుంచి.

నరసింహం : సుశీల:-(ఒక్కసారిగా) ఆఁ! ఎల్లావుంది?

మోహనరావు:-(మెల్లగా) పో...... యిం......ది......

[సుశీల కెవ్వున కేక వేసి పడిపోతుంది. "అమ్మా! అమ్మా" అంటూ వంటింటిలోంచి ఏడుస్తూ వస్తుంది శారద. శారదని మోహన రావు ఎత్తుకుంటాడు. నరసింహం సుశీల దగ్గరగా కూర్చుని విసురుతూంటాడు]

నర:-(పొంగి పొర్లే దుఃఖంతో) ఏం బావా! ఇప్పుడేనా పంపిస్తావా నా చెల్లెల్ని?

మీ అమ్మని నాన్నని అడగాలా?

మోహ:- క్షమించు బావా! బుద్ధి వచ్చింది...పద ఇప్పుడే నడదాం!

నాంచారమ్మ:-(దీనంగా) మట మధ్యాహ్నం ఎక్కడికెళతావురా? రెండు మెతుకులు తినివెళ్ళరా నాయనా!

మోహన:- (కోపంగా) అక్కర్లేదు. నిన్ను, నాన్నని పిచ్చిగా గౌరవించాను. అందుకు తగిన శిక్ష విధించాడు భగవంతుడు! ఇక నుంచి మీ గడప తొక్కను. (నరసింహంతో) బండి తీసుకొస్తాను బావా!

[నాంచారమ్మ తెల్లబోయి చూస్తూ వంటింట్లో కెళ్ళిపోతోంది]

సుశీ:- [మెల్లిగా లేచి] వద్దు! బండి తీసుకురావద్దు! నేను వెళ్ళను.

శారద - నాన్నా! మనం వెళ్ళొద్దు. మామయ్యకి పిచ్చెక్కింది!

నర:- లేదమ్మా! తగ్గిపోయింది (లేచి సుశీల వైపు తిరిగి) చెల్లాయ్! నన్ను క్షమించు ఏదో ఉద్రేకంలో...

సుశీ:-అన్నయ్యా! నిన్ను క్షమించడానికి నేనెంతటి దాన్ని?... కాని, అంత ఉద్రేకం పనికిరాదు ఆలోచించకుండా మీ బావమీదికి గునపం ఎత్తావే... నామాంగళ్యం మంటగలిపిన హత్యాపాతకం ఎవరికి తగులుతుంది? కన్న తల్లి దండ్రులెందుకు? అనురాగం చూపే నీలాంటి అన్నయ్యలెందుకు?

మోహ:-సుశీ! అనవసరంగా అతన్ని బాధ పెట్టకు, బండి తీసుకొస్తాను బట్టలు సర్దుకో. నాకు మద్రాసులో ఉద్యోగం దొరికింది. అక్కడినుంచి అల్లా మద్రాస్ వెళ్ళి పోదాం! మళ్ళీ ఈపాడుకొంపకి రావద్దు!

[మోహనరావు శారదని సుశీల కందిస్తాడు. నరసింహం మెల్లిగా వెళ్ళి గోడకి తగిలించిన తన గొడుగు తీసుకుంటుండగా]

[తెర]



నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది మేహము పక్షవాతము, వీర్యనష్టము వగైరా హరించి బలము రక్తవృద్ధి కల్గించును. 20తు డబ్బి రూ. 3-4-0 పోస్టేజి ఆ 1-1-0

పి. వి. ఎ. అండ్ కో, (ఆయుర్వేద సమాజం) పెరిదేపి (పోస్టు) — నెల్లూరుజిల్లా.

రవి టాయిలెట్స్- అందముకు, వర్చస్సుకు



రవి గ్లిసరిన్ సోప్:-
అన్ని కాలములలో, ముఖ్యముగా వేసవి కాలములలో వాడదగినది. శరీరమును మృదువుగను, కాంతిగను ఉంచును.

రవి వెజిటబుల్ హెరాయిల్:
శిరోజములను విస్తారముగా పెంపొందించును. దాని చక్కని సున్నితమైన సువాసన అందరికి ఆనందము కలుగచేయును.

రవి స్నో:- ముఖవర్చస్సును కాపాడి, విలాసమును పెంపొందించును.

సోల్ ఏజెంట్లు: ది న్యూ స్టార్ & కో.,
10, వైద్యనాథ మొదలి వీధి, తండియార్పేట, మద్రాసు-21.



సర్దుకుపోవడం స్వాతంత్ర్యభంగమా?

మగవాళ్లు ఆఫీసులకు వెళ్లిన తరువాత ఇంటిపనులన్నీ చక్క బెట్టుకొని మధ్యాహ్నపు వేళ మగువలందరూ సామాన్యముగా ఒకచోట చేరుకుంటారు ఆ యింటి కబురు-ఈ యింటికబురు చెప్పుకొని, వంటకాలను పరస్పరమూ ఏకరువు పెట్టుకుండగా పసిపిల్లలు నిద్రలేస్తారు ఆ సమయములోనే పత్రికలు వస్తాయి, రేడియోలో మహిళా మండలి కార్యక్రమాలు ప్రసారమవుతాయి అప్పుడే అన్నిరకాల వస్తువులూ యిళ్ళకు అమ్మకానికి వస్తాయి పేకాటలూ, గవ్వలాటలూ అవేళే అనుకూలము ఉల్లాసముగా, వినోదకరముగా స్త్రీలు కాలక్షేపము చేయగలగటము సాయంత్రము నాలుగు గంటల వరకే ఆ తరువాత అందరూ ఎవరింటికి వారు వెళ్లి, కాఫీ ఫలహారాలు తయారుచేసి స్కూళ్ళనుంచి వచ్చేపిల్లలకు, ఆఫీసులనుంచి వచ్చే భర్తకు అందించటములో నిమగ్నలవుతారు.

మధ్యాహ్నపు కాలక్షేపము తరువాత ఇళ్లకు చేరుకోవటములో అందరూ వెనుకముందయినా, ఒక అరగంట ముందుగా శారద దిగ్గునలేచి ఇంటికి బయలుదేరుతుంది ఆమె లేవటము చూసి తక్కిన వాళ్లంతా ముసుక్కున నవ్వుతారు కాని శారద వాళ్ల నవ్వులనూ ఎగతాళి మాటలనూ లెక్క చేయకుండా వెళ్లిపోతుంది

తోటివాళ్ళందరూ ఆమె వెళ్లిన గంట వరకూ ఆ ప్రస్తావనే చేస్తారు. 'ఆయన ఇంటికి రాగానే ఈమె ఎదురుగా ఉండాలట. స్వయముగా కాఫీ ఇవ్వాలట భోజనము చేసేటప్పుడుకూడా ఎదురుగా కూర్చోవాలట ఆమె చేతులోనే వడ్డించాలట ఇంకొకరు చేసినా చికాకు పడతాడట కాని స్త్రీ స్వాతంత్ర్యముమీద, స్వేచ్ఛమీద ఉపన్యాసాలు మాత్రము అవకాశము దొరికినప్పుడల్లా ఇస్తాడు, ఏం లాభము? ఇంట్లో భార్యను కట్టుదిట్టాలలో ఉంచుతాడు. దాష్టీకపు మంతు'లని పకపక నవ్వుతారు. శారదను హేళన చేస్తారు

కాని శారద దృక్పథము వేరు. ఆమె వాదమేమంటే 'కొందరికి కొన్ని అలవాట్లు ఉంటాయి ఆ అలవాట్లలో కొందరికి పట్టింపులు ఉంటాయి తామనుకొన్నట్లుగా జరిగితేనేగాని వాళ్ళ మనసు స్వస్థత చెందదు ఆ తరువాత వాళ్లు చాలా సౌమ్యముగాను సరళముగా ప్రవర్తిస్తారు ఆయనకు ఆఫీసునుంచి రాగానే రెండు మాటలు చల్లగా మాట్లాడి, కావలసినదేదో స్వయముగా అందిస్తే ఎంతో తృప్తిగా తరువాత పనులు చేసుకొంటారు ఈ కాస్త దానికి నా స్వాతంత్ర్యము పోయేదేమున్నది - ఆయన దాష్టీకమేమున్నది? ఆ ఒక్క విషయములో తప్ప ఆయనకు వేరేపట్టింపులు లేవు. ఆయన స్వభావములో ఆ ఒక్క విషయములో ఉన్న బలహీనతను ఎదుర్కొనటములో నేను కాస్తయినా త్యాగము చేయటము తప్పా? ఇంత చదువుకొని-ఇన్ని స్వతంత్రభావాలుగల నీవు కూడా పెనిమిటి కట్టడికి లొంగిపోయావేమని తోటివారంతా హేళనచేస్తారు మమూరి కలకమంతా కు.చ. తప్పకుండా ఆచరిస్తున్నావు కాలని నవ్వుతారు. స్త్రీ స్వాతంత్ర్యానికి దీనికి సంబంధమేమిటి? ఆయన స్వభావాన్ని అర్థము చేసుకొని దానికి అనుగుణ్యముగా నేను నడుచుకోవటములోనూ, దానిని సర్దుకొని పోవటములోనూ నాకేమీ తప్పు కనబడటములేదు. అసలు వీళ్ళందరికి స్వాతంత్ర్య,

ఇల్లిందల సరస్వతీదేవి

★ సర్దుకుపోవడం స్వాతంత్ర్య భంగమా? ★

మంటే సరిఅయిన అర్థమే తెలియ వంటుంది

ఇలాగే భార్యాభర్తల నడుమ ఐకమత్యానికీ, సర్దుబాటుకూ స్త్రీ స్వాతంత్ర్యము పాలకములో పుడకవలె అడ్డుపడుతూ ఉండటము ఈ కాలములో పరిపాటయిపోయింది సాధారణముగా భార్యాభర్తలమీద పొటమరించే చిన్న చిన్న చిక్కులు-అవి సమస్యలు కావు-బహుసాధారణ విషయాలు అద్దముమీద ఆవగింజ నిలిచినంతసేపు ఉండేవాటిని స్త్రీ స్వాతంత్ర్యము అనే వజ్రాయుధముతో పరిష్కరించబోవటము అనేకచోట్ల కనబడుతుంది గదిలో బట్టలన్నీ చిందరవందరగా పడవేయటము, సమయానికి పెట్టెలోనుంచి వాటిని బయటికి తీసి ఒక్కటి వేసుకొని మిగతా వాటిని యథాప్రకారము సర్దలేక పోవటము కొందరికి అలవాటు అది ఒక చిన్న లోపమే కావచ్చుకాని స్వభావాలలో ఉన్న భరించలేనంతటి ప్రమాదకరమయిన గుణముకాదు ఈ లోపాన్ని స్త్రీలు సర్దుకోవచ్చుగాని 'మీ బట్టలు సర్దటానికి మీ నౌకరునా?' అన్న భావము ప్రకటించ తగనిది ఉద్యోగరీత్యాగాని, అవసరమయిన ఏ ఇతర పనులలోగాని నిమగ్నలయిన గృహిణులు ఇటువంటి పనులలో ఏమరవచ్చుగాని పైవిధముగా భావప్రకటన చేయటములో సబబులేదు

రాత్రిపూట చదువుకొని బల్లమీద పుస్తకాలన్నీ చిందరవందరగా పడవేసేవారు చాలామంది ఉంటారు 'ఇవన్నీ తిరిగి సర్దటానికి దాసిన లేవరు?' అని విసుకుపడితే అవ్యక్తమనిపించుకొంటుంది

ఇటువంటి చిన్నలోపాలే కాకుండా కొందరికి విచిత్రమయిన చిత్తవృత్తులు ఉంటాయి వాళ్లు భర్తతో మాట్లాడే టప్పుడు ఎదురు ప్రశ్నలువేస్తే సహించలేరు తమను అవమానము చేసినట్లుగా భావించుకొంటారు ఆ మాటలలో అసందర్భము వున్నప్పటికీ ఆ సమయానికి వినవలసిందే, విని విశ్వసించినట్లు కనబడాలి అప్పటికి ఆ మాటలలోని సారాంశాన్ని గ్రహించి, అవి తప్పకుండా పాలించేటట్లు కనబడాలి ఆ విధముగా భార్యలు ప్రవర్తించితే గాని వాళ్లకు ఉత్సాహమూ, ఉల్లాసమూ కలగవు

కొందరికి వాళ్లు మాట్లాడేటప్పుడు మరొకరితో మాట్లాడమూ, మరొక విషయముమీద భార్యలమనసు పోవటమూ సహింపరానిదిగా ఉంటుంది తమ ఆధిక్యతకు, ప్రాధాన్యతకూ ఏదో లోపము వచ్చినటు కనబడుతుంది తమయెదుట భార్యలు ఏ ఇతర పనుల్లోనో నిమగ్నమవటముకూడా సహింపరాని నిర్లక్ష్యముగా తోస్తుంది అది భార్యలు తమయెడ చిన్నచూపుచూసినటుగా భర్తలు భావించటముకూడా ఉన్నది

భార్యాభర్తలమధ్య పెద్ద పిన్నల తారతమ్యమూ అనురాగముతో కూడిన స్నేహబంధమూ కల సందర్భములో ఇద్దరిమధ్య సామరస్యాన్ని వృద్ధిచేసేవి సర్దుబాట్లు ఈ సర్దుబాట్లవల్లనే ఐకమత్యము వృద్ధిపొందటము జరుగుతుంది దీనికొరకు భార్యలు చేయవలసినపని భర్తల స్వభావాలను చక్కగా తెలిసికోవటమే స్వభావములో నిలకడగా ఉన్నది గుణము తాత్కాలికముగా కొంతసేపు పొంగి చల్లారటము చిత్తవృత్తి (Mood) లక్షణము ఈ లక్షణముగల వారితో ఎదటపడి వాదించి లాభములేదు దీనిని తగించటానికి ప్రయత్నము జరగవలసిందే గాని, ఎంతమాత్రము వాదనజరిగినా ఎదురు తిరుగుతుంది ఎదురు తిరిగినందువల్ల పరిస్థితులు విషమిస్తాయి, మరీ అధ్వాన్నమవుతాయి

భార్యాభర్తలలో ఓపికపట్టటము, తాలిమి వహించటము సామాన్యముగా స్త్రీలవంతే అవుతుంది స్వభావాలనూ, చిత్తవృత్తులను జాగ్రత్తగా పరిశీలించివారు చేయవలసిన పనే అది అయితే వీటిన్నిటినీ భార్యలు సర్దుకొని పోవటములో వారి స్వాతంత్ర్యానికేమయినా భంగమా అన్నది స్త్రీలలో కొందరికి సమస్య

స్త్రీ సాంఘిక, ఆర్థిక, విద్యా, వైజ్ఞానిక, రాజకీయ స్వాతంత్ర్యానికీ భార్యాభర్తలు తమ స్వభావాలకు అనుగుణ్యముగా పరస్పరమూ సర్దుకొని ప్రవర్తించటానికి ఏమీ సంబంధము లేదు వివేకముగల స్త్రీ తన స్వాతంత్ర్యానికీ అనుకూల దాంపత్య జీవితానికీ ముడిపెట్టదు సాంసారిక జీవితములో ప్రధానమైన ధర్మాలు బాధ్యతలు దాసచిహ్నాలుగా ఎంచుకోవటమువల్ల స్త్రీలలో కొందరికి ఏ పని చెయటానికీ నిత్యజీవితములో సందేహమూ, అనుమానమూ కలుగుతాయి సాంసారిక జీవితములోనూ, దాంపత్య జీవితములోను సమైక్యత, సామరస్యమూ ప్రధానముగా పోషింపబడవలసినవి వీటని దృష్టియందుంచుకొనే ఆడపిల్లలను అత్తవారింటికి పంపేటప్పుడు ప్రపంచ ధర్మాలను, స్వభావ వైచిత్రులను, చిత్తధర్మాలను బోధించి పంపటము ఆచారమయినది ఈ బోధలవల్లనూ, బాల బాలికలలో పెంపకపు భేదమువల్లను 12 సంవత్సరాల బాలుడికంటె ఆ వయసు బాలిక వివేకవంతురాలివలె కనబడుతుంది

ఓరిమితో కష్టాలను భరించి, చాకచక్యముతో జీవిత సమస్యలను పరిష్కరించుకొని, నేర్పుతో స్వభావాల కనుగుణ్యముగా ప్రవర్తించిన ఇల్లాండ్రకు వారికి చూపవలసిన గౌరవము చూపలేక పోవటము భర్తలపక్షమున జరిగే క్షమింపరాని పొరబాటుగా కనబడటము అసహజము కాదు తమ కష్టానికి తగిన ప్రతిఫలము భర్తలు చూపితేగాని భార్యలు తాలిమి వహించి సర్దుకోరు భార్యలు సర్దుకొంటే గాని భర్తలు ప్రతిఫలము చూపలేరు ఇవి రెండూ ఒకదానిపైన ఒకటి ఆధారపడ్డ విషయాలు వంతులు పోకుండా ఎవరి ధర్మాలను వారు సక్రమముగా వివేకముతో నిర్వర్తించుకొనవలసినదని దంపతులకు బోధించటానికి విదేశాలలో కొన్ని సంస్థలు నెలకొల్పబడ్డాయి ఆ సంస్థలలో మనస్తత్వ శాస్త్రజ్ఞులు, మనస్తత్వ వైద్యులు సలహాలు ఇస్తూ ఉంటారు మన దేశములో ఆ రకపు సంస్థలు లేకపోయినా సలహాల దారిద్ర్యము లేదు కాని కలసి మెలసి అనుకూలముతో మసలుకొనే దంపతులలో పురుషుడిని భార్యకు దాసుడనీ, భార్యను స్వాతంత్ర్యము కోల్పోయిన దాసి అని లోకము హేళన చేయక పోతే చాలు. ★

పండిత డి గోపాలాచార్యులవారి
అరుణ
గర్భాశయ రోగనివారిణి
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్) లిమిటెడ్ మద్రాసు 17

బాల సాహితి

చిన్నారి ఊహాలు

చింతా బాలంభట్లు

అమ్మా అమ్మా ఆవుదూడలా
మెళ్లోమువ్వలు కట్టవు టే।
మెళ్ళో మువ్వల గణగణ గంటలు
చిన్నినోటిలో నురగల పొంగులు
ఆవుదూడలా పరిగెడతానే।
నీ కందకనే దాటేస్తానే।

మువ్వలు మెడలో కట్టకపోతే
ఎగిరే పిట్టలతో జతగూడి,
హుషారుగా పరుగెడుతానమ్మా
దేశదేశములు చూస్తానమ్మా।

చక్కటి రెక్కలు నాకేవుంటే
చల్లగాలిలో తిరిగెదనమ్మా।
పువ్వుపువ్వుపై వాలెదనమ్మా।
తేనెతీపి రుచిచూచెదనమ్మా।

కాశ్మీరంలో గులాబీలతో
నెయ్యంకలిపిన వియ్యంపొంది
విమలభారతం సేవిస్తానే
వింతకీర్తి సంపాదిస్తానే

నాన్నే చూడకపోతే నా
అమ్మే కొట్టకపోతే నా
లిల్లీ కుక్కను వెంటబెట్టుకొని
చల్లగ లోకం తిరిగేస్తానే.



జరిగిన కథ :—

అది 1866 వ సంవత్సరం ప్రారంభం. సాగర గర్భంలో బ్రహ్మాండమైన జలజంతువేదో కనిపించిందనే వార్త ప్రపంచప్రజలను విభ్రాంతులను చేసింది. సముద్రంలో ప్రయాణంచేసే నౌకలకది ఇట్టే కనిపించి ఇట్టే మాయమయ్యేది. అమెరికా ప్రభుత్వం అబ్రహాం లింకన్ అనే యుద్ధనౌకను ఆ జలజంతువును వేటాడడాని నియమించారు. అమెరికా ప్రభుత్వ నౌకాశాఖా కార్యదర్శి హాబ్సన్ ఫ్రెంచి ప్రకృతిశాస్త్రపరిశోధకుడు ప్రొఫెసర్ ఆరోనాను ఈ విజ్ఞానయాత్రలో పాల్గొనవలసిందని ప్రార్థిస్తాడు. అతడు వెంటనే, దాని కంగీకరించి తన పరిచారకుడు కాన్సిల్ తో సహా ఓడ ఎక్కుతాడు. అబ్రహామ్‌లింకన్ క్రమక్రమంగా పసిఫిక్ ఆమహాసముద్రంలో ప్రవేశిస్తుంది. అది అలాగ కొంతదూరం ప్రయాణం చేసేసరికి కొంతదూరంలో సముద్రతరంగాలమీద ఒక పెద్ద వెలుగు కనిపించింది ఆ వెలుగు ఒక పెద్ద జలచరానికి సంబంధించినదై ఉండాలని నౌకాధికారులంతా ఊహించారు నావ దానిదగ్గిరికి పట్టించి దానిమీద ఫిరంగిగుళ్లవర్షం కురిపించారు. అబ్రహామ్‌లింకన్ తరవాత జరిగిన పోరాటంలో ఎందుకు పనికిరానిదై పోతుంది ప్రొఫెసర్ ఆరోనా, కాన్సిల్ నెడ్‌లాండులతో కలిసి ఒక జలాంతర్గామిలో ప్రవేశిస్తాడు కొంతసేపటికి ఓడనావికులు వారికి సుష్టుగా భోజనం పెడతారు. తిరిగి తమ కన్నపాపాలు రాలేదని అంతా మథనపడుతూంటే వారికి హఠాత్తుగా జలాంతర్గామి అధికారి హెచ్చరిక వినిపిస్తుంది. కెప్టెన్ నీమో ఇక ఆ ఓడలోనించి ఎవరూ బయటపడలేరని చెప్పి ప్రొఫెసరు ఆరోనాకు జలాంతర్గామి యంత్రాల రహస్యాలు తెలియజేస్తాడు. కెప్టన్ నీమో జలాంతర్గామి నడిపించేపద్ధతి అంతా ప్రొఫెసర్ ఆరోనాకు తెలియజేస్తాడు. పిమ్మట జలాంతర్గామి కిరువైపులా తెరుచుకున్న అద్దాలలోనించి అద్భుతమైన సాగరగర్భ జలచరాలు కనిపిస్తాయి ఆ తరవాత జలాంతర్గామి సాగరగర్భంలోని క్రెస్పో ద్వీపానికి బయలుదేరుతుంది. తరవాత సాగరగర్భంలో క్రెస్పోద్వీపంలో వేట జరుగుతుంది జలాంతర్గామి వానికోరో ద్వీపంమీదుగావెళ్లి గిబ్బోవాద్వీపానికి సమీపంలో నిలబడుతుంది. ఆరోనా అనుచరులతో కలిసి ఆ ద్వీపంలో ప్రవేశిస్తాడు. ముగ్గురు గిబ్బోవాద్వీపంలో వేట ముగించుకొనివస్తూండగా హఠాత్తుగా ఒకరాయి వారిదగ్గర పడుతుంది. పిమ్మట కెప్టెన్ నీమో వ్యాయామంతో ఆటవికుల నందరినీ పాదలగొట్టి వేస్తాడు.

21. పగడాల దీవిలో సమాధి


కెప్టెన్ నీమో కొంత కాలంవరకు మా ముగ్గుర్నీ మా గదిలో నుంచి ఇవతలికి రావద్దని ఆజ్ఞాపించాడు అందుచేత తెల్లవార్లు మేము మా గదిలోనే ఉండిపోయాము ఆ తెల్లవార్లు ఏమి జరిగిందో మాకేమీ తెలియలేదు. మర్నాడు లేచేసరికి నా మనస్సెంతో నిర్మలంగా ఉంది జలాంతర్గామి కూడా మళ్ళీ సముద్రం మీద తేలుతూంది

నెడ్‌లాండ్ కాన్సెలు ఇద్దరు నాటిలస్ టాపుమీద కూర్చుని ఖులాసాగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

మళ్ళీ చాలా సేపటిదాకా కెప్టెన్ నిమో నా కంటపడలేదు.

మధ్యాహ్నం రెండు గంటలయ్యేసరికి నేను నా గదిలో

అనువాదం: "వినాయక"



అడివి మనుష్యులు జలాంతర్గామిమీద తిరుగుతూ బాగా సందడిచేస్తున్నారు.
"ట్వెంటీ థౌజండ్ లీగ్స్ అండర్ ది సీ"లో జలాంతర్గామి దృశ్యం.

"అంతా గబగబా నావకేసి పరిగెత్తండి!" అన్నాను. మేము వెంటనే కాలికి బుద్ధి చెప్పవలసిన ఆవశ్యకత ఏర్పడింది

హఠాత్తుగా మా కొక నూరడుగుల దూరంలో విల్లమ్ములు చేత్తో పట్టుకొన్న ఆటవికులు ప్రత్యక్షమైనారు.

నావ ఇంకా మా కొక60 అడుగుల దూరంలో ఉంది

ఆ అడవిమనుష్యులు మామీద రాళ్లవర్షం కురిపించారు.

ఎలాంటి ఆపత్తులో ఉన్నా నెడ్‌లాండ్ తన చేతులో ఉన్న ఆహార పదార్థాలు విడిచిపెట్టదలుచుకోలేదు

ఒక చేత్తో ఒక జంతువును, ఇంకొక చేత్తో కాంగరూలను పట్టుకొని గబగబా పరిగెత్తడం మొదలుపెట్టాడు.

రెండు నిముషాల్లో సముద్ర తీరం దగ్గిరికి చేరుకొన్నాము గబగబా మా ఆయుధాలు, సంపాదించిన ఆహారపదార్థాలు నావలో పడవేసి మేమంతా నావలో ప్రవేశించాము వెంటనే తెడ్లు వెయ్యడం మొదలుపెట్టాము

అంతలో ఒక వందమంది ఆటవికులు పెద్దగా కేకలు పెడుతూ సముద్రంలో ప్రవేశించారు అలాగ కేకలు పెడుతూ గుండెలోతు నీళ్ళలో ప్రవేశించారు. పోని అప్పుడైనా జలాంతర్గామిలో ఉన్న జనం వాళ్ళరాక గుర్తిస్తారేమోనని అనుకున్నాను.

కాని అలాంటి ఆశ ఏమీ కనిపించలేదు. మేము తొందరగా మా నావ దిగి జలాంతర్గామిలో ప్రవేశించాము.

నేను లోపలికి వెళ్లేసరికి కెప్టెన్ నీమో హాయిగా ఫిడేలు వాయిస్తూ కూర్చున్నాడు.

"కెప్టెన్!" అని పలకరించాను.

అతడు నా మాట వినిపించుకోలేదు

తరవాత నే నతని చెయ్యి పట్టుకొని గట్టిగా పలకరించాను

"ఓహో! మీరా! కులాసాగా తిరిగివచ్చారా?" అన్నాడు కెప్టెన్.

"కులాసాగానే తిరిగి వచ్చాము గాని దురదృష్టవశాత్తు కొంతమంది



తరువాత, ఆ శవపేటిక వాహకులు నలుగురు నెమ్మదిగా ఆ పేటిక సమాధిలో పెట్టారు.

★ సాగరగర్భంలో సాహసయాత్ర ★

గర్భంలో ప్రయాణం చెయ్యాలని ఉందా?"

"మా వాళ్ళందరితో కలిసేనా?" అన్నాను.

"వాళ్లు కూడా వస్తే మరీ మంచిది."

"మీ యిష్ట ప్రకారం చేస్తాము."

"అయితే సాగరగర్భంలో ప్రవేశించే దుస్తులు వేసుకుని ప్రయాణానికి తయారుగా ఉండండి!"

నేను వెంటనే వెళ్ళి ఆ సంగతి నెడ్ లాండ్ తోను, కాన్సిలుతోను చెప్పాను.

పొద్దున్న 8 గంటలయ్యేసరికి మేమంతా సాగరగర్భంలో సంచరించడానికి అనుకూలమైన దుస్తులు వేసుకొన్నాము.

కెప్టెన్ నీమో ఇంకా పది పన్నెండుగురు నావికులతో కలిసి ప్రయాణానికి సిద్ధమయ్యాడు.

మేమంతా వెంటనే సాగర గర్భంలో ప్రవేశించాము.

పదిహేను నిలువుల లోతుకు దిగేసరికి మా కాళ్ళకింద నేల తగిలింది. నాటిలస్ ఆ ప్రాంతంలోనే ఆగిపోయింది.

మేము నెమ్మదిగా నడక ప్రారంభించాము. మా కాళ్ళకు తగిలిన నేల సామాన్యంగా ఇంతకు పూర్వం చూచిన నేలలా కనిపించ లేదు. ఇక్కడ ఇసక కాని, పచ్చిక బీళ్లు గాని పొదలుగాని ఏమీ కనిపించ లేదు. అదంతా చాలా విచిత్రంగా కనిపించింది. మేమంతా బాగా పరిశీలనగా చూచాము. అవి పగడాల దీవి.

మేమంతా ఆ పగడాల గుట్ట గట్టంటే నడక సాగించాము. అక్కడ కనిపించిన అద్భుత దృశ్యాలు వర్ణించడమంటే మాటలతో పనిగాదు. ఆ ప్రాంతంలో కొన్ని పగడపు గుట్టలు ఆకాశం మీదినించి నేలమీదికి పెరుగుతూన్నట్లున్నాయి. వాటి మీద విద్యుద్దీపకాంతి పడగానే అవి చిత్ర విచిత్రమైన రంగులతో మెరిసిపోయాయి. వాటి మీద రంగు రంగుల చేపలటూ యిటూ పచార్లు సాగించాయి. అవ్వన్నీ చిత్రవిచిత్రమైనచిన్న చిన్న పిట్టల్లా మెరిసిపోయాయి. నేను ఆ పగడాల చెట్లు కొన్ని జాగ్రత్త చెయ్యాలని ఎంతైనా ఉబలాటపడ్డాను.

అలాగ రెండుగంటలు నడిచి మేమింకా లోతుగా వెళ్ళిపోయాము. అప్పటికి మేమించుమించుగా 150 నిలువుల లోతు నీటిలోకి దిగిపోయాము. అక్కడ అత్యద్భుతమైన పగడాల అడివి ప్రత్యక్షమైంది.

విద్యుద్దీపిక వెలుగులో ఆ అడవి అంతా ఒక పెద్ద ఇంద్రజాలంలా కనబడింది. ఆ దృశ్యం మాటలతో వర్ణించే శక్తే ఉంటేనా? ఇంకేంగావాలి! అనిపించింది నాకు.

అంతలో కెప్టెన్ నీమో తన నడక ఆపివేశాడు. అతని అనుచరులుకూడా నడక ఆపివేసి అతని చుట్టూ అర్థవలయాకారంలో నిలుచున్నారు. వారిలో నలుగురు జమాజట్టీలలాంటి మనుష్యులు పెట్టెలాంటి వస్తువేదో మోస్తున్నారు.

మేమంతా కలిసి ఒక పెద్ద మైదానంలో ప్రవేశించాము. మా విద్యుద్దీపకాంతులతో ఆ ప్రదేశం అంతా సంధ్యాకాశాగం ప్రసరించినట్లయింది.

నెడ్‌లాండ్ కౌన్సెలు ఇద్దరు నా పక్కగా నిలుచున్నారు. మా కెదురుగా పగడాలతో తయారు చేసిన సిలువ నిలబెట్టారు.

అంతలో కెప్టెన్ నీమో ఆజ్ఞ ప్రకారం నలుగురు మనుష్యులొక సమాధి తయారు చేశారు.

అప్పటికి నా కదంతా బాగా బోధపడింది.

నిన్న రాత్రి చనిపోయిన వ్యక్తిని సమాధి చెయ్యడానికే కెప్టెన్ నీమో ఇక్కడికి వచ్చాడన్నమాట! ఈ మనుష్యులంతా అతగాడి కోసమే ఈ సమాధి తయారు చేస్తున్నారన్నమాట. అతనిమీద గౌరవం కొద్దీ సాగరగర్భంలో ఆ మనోహరమైన సమాధి ఏర్పాటు చేశారన్నమాట!

తరవాత, ఆ శవపేటిక వాహకులు నలుగురు నెమ్మదిగా ఆ పేటిక సమాధిలో పెట్టారు.

కెప్టెన్ నీమో అనుచరులతో సహా సమాధి కెదురుగా సాగిలబడ్డాడు. మేము ముగ్గురముకూడా ఎంతో భక్తిశ్రద్ధలతో ఆ సమాధి కెదురుగా సాగిలపడ్డాము.

మా తరవాత కెప్టెన్ నీమో, అతని అనుచరులు మళ్ళీ సాగిలపడ్డారు. తరవాత అందరు ఎంతో గౌరవంగా ఆ సమాధికి వీడ్కోలిచ్చారు.

పిమ్మట మేమంతా తిరిగీ జలాంతర్గామికి బయలుదేరాము.

ఆ వేళ జరిగినవన్నీ తలుచుకుంటూంటే నా మనస్సులో చాలా ఆందోళన బయలుదేరింది. జలాంతర్గామి టాపుమీదికి వెళ్ళి కూర్చున్నాను. కెప్టెన్ నీమోకూడా అక్కడికి వచ్చాడు. నే నడిగాను:

"అయితే అతను నిన్నటి రోజు రాత్రే చనిపోయాడన్నమాట!"

"అవును ప్రొఫెసర్!"

"ఆ పగడపు దీవిలో తన సహచరుల పక్కన సుఖంగా నిద్రిస్తున్నాడన్నమాట!"

"అవును! మాకు తప్ప అతని సంగతి మరింకెవ్వరికీ తెలియదు. పగడపు పురుగులు అతని సమాధి అంతా పగడాల సమాధిగా మార్చివేస్తాయి."

ఆ తరవాత కెప్టెన్ రెండు చేతులతోను, కళ్ళు కప్పుకుని అతి కష్టం మీద తన దుఃఖోద్రేకం అణిచివేసుకోగలిగాడు. నెమ్మదిగా సమాధానం ఇచ్చాడు.

"మా కందరికీ సమాధి ప్రదేశం అదే!"

"అక్కడ మీ ప్రశాంత మృత్యునిద్ర భంగపరిచేవారెవరు ఉండరన్నమాట! మత్స్యాలు కూడా అంతలోతుకి వెళ్లలేవు!" అన్నాను.

"మత్స్యాలేకాదు. మనుష్యులెవరు మరి మా దరిమానానికి కూడా చేరుకోలేరు." అన్నాడు కెప్టెన్.

...ఇంకా వుంది.

బొమ్మల కథల పుస్తకం

మొదటి భాగం


(మిత్రభేదం, మిత్రలాభం)

కర్త: కీ॥ శే॥

విశ్వాత్ముల నరసింహమూర్తి

వెల: రూ. 1-8-0

ఆంధ్రగ్రంథమాల, మద్రాసు -1



అవంతి రాజ్యాన్ని అనురూపుడు ప్రజానురంజకంగా పరిపాలించే రోజులవి. అతని చక్కని పరిపాలనలో యుద్ధాలనేవి లేక ప్రజలు శాంతితో జీవించేవారు. సరియైన కాలంలో వానలు కురిసి పంటలు చక్కగా పండేవి. ఆ విధంగా అనురూపుడు రాజ్యపాలన చేస్తూన్న సమయంలో ఒకరోజు ఒక బ్రాహ్మణుడు కొలువుకూటాన్ని ప్రవేశించి యిలా మొరపెట్టుకున్నాడు — "మహారాజా! సుఖశాంతులతో చక్కగా సాగుతూన్న మీ పరిపాలనలో నాకు కలిగిన యీ ఆపత్తు నుండి మీరే రక్షించాలి. నాకున్నది నాలుగెకరాల పొలం. ఇందులో నా కుటుంబపోషణకు కావలసిన ధాన్యం పండించుకుంటున్నాను. ఏమి మాయో తెలియదు గాని, యీరోజు తెల్లవారుజామున

వెళ్ళి చూస్తే ఒక ఎకరం భూమిలో పైరు లేదు. అంతా చిత్రంగా ఉన్నది. ఈ పొలం మినహాయిస్తే నాకు ఆస్థి అంటూ లేదు. నన్ను మీరే రక్షించాలి..నా పొలంలో పండినపంట నాకు దక్కేటట్లు చేయాలి" అని ప్రార్థించాడు.

మహారాజు బ్రాహ్మణుని మొర విన్నాడు. తన కుమారులైన సురూప, విరూప, సుబుద్ధులను పిలిచి "నాయనలారా! ప్రజాసంరక్షణ మన కర్తవ్యం. మీలో ఒకరు వెళ్ళి నేటిరాత్రి బ్రాహ్మణుని పొలాన్ని కావలాకాయండి" అన్నాడు. తండ్రి ఆజ్ఞప్రకారం సురూపుడు బ్రాహ్మణుని పొలం కావలా కాయటానికి వెళ్లాడు. కాని అతనికి అర్థరాత్రి వేళకు నిద్రవచ్చేసింది. తెల్లవారి లేచి చూచేసరికి మరొక ఎకరంలో పైరు మాయమయింది. రెండవ రోజు విరూపుడు సర్వసన్నద్ధుడై కావలాకు వెళ్లాడు. ప్రయత్నించి రెండవ జామువరకు మేల్కొనగలిగాడుగాని, ఆ తరువాత నిద్రపోయాడు. తెల్లవారి లేచిచూస్తే మరో ఎకరం బీడై ఉన్నది.

మూడవరోజు మహారాజు స్వయంగా కావలాకు వెళ్దామనుకున్నాడు కాని మూడవ కొడుకైన సుబుద్ధి ఆయనను వారించి— "తండ్రీ! నేనుండగా మీ కెందుకింత కష్టం. ఈరోజు నేను బ్రాహ్మణుడి పొలాన్ని జాగ్రత్తగా కావలా కాస్తాను." అని చెప్పి బయలుదేరి వెళ్ళాడు. నిద్రరాకుండా వుండటానికై అతనొక ఉపాయం తోచింది. ఎడమచేతి బొటనవ్రేలిని కత్తితో తెగగొట్టుకున్నాడు. ఆ బాధవలన నిద్రరాలేదు. మూడవజామున అతనికి తూర్పు వైపు ఏదో కాంతి కనుపించింది. ఆ కాంతి క్రమంగా ఒక గుఱ్ఱం ఆకారంలోనికి మారి పొలంలో జొరబడి పైరు మేయసాగింది. సుబుద్ధి దానిని గట్టిగా పట్టుకున్నాడు. ఆ గుఱ్ఱం విచిత్రంగా యిలా మాట్లాడసాగింది— "రాజకుమారా! నేను దేవలోకపు అశ్వాన్ని. నన్ను వదిలిపెట్టు... ఇకముందు నేను బ్రాహ్మణుని పైరు మేయను. అంతేగాక అవసరం వచ్చినప్పుడు నీకు సహాయం చేస్తాను" అన్నది. సుబుద్ధి దాన్ని వదిలేశాడు.ఎలా వచ్చిందో అలాగే ఆ గుఱ్ఱం ఆకాశాన ఎగిరిపోయింది.

బ్రాహ్మణ ధనాన్ని కాపాడలేక పోయిన పెద్ద కుమారులు సురూప, విరూపుల నిద్దరినీ రాజ్యంనుంచి తరిమేశాడు మహారాజు అనురూపుడు. అన్నలను విడిచిపెట్టలేక పోయిన సుబుద్ధి చాటుగా వారిని అనుసరించాడు. అతని మంచి మనసును గ్రహించలేకపోయిన సురూప, విరూపులు తాము అవమానం పొందటానికి అతనే కారకుడయ్యాడన్న రోషంతో సుబుద్ధిని చావచితక తన్నారు. చంపివేద్దామనుకున్నారు గానీ, యింతలోనే సురూపుడు "అనవసరంగా చంపటం దేనికీ! మనదగ్గరే సేవకుడుగా నియమించుకుందాం" అన్నాడు. సుబుద్ధి సేవకుడై పోయాడు. అన్నల,మాటలకు ఎదురుచెప్పలేక.

నడిచి, నడిచి చివరకు వాళ్లొక ఊరు చేరుకున్నారు. ఆ వూరిపేరు విశాలిని. కుశాగ్రబుద్ధి ఆ పట్టణాన్ని ఏలే మహారాజు. పట్టణంలో ప్రవేశించి విశేషాలు తెలుసుకుంటూన్న సురూప, విరూప, సుబుద్ధులకు ఒక వార్త తెలిసింది. ఆరోజే మహారాజు కుశాగ్రబుద్ధి అందాలబరిణయైన తన కూతురుకు స్వయంవరం చాటించాడు. రాజభవనంపైనుంచి గుఱ్ఱంతో దూకగల వీరునికి తన కుమార్తెనిచ్చి వివాహం చేస్తానన్నారు. సుబుద్ధిని ఊరిబయట పాడుబడ్డ సత్రంలో బంధించి సురూప విరూపులు స్వయంవరానికి బయలుదేరారు. అనేకమంది రాజకుమారులు వివిధ దేశాలనుండి అక్కడకు వచ్చారు. ఒక్కొక్కరు ఎన్నోసార్లు ప్రయత్నించారుగాని విజయం పొందలేక పోయారు. సురూపవిరూపులుకూడా అపజయాన్ని అంగీకరించకతప్పలేదు

పాడుబడ్డ సత్రంలో బంధింపబడ్డ సుబుద్ధికి బ్రాహ్మణుని పొలంలో తను వదిలిన దేవతాశ్వం జ్ఞాపకానికి వచ్చింది. ఒక్కసారి దాన్ని తలచుకొన్నాడు. ఇచ్చిన మాట ప్రకారం దేవతాశ్వం ప్రత్యక్షమయింది. గదితలుపులు విడివడ్డాయి. సుబుద్ధి ఆ గుఱ్ఱంతో సహా స్వయంవర మంటపానికి వచ్చాడు. ఆ గుఱ్ఱాన్ని ఎక్కి ఒక్కసారిగా రాజభవనంపైనుంచి దూకేశాడు. కుశాగ్రబుద్ధి సంతోషించి తన కుమార్తెను అతనికిచ్చి పరిణయం చేశాడు. రాజమార్తె పూలమాల అతని కంఠాన్ని అలంకరించింది. ఈవార్తవిని సంతోషించిన అనురూప మహారాజు సుబుద్ధిని అవంతీరాజ్యానికి పట్టాభిషిక్తుణ్ణి చేశాడు. ★

పిచ్చిదాని గోడు

"ఓసేయ్ పిచ్చిదానా...ఇదుగో నీ బాబు" అంటూ దూరంగా పరుగెత్తాడు ఒక కుర్రాడు.

"ఏడీ నా బాబు... బాబు ఎక్కడ?" అని ఆశగా చూచింది అవ్వ. పిల్లలమూక పకపకా నవ్వారు. అవ్వకు ఆవేశం వచ్చింది. జుట్టు పీక్కుని, చేయి గట్టిగా కొరుక్కుంది. అదే గుర్తు అల్లరి మూకకు. ఇక ఆ ప్రాంతంలోనే తిరుగుతారు. అయితే రఘు కదల్లేదు. అవ్వ మీద ఎక్కడలేని జాలి జనించింది.

"ఎవరవ్వా బాబు?" అని ప్రశ్నించాడు. చేతికర్రను నేలకు కొడుతూ, పిచ్చిగా నవ్వింది అవ్వ. రఘుకు ఏమీ అర్థం కాలేదు. మళ్లీ అడిగాడు.

"ఎవరవ్వా బాబు?" అని. ఈసారి అవ్వ ఎంతో దీనంగా చూచింది రఘు వేపు. ఆ చూపుల్లో వెఱ్ఱితనం పుట్టి పడుతోంది. రఘు కంగారుపడి "ఎందుకలా చూస్తావ్?" అంటూనే అడుగులు వెనక్కు వేయసాగాడు. అవ్వ వింతగా నవ్వింది. "వట్టి పిచ్చిది" అను కుంటూ పరుగు లంకించుకున్నాడు రఘు.

"ఏరా రఘు! ఎందుకలా పరుగెత్తుతున్నావ్" అన్నాడు మునలయ్య ఎదురు తగిలి.

"ఆఁ—ఏం లేదు తాతా... పిచ్చిది..."

"పిచ్చిది కాదు రఘూ. అమె ఒకనాడు మంచిదే...కాని మంచి జీవితం అనుభవించే అదృష్ట వంతురాలు కాలేకపోయింది.

"ఎందుకని తాతా" అమాయకంగా అడిగాడు రఘు.

"అదంతా ఒక పెద్ద గాథ...విన దలచుకుంటే నాతో పొలం వచ్చేయి. చెప్తా" అని తాత అనడం తడవు రఘు చంక లెగరేశాడు వస్తానని. పిచ్చిదాని కథ వినాలని, రఘుకు ఎంతో ఉత్సాహం కలిగింది. తను విని, మిత్రబృందానికి చెప్పి, నవ్వించి, కవ్వించ వచ్చుననే పసితనపు సంబరంతో తాత వెంట నడక సాగించాడు రఘు.

"పది సంవత్సరాల క్రితం రైతు రామయ్యగారి కుటుంబం అష్టైశ్వర్యాలతో తులతూగుతూండేది. ఆ ఊళ్ళో చెప్పుకోదగిన ధనవంతుడు, ధర్మబుద్ధి గలవాడు, ఆరోజుల్లో రామయ్యొక్కడే. తల్లి, తండ్రి చిన్నతనంలో చనిపోయినా, బాల్యదశలో వున్న తమ్ముణ్ణి, బహు గారాబంగా పెంచి పెద్ద జేశాడు. అయితే తమ్ముడు విశ్వాస ఘాతకుడుగా మారి, చివరకు రామయ్య వంశాన్నే నిర్మూలం గావించాడు. పరమ కిరాతకుడు" తాత ఆవేశంతో పళ్లు కొరికాడు.

"ఏం చేశాడేమిటి?" అని రఘు తాత ప్రక్కకి చేరాడు.

"పవిత్రమూర్తి, ఆదర్శసతి రామయ్యగారి భార్య యశోదాదేవి. ఆ దంపతుల ముద్దుబిడ్డడే నాగేంద్రబాబు. అల్లారు ముద్దుగా పెంచుతుండేవారు రామయ్యగారు. నాగేంద్రబాబును విడిచి ఒక్క క్షణమైనా ఉండేవారు కాదంటే ఆశ్చర్యం లేదు. నాగేంద్ర బాబు భావిజీవితం గురించి అనేక తియ్యని కలలు గన్నారు రామయ్య దంపతులు.

బాబుకు మూడువళ్లు వచ్చినయి. రామయ్యగారు మంచమెక్కారు. బాబు పసిముఖాన్ని చూచి తీరనివ్యధతో కుమిలిపోయేవారు. ఆ వేదనవల్ల రోగం మరింత ముదిరిపోయి, రామయ్యగారిని తుది ఘడియలకు తెచ్చింది. కట్టుకున్న ఆకాశహార్మ్యాలన్నీ కుప్పగా కూలిపోయినయ్. రామయ్యగారి హృదయంలో చీకటి - వెలుగులు కొంతకాలం పోరాటం సలిపాయి... కన్నుమూస్తూ అన్నారు తమ్ముడితో...

"తమ్ముడూ... నా గారాబు కొడుకు...నాగేంద్ర బాబును ఎట్లా సాకుతావో? భగవంతుని దృష్టిలో నాజీవితం సమాప్తమైంది. మానవాతీతుని ఆజ్ఞ మీరేందుకు మానవుని తరమా నాయనా?" అని

'సింహశ్రీ'

కన్నీరు కారుస్తూ కళ్లు మూశారు రామయ్యగారు."

"ఆతర్వాత ఏం జరిగింది తాతా?" అని ఏడుస్తూ అడిగాడు, కథలో లీనమై వింటున్న రఘు.

"క్రూరస్వభావుడు, దుష్టుడు అయిన రామయ్య తమ్ముడు...నిర్దయగా...తల్లి సమానురాలైన వదిన యశోదాదేవిని...నాగేంద్రబాబును ఇంటినుంచి తరిమివేశాడు" తాత ఒక్కక్షణం ఆగిపోయాడు.

"ఎందుకు తాతా?"

"అదే నాయనా మానవ జీవితంలో వున్న మహత్తర విషయం. తమ్మునికి దురాశ కలిగింది. అన్న ఆస్తి కాజేయాలనుకున్నాడు. ధన తృష్ణ కలవాడికి...కళ్ళకు పొరలు క్రమ్ముతాయ్ రఘూ! వాడికి ఏ చెట్టును చూచినా, ఏ పుట్టను చూచినా డబ్బు...డబ్బే తాండవ మాడుతున్నట్టు భ్రమ కలుగుతుంది. హృదయం పాషాణం చేసుకుని ఆ దాహం తీర్చుకుంటాడు. మంచీ - చెడునూ...గౌరవ మర్యాదలను ఎంచుకోలేడు ... బాహ్య ప్రపంచమంతా అర్థం లేనిదిగా అవుపిస్తుంది.

ధనాకాంక్షతో తల్లీ కొడుకులనుతీరనికష్టాలకు లోను చేశాడు. ఒక చిన్నతోటమాత్రం ఇవ్వాలని అతనికి ధర్మంగా తోచింది. అనుకున్న విధంగా ఆచరించాడు."

"అయితే నాగేంద్రబాబు బీద వాడైపోయాడన్న మాట పాపం!" అని గుడ్ల నీరు పెట్టుకున్నాడురఘు.

"ఔను రఘూ...అతి దుర్భర జీవితాన్ని గడిపారు మరి నాలుగేండ్లు. వస్తున్న పూటలున్నాయంటే అతిశయోక్తి కాదు. బంగారుసౌధంలో విహరించిన యశోదాదేవి, కడకు పూరి గుడిసెలో పడుకోవలసి వచ్చింది. పరమాన్నం తిన్న ఆ ఇల్లాలు కారవు మెతుకులుకూడ నోచుకోలేక పోయింది."

"ఎన్ని కష్టాలొచ్చాయి తాతా?"

"ఇంకా విను రఘూ. తమ్మునికి రానురాను ఒక భయమేర్పడింది. బాబు పెద్దవాడై ఆస్తికోసం దావా జరుపుతాడనే ధృఢనమ్మకం తమ్ముని గుండెల్లో సూదై గ్రుచ్చుకుంది. దాంతో రాక్షసత్వం విజృంభించింది అతనిలో."

"ఏం చేశాడేం?" అలాగే నోరు తెరిచేశాడు రఘు.

"అది చక్కని వెన్నెలరాత్రి. పిల్లలంతా కేరింతలు కొడుతున్నారు చంద్రుని చూచి. బాబు కూడా వచ్చాడు ఆడుకోటానికి. తమ్ముడికి అది ఒక మంచి అవకాశంగా తోచింది బాబును హత మార్చేందుకు.

"బాబూ మిఠాయి!" అని ఆశ చూపించాడు. బాబు వెంటబడ్డాడు. తమ్ముడు పరుగుతీశాడు. అలా పరుగిడి...పరుగిడి ఒక బావిదాకా వెళ్లి ఆగిపోయాడు.

"కావాలిమిఠాయి" అని బాబు మరింత వేగంగా పరుగు తీశాడు. తమ్ముడు బావి చుట్టూ తిరిగాడు. మిఠాయి కోసం బాబుకూడ బావి చుట్టూ అల్లీ బిల్లిగ తిరిగాడు."

"ఆఁ...తిరిగి"

"ఇంకేముంది రఘూ! తిరిగితిరిగి కళ్లు తిరిగి, బావిలోకి జారాడు"

"హాఁ" అని పెద్దగా అరిచాడు రఘు.

"ఔను రఘూ! ఎలాంటి వానికి ఏ గతి పట్టిందో చూశావా? దైవ సమానమైన భర్త గతించిపోయాడు. కడుపుకు తిండి కరువైపోయింది. బాబు అకాలమరణంతో యశోదాదేవి కడుపుకోతకు కుమిలిపోయింది. లోలోన నవ్వుకోవడం... జుట్టు పీకబోసుకోవడం మొదలైన పిచ్చి లక్షణాలు బయల్దేరినయ్... ఈ వెర్రి ప్రపంచాన్ని చూచి నవ్వుతుందామె. అమాయకులైన పసిపిల్లలను ప్రేమగా పలకరిస్తుంది... అంతలో మళ్లీ నవ్వుతుంది. ఆనవ్వు చాటున ఎంత విషాదం ఇమిడివుందో ఎవరి కెరుక? అందాక ఎందుకు రఘూ నీకు తెలుసూ?" అని ప్రశ్నించాడు తాత.

"నాకేం తెలుసు తాతా"

"నిజమే! నీకేం తెలుస్తుంది. ఆ పతివ్రతామూర్తి యశోదాదేవే మన ఊళ్ళో పిచ్చిది రఘూ. ఆమెను చూచి అందరూ హేళన చేస్తారు. పిల్లలు రాళ్లు విసురుతారు. కాని అకళంకమైన ఆ మాతృమూర్తి హృదయానికి అవన్నీ గడ్డిపోచతో సమానం...ఇదీ రఘూ, పిచ్చిదాని కథ" అని ముగించాడు తాత. రఘు కళ్ళల్లో నీళ్లు గిర్రున తిరిగినయ్.

"కథ బావుందా రఘూ" అన్నాడు తాత.

"బాగానే ఉంది తాతా...కాని అంతా ఏడుపే" అని ఇంటికి దారి తీశాడు. రఘు తన్మయత్వానికి ఆశ్చర్యపోతూ తాత అడుగువేయ సాగాడు వెంటవెంటనే. ★



"పలుకరాదటే చిలుకా."

—ఫోటో : జి. ఎస్ శర్మ.

★ అవకాశవాదులు ★

బావగారినంటే కళ్లు పోతాయ్! ఆయన కందమూల ఫలాలు తప్పిస్తే మాంసాహారం భుజింపరు! తెలుసా!" అన్నది మార్జాలం!

"అలాగా! ఓరి పిచ్చినాయనమ్మలూ, మీ వేదాంతాలు నీతి శాస్త్రాలూ, అలా కట్టిపెట్టండి! ఆకలిగా ఉన్నప్పుడు ఆహారం సంపాదించుకోవడంలో, తప్పేముంది? కందమూలాలు, కష్టపడి పనిచేయలేక, ముక్కుమూసుకొని, మూలకూర్చొనే మునిరాయుళ్ళకుగాని, మనకెందుకూ? అసలు సంగతేమిటంటే,- సృష్టిలో కొన్ని జీవరాసుల్ని, విధాత, మన ఆహారంకోసమే సృష్టించాడు! అంతెందుకూ మాంసాహారం కన్పించినపుడు తినడం మట్టుకు మానను! అది నావల్ల అయే పని గాదు! మీరు మాంసాహారం మానేస్తే నాకేమీ అభ్యంతరం లేదు. ఎక్కడైనా మటాజోటిగాళ్లకు కాస్త ఆహారమైనా చిక్కుతుంది!" అంటూ తోడేలు చిట్టడవిలోనికి పారిపోయింది!

నక్క, పిల్లి, ఆశ్చర్యపోతూ, తోడేలు వెళ్ళినవైపే చూస్తూ, ఒక్క క్షణం స్తబ్ధంగా వుండిపోయాయి.

'ఎంత భయానక దృశ్యం! నెత్తురు ఓడుతున్న ఆ గొర్రెపిల్లను చూడగానే, నిజంగా నాకేడుపొచ్చింది!" అన్నది పిల్లి కన్నీళ్లు కారుస్తూ!

నక్క ముఖంలో గాంభీర్యం

తంగా ప్రవర్తించటం సహించలేక పోయింది. ఒక రోజున అక్కడే పీఠం వేసుకు కూర్చుని కారణం చెప్పనిదే వదలనని సత్యాగ్రహం చేసింది. తప్పించుకోలేక వేప యిలా చెప్పింది.

చిట్టిపాపా ఎలా చెప్పను
ముందు వచ్చే గతిని తలచి
తలచి తలచి ఏడ్చినాను
ఏళ్లుగడచి ముసలినైతి
ఎంతో కాలం బ్రతుకబోను
ఆకులన్నీ రాలిపోయి
కొమ్మలన్నీ పెళుసువారి
అంత్యకాలం సమీపించె
నిన్ను విడిచి ఎలాపోదు
ఇదేనమ్మా — నాకుచింత.

చెప్పలేక, చెప్పలేక, ఆగి, ఆగి చిట్టిపాపకు చెప్పింది. చిట్టి పాప చింతించింది. భయపడింది — వేప లేకపోతే ఎలా? వేపనీడల్లో, చల్లగా, హాయిగా ఆడుకునే చిట్టి పాపకు కన్నీరాగలేదు. కన్నీరు మున్నీరుగా కారింది. కన్నీరు కారినకొద్దీ పాప పట్టుదల హెచ్చింది. ఏమయినా సరే వేపను బ్రతికించాలి.


అదే మొదలు — పాప యింటికైనా వెళ్లలేదు. పద్మాసనం వేసుకుని కూర్చుని భగవంతుణ్ణి ధ్యానం చేయటం మొదలుపెట్టింది. గంటలు, రోజులు, వారాలు గడిచిపోతున్నాయి. వేప తనకు రాబోయే దుర్గతిని తలచుకుని ఏడవగలదా — లేక తన ముద్దుపాప స్థితినిచూచి బాధపడగలదా — ఏమీ తోచక ఏడుస్తున్నది — ఆకులు రాలుస్తున్నది — ఎండ బాధ తగలకుండా పాపకు ఆ ఆకులు చక్కని రక్షణ యిస్తున్నాయి.

పాప నింటికి తీసుకుపోదామని పాప తల్లి ఎంతో ప్రయత్నించింది. తండ్రీ ఎంతో చెప్పాడు. కాని పాప ప్రతిజ్ఞ, దీక్ష అంతటివి! — ఎవ్వరూ భగ్నం చేయలేరు. పాప తల్లి పాపకు వేపచేత కూడ చెప్పించింది. కాని పాప దీక్ష సడలలేదు చేసేది లేక తల్లికూడ పాపకు రక్షణగా అక్కడే కూర్చున్నది.

నెల గడిచింది. వేప మోడయింది. ఇక పాపకు నీడైనా యివ్వలేనే అని విచారించింది. పాప కల



రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఇటీవల మద్రాసులో సంగీత నాటక సంఘం ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్నారు.
[illegible]



క్రీడారంగం   ఫొటో : వి. దుర్గాప్రసాద్.

“కొండామీది వెండిగిన్నె, కొక్కిరాజా కాలూ విరిగె”

★ వేప పూసింది ★

నట తీరేటట్లుగా చల్లని గాలినైనా వీచలేనే అని చింతించింది. ఏం చేస్తుంది - అంతా విధివిలాసం!

గోరుచుట్టుమీద రోకటి పోటన్నట్లు ఒకరోజు బ్రహ్మాండంగా ముసురుపట్టింది. మారుతుడు విజృంభించాడు. వరుణుడూ, వాయువూ కలిసి ఏమయినా చేయగలరు— ఉప్పెనలా నీరువచ్చి ముసలి వేపను మొదలంటా కోసివేయగలదు. తుపానులా గాలి వీచి వేపను, వ్రేళ్ళతో సహా పెకలించి వేయగలదు. ఏది జరిగినా పాపకు ప్రమాదమే—

ఈ విషయాన్ని గమనించింది మంచిదైన పాపల దేవత. పాపను రక్షించటమే కాక పాపకు ప్రియమైన వేపనుకూడ రక్షించాలని నిశ్చయించుకున్నది. వెంటనే తన శక్తినంతా వినియోగించి, బలంగా వూదింది. మేఘం చెదిరిపోయింది స్నేహితుడు పారిపోయాడని విని మారుతుడు కూడ వెన్నిచ్చి పారిపోయాడు

దేవత సంతోషించి పాప ముందు సాక్షాత్కరించింది. ‘పాపా, నీ వేపకేమీ ఫరవా లేదు. నీ దీక్ష వేపను రక్షించింది. ఇక లేచి అన్నం తినమ్మా’ అన్నది.

పాప నమ్మలేక వేపవైపు చూచింది వేప ఆకులు రాలి దిశిగా చాల దీనస్థితిలో కనపడ్డది. దేవత మోసం చేసినట్లుగా పాప భావించింది.

‘ఇంకా వేప యిలాగే వున్నదేం. నన్ను మరిపించాలని చూస్తున్నావ్’ అన్నది కోపంగా.

చిటుకోపం పాప ముఖాని కందం తెచ్చింది. దేవత పాపను ఒళ్ళోకి తీసుకుని ‘ఇక నీ వేప కే భయమూ లేదు రెండురోజు లాగు. నా స్నేహితుడు వసంతుణ్ణి పంపించి వేపను సర్వాంగ సుందరంగా చేస్తాను. నామాట నమ్ముతావా’ అన్నది. పాప ఆలోచిస్తున్నది.

‘దేవతల మాటలు నమ్మాలమ్మా’ అని బుజ్జగిస్తూ చెప్పింది పాప తల్లి!

‘ఊంయ్’ మని మ్రోత చేస్తూ తల వూపింది వేప.

పాప ఒప్పుకున్నది. ఇంటికివెళ్ళి కడుపునిండా అన్నంతిని, హాయిగా, అలసటి తీరగా నిద్రపోయి లేచే సరికి, వేపపూవులతో చివుళ్ళతో కళ్ళకింతో హాయిగా కనిపించింది. పాపముఖం నిండ నవ్వేసింది. ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.



నవ్వే పాప

—ఫోటో : జె. వి. శివరామశాస్త్రి.

అవశ్యం వినండి

" 'హేజ్ లీన్' స్నో " ను గురించి "బుద్దూ బోల్ టున్ టున్" అను కొత్త ఆహ్లాదకర రేడియో కార్యక్రమాన్ని అవశ్యం, వినండి. బుద్దూను, అతివిఖ్యాత ప్రసిద్ధ హాస్య పాట సినిమాతార, టున్ టున్, ను మరల కలుసుకొనుడు, సెప్టెంబరు 1వ, తేదీనుండి ప్రతి శనివారమున్ను, రాత్రి 7-30 గం॥ లకు, రేడియో సిలోన్, హిందీ కార్యక్రమాన్ని, అవశ్యం వినండి.

"'HAZELINE' SNOW" "'హేజ్‌లీన్' స్నో"

(TRADE MARK) (ట్రేడ్ మార్కు)

బర్రోస్ వెల్కమ్ అండ్ కో. (ఇండియా) ప్రైవేట లిమిటెడ్.
పోస్టుబాక్సు నం. 290, బొంబాయి.

